

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 191, పేజీలు : 12 వెల : 6.50



తిరుమలలో అధికంగా పెరిగిన భక్తుల రద్దీ 3లో

మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ 9లో


## పంద్రాగస్టు రోజున 3 కొత్త వైద్యపథకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశ స్వాతంత్ర్యదినోత్సవం రోజు ఈనెల 15వ తేదీ మూడు ఆరోగ్యపథకాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం ఆమలులో ఉన్న పిఎం జన్‌ఆరోగ్యయోజన, ఆయుష్మాన్‌భారత్ డిజిటల్‌మిషన్, పిఎం ఆయుష్మాన్‌భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్‌ను ఒకేపథకం కిం దకేంద్ర సర్కారు అమలుచేయనున్నది. పిఎం సమగ్ర స్వస్త్య యోజన పేరుతో తీసుకురానున్నట్లు అదికార వర్గాల సమాచారం. అందరికీ నాణ్యమైరన వైద్యసేవలను అందుబాటుధరలకు అందించడం ఈపథకం లక్ష్యమని తెలుస్తోంది. ప్రధానమంత్రి ప్రకటన తర్వాతేఈ పథకం గురించి ≫2



## సొంతకారులేని ప్రధాని!

### ఉన్న స్థలాన్ని సైతం విరాళంగా ఇచ్చేసిన మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తనకు సొంతంగా కేవలం 2.23 కోట్ల విలువైన ఆస్తులు మాత్రమే ఉన్నాయని, ఎక్కువగా బ్యాంకు డిపాజిట్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించారు. ఎలాంటి స్థిరాస్తులు తనకు లేవని, తనకుగాను గాంధీనగర్‌లో ఉన్న స్థలాన్ని కూడా విరాళం ఇచ్చినట్లు ఆయన తన అఫిడవిట్‌లో వెల్లడించారు. అలాగే బాండ్లు, షేర్లు, మూచువల్‌ఫండ్స్‌ల్లో ఎలాంటి పెట్టుబడులు లేవు. సొంత వాహనం కూడా లేదు, కేవలం నాలుగు బంగారు ఉంగరాలు రూ.1.73 లక్షల విలువైనవి మాత్రమే ఉన్నట్లు తెలి పారు. మార్చి 31వ తేదీనాటికి తనవద్ద ఉన్న సొంత స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు. చరాస్తులు 26.13 లక్షలరూపాయలుగా ఉన్నట్లు గత ఏడాది ప్రకటించారు. 2021 మార్చి 31వ తేదీనాటికి తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని 1.1 కోట్ల విలువైనవి కూడా లేవని ప్రకటించారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 2,23,82,504 రూపాయల ఆస్తులున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేసింది. ముగ్గురితో కలిసి సంయుక్తంగా ఉన్న నివాస స్థలాన్ని 2002 అక్టోబరులో కొనుగోలుచేసామని, గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలోనే ఈ స్థలం కొనుగోలుచేసినట్లు వివరించారు. ≫2

## మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ

### సబ్‌ప్లాన్, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు

### కర్నూలులో ఉర్దూ వర్సిటీ పనులు ముమ్మరం

### గుంటూరు- విజయవాడ నడుమ హజ్ హౌస్: సీఎం జగన్



**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. అందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రణాళికాయుతంగా అమలు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఏపీ సమాచార శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి మైనార్టీల ప్రయోజనం కోసం ఉపఆర్థిక ప్రణాళిక(సబ్‌ప్లాన్)ను ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం వెల్లడించారు. అందువలనమైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయన్నారు. రాష్ట్రంలోని మైనార్టీలందరి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో వక్త్ భూములు, ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం. వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసిన సందర్భంలో రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్ధికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్ళ కాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు. గత మూడేళ్ళ కాలంలో 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికార సమాచారం తెలుపుతుందన్నారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు, మౌజములు, పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్., మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సీఎం జగన్మో ≫2



## బీహార్ సిఎం నితీష్ రాజీనామా

- బిజెపికి విడాకులు
- ఆర్జెడితో కొత్తపొత్తు
- నేడు సిఎంగా మళ్లీ ప్రమాణం
- తేజస్వియాదవ్‌కు డిప్యూటీ సిఎం

**పాట్నా,ఆగస్టు 9:** బిజెపితో తెగతెంపులుచేసుకున్న బీహార్ సిఎం నితీష్‌కుమార్ రాజీనామా సమర్పించిన తర్వాత కొత్తకూటమితో చేతులుకలిపి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేయనున్నారు. వరుసగా ఎనిమిదోసారి ఆయన బీహార్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపడుతున్నారు. మహా ఘటబంధన్ ఆవిర్భవించింది. ఆర్జెడి అధినేత తేజస్వియాదవ్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో ఆయన ఇక నిరాఘాటంగా బీహార్‌ముఖ్యమంత్రిగాకొన సాగేందుకు పథకరచన చేస్తున్నారు. బుధవారంసాయంత్రం నాలుగు గంటలకు బీహార్ ముఖ్య మంత్రిగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. డిప్యూటి సిఎంగా తేజస్వి యాదవ్ ప్రమాణం చేసేందుకు కూడా కసరత్తులు జరుగుతున్నాయి. బీహార్‌కొత్తప్రభుత్వ ఏర్పాటుకు మహాఘటబంధన్ ఏడుపార్టీలతో కలిసి పనిచేస్తోందని నితీష్ కుమార్ చెప్పారు. రెండుపర్యాయాలు మంగళవారం గవర్నర్ ఫఘుచౌహాన్‌ను కలిసిన నితీష్ మొదటిసారి రాజీనామా అందచేయగా రెండోసారి జెడియు, ఆర్‌జెడి నేతలతోకలిసి వెళ్లి తమకు 164 మంది సభ్యులమద్దతుందని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడంతో గవర్నర్ కూడా పరిశీలనచేసేందుకు నిర్ణయించారు. ఈలోపు మహాకూటమి అసెంబ్లీ పక్షనేతగా నితీష్‌కుమార్ ఎన్నికకావడంతో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆయన ప్రమాణస్వీకారం చేయాలని నిర్ణయించారు. గడచిన ఆరేళ్లలో రెండోసారి బిజెపితో వేరపడినట్లు ఆయన చెప్పారు. నితీష్‌కుమార్ జెడియు ఎమ్మెల్యేలతోసమావేశం నిర్వహించినట్లుగానే ఆర్జెడి అదినేత తేజస్వి యాదవ్ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. వారంతా కూడా నితీష్‌కు మద్దతివ్వాలనే నిర్ణయించారు. తేజస్వి డిప్యూటి సిఎంగా నితీష్‌తో కలిసి ప్రమాణంచేస్తారని పార్టీనేతలు తెలిపారు. 2015వరకూ నితీష్‌కుమార్ బిజెపిభాగస్వామిగా ప్రభుత్వంలో నడిచారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికలకు సంబంధించి బిజెపిలో నరేంద్రమోడీ ప్రధాని అభ్యర్థిగా ప్రచారానికి ఎంపిక కావడంతో ఆయనఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పారు. తర్వాత ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. 2017లో నితీష్‌కుమార్ ఈమూడు పార్టీల కూటమినుంచి బైటికి వచ్చారు. తేజస్వియాదవ్ మంత్రిగా అవినీతికిపాల్పడ్డారని, అందువల్లనే అవినీతిని సహించక తాను కూటమి నుంచి ≫2

## భారీగా తగ్గిన కరోనా కేసులు

### 24 గంటల్లో 12,751మందికి వైరస్, 42 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారత్‌లోకరోనా కేసులు గణనీయంగా తగ్గాయి. గడచిన ఐదురోజులుగా 20వేలకు చేరువగా ఉన్న కేసులు ఒక్కసారిగా 12,751కి తగ్గాయి. గడచిన 24 గంటల్లో భారీగా కేసులు తగ్గి 42 మంది మాత్రమే మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. అలాగే క్రియాశీలకేసులు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇపుడు దేశం మొత్తం క్రియాశీలకేసులు 1,31,807మాత్రమే ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువగా ఉన్నాయి. ఒక్కరోజులోనే 16,412 మంది కోలుకున్నట్లు తెలుస్తోంది. ఇక మహారాష్ట్రలో 1005 మందికి సోకి నలుగురుచనిపోయారు. కేరళలో 907మందికిసోకి పది మంది చనిపోయారు. కర్ణాటకలో 1019 మందికిసోకి ముగ్గురుచనిపోగా తమిళనాడులో 972, ఉత్తరప్రదేశ్‌లో 732, పశ్చిమబెంగాల్‌లో 377, న్యూఢిల్లీలో 1372మందికిసోకి ఆరుగురుచనిపోయినట్లు తేలింది. ఒడిశాలో 652, రాజస్థాన్లఓ 552, గుజరాత్‌లో 661, ఛత్తీస్‌ఘర్‌లో 389, మధ్యప్రదేశ్‌లో 169, హర్యానాలో 821, బీహార్‌లో 139, తెలంగాణలో 528, పంజాబ్‌లో 276 మందికి కొత్తగా కరోనాసోకినట్లు రాష్ట్రాల వైద్యశాఖలు ప్రకటించాయి. జమ్ముకాశ్మీర్‌లో కూడా ≫2



శ్రీశైలం డ్యాం 6 గేట్ల ద్వారా నీరువిడుదల అవుతున్న దృశ్యం

## శ్రీశైలం ప్రాజెక్టుకు పెరిగిన వరద

### ఆరు క్రస్ట్‌గేట్ల నుండి నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగింది. జలాశయం నుండి జాలువారుతున్న నీటితో కనువిందు చేస్తుంది. ఎగువన జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటితో పోటేత్తుతుంది. కృష్ణమ్మ తల్లి గలగలలతో వడివడిగా ముందుకు సాగుతుంది. పాల నురుగల జలదారలతో డ్యాం నుండి రివ్వున ఎగసిపడుతు సందర్శకులను పరవశింప జేస్తుంది. ఎగువనుండి తరలివస్తున్న జల ఉధృతితో శ్రీశైలం డ్యాం తోణికిసులాడుతుంది. ఈక్రమంలోనే రిజర్వయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుండడంతో యాత్రికుల రద్దీ పెరుగుతుంది. ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ ≫2

## డ్రగ్స్‌మత్తులో బెజవాడ!


ఘంటా విజయకుమార్/ విజయవాడ



### పోలీసు కమిషనరేట్ పరిధిలో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాల వినియోగం

### నందిగామలో గంజాయి మత్తులో 14 యేళ్ళ బాలుని హత్య

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆందోళనకలిగించే రీతిలో ఏపీలోని ముఖ్యనగరాల్లో. పట్టణాల్లో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు విక్రయం సాగుతుంది. పది. పదిహేనుళ్ళకుడా నిండని పిల్లలు, గంజాయి పోడి, ద్రవ్యరూప గంజాయిని, వైట్ అనే మత్తు పదార్ధాలకు అలవాటు పడుతున్నారు. టీ హోటళ్ళలు, బడ్డీల్లో సైతం వీటి విక్రయాలు జరుగుతున్నాయి. విజయవాడ పోలీసు కమీషనరేట్ పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా గంజాయి పోడి, ద్రవరూపంలోను. వైట్ మత్తు మందుల విక్రయం వినియోగం అధికంగా ఉన్నాయంటున్నారు. ఈ కమీషనరేట్ పరిధిలోనే నందిగామలో 14 ఏళ్ళ బాలున్ని ఇంచుమించు అదే వయస్సు, ఆపై వయస్సువారు గంజాయి మత్తులో పొడిచి చంపేసిన ఘటన ఇటీవల చోటు చేసుకుంది. గంజాయి మత్తులోనే ఒక యువకుడు పోలీసు స్టేషన్‌కు ఎదురుగా 20 అడుగుల దూరంలో షేడ్‌ల కింద ఒక యువకుడు ఉరి వేసుకున్న ఘటన నందిగామలోకి వెలుగులోకి వచ్చిందంటున్నారు. ఈ షెడ్ల కింద, ఎన్ఎస్‌పీ పాత భవనాలను అడ్డాగా కొందరు గంజాయి విక్రయాలు చేస్తున్నారని, అటు రావాలంటే భయం వేస్తుందని ప్రజలు పలు పర్యాయాలు విజప్తి చేసినా పోలీసు స్పందించకపోవడం వలనే ఈ ఘటనలు చోటు చేసుకున్నాయం టు న్నారు. ఈ పట్టణంలోనే ఏసీపీ కార్యాలయంకు అతి సమీపంలో గంజాయివిక్రయాలు, అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నా పోలీసు కన్నెత్తి చూడక పోవడం తీవ్ర విమర్శ లకు దారి తీస్తుంది. 65వ జాతీయ రహదారి, పూర్వ అయిదవ నెంబరు జాతీయ రహదారులు హద్దుగా మాదక ద్రవ్యాల వినియోగం అధికంగా ఉందంటున్నారు. ఎపి రాజధాని ప్రాంతంలోని నగర, పట్టణ గంజాయి ,వైట్ మత్తు పదార్ధాల అమ్మకాలు, విని యోగానికి కీలక అడ్డాలుగా వున్నాయంటున్నారు. విజయవాడ, మంగళగిరి, ఉండల్లి, తుళ్లూరు, సీతానగరం, కంకిపాడునందిగామ, గన్నవరం ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతు న్నాయి. అత్యంత చాకచక్యంగా గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. గంజాయి మత్తుకు ఇంజినీరింగ్ కళాశాలు, కార్పోరేట్ కళాశాల, హైస్కూలు విద్యార్థులు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. వీరిలో విద్యార్ధినిలు ఉండటం గమనార్హం. నందిగామ పట్టణ శివారుల్లో గంజాయి, మాదక ద్రవ్యాల మత్తులో కారును నడుపుతూ నలుగురు యువకులు దుర్మరణం పాలయ్యారు. పలువురు యువకులు మత్తుకు అలవాటై నేరాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. గంజాయి ఈ ప్రాంతంలో ఎక్కువగా వినియోగంలో ఉందనే వాదనకు మద్దతుగా పలువురు గంజాయి విక్రేతలను విజయవాడ నగరం, నందిగామ పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలను గంజాయి లోడుతో వస్తున్న లారీలను విజయవాడ, నందిగామల్లోను, ఎన్టీఆర్ జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోను పట్టుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో గంజాయి అమ్మకాలపై పోలీసులు దృష్టి పెట్టకపోవడంతో వీటి వాడకం దారులు పెరుగుతున్నారు. యువత వీటికి బానిసలవు తున్నారు. గుంటూరు. విజయవాడ ప్రాంతాల్లో గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాలు అమ్ముతున్న నైజెరియన్స్‌ను, వారికి ≫2



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 59.04 కోట్లు |
| మరణాలు-64.39 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 12,751 |
| మరణాలు - 42 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 494 |
| మృతులు -0 |

## గిరిజన జాతులను పరిరక్షించాలి

### సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన జాతులను, వారి సంస్కృతిని పరిరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంత, మైదాన ప్రాంత గిరిజనులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు అభివృద్ధి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందన్నారు. ఆదివాసీలకు భూమి హక్కు ప త్రాలను అందజేసినట్లు తెలిపారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పాడూరులో వైద్య కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేసామన్నారు. ఆదివాసీల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టి ందన్నారు. సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా గిరిజన తల్లులకు, పిల్లలకు బల వర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో మంచినీరు. రహదారి సదుపాయం. అన్నింటికి మించి విద్య. వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. గిరిజనుల సామాజిక ఆర్ధిక, రాజకీయ స్థితిగతుల్లో మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఆదివాసీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. వారి రాజకీ యంగాను, పాలనా వ్యవస్థలో ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగానే గిరిజన సామాజిక వర్గానికి చెందిన పాముల పుష్పశ్రీవాణికి ప్రభుత్వంలో ఉపముఖ్య మంత్రిగా అవకాశాన్ని కల్పించామన్నారు.



రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

## రొట్టెలపండుగకు పోటెత్తిన భక్తులు

### బారా షాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

### మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు మార్చుకున్న ప్రజలు

**నెల్లూరుటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1200 సంవత్సరాల నుంచి ఆచారంగా వస్తున్న బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగా రానే వచ్చింది. నెల్లూరు స్వర్ణాలచెరువులో మంగళవారం రొట్టెల పండగను వేడుకగా ప్రారంభించారు. తొలిరోజే భక్తులు పోటెత్తారు. హిందూ ముస్లింలు కలిసి నెల్లూరు స్వర్ణాల చెరువు బారా షహీద్ దర్గా వద్ద వివిధ కోర్కెలు కోరుతూ, నెరవేరిన కోర్కెల కోసం మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు ఇస్తూ పుచ్చుకుంటూ జరుపుకునే ఈ పండగను రొట్టెల పండుగ అంటారు. తొలిరోజే రొట్టెల పండుగలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐదురోజుల పాటు జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఆర్కాటు నవాబు కోరిక నెరవేరడంతో మరుసటి ఏడాది దర్గాకు వచ్చి కృతజ్ఞత తెలియజేస్తూ, స్వర్ణల చెరువులో రొట్టె విడిచినట్లు ఒక కథనం. 1930లలో ఈరొట్టెల పండుగ మొదలైందని పెద్దలు ≫2

# మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ

≫ హనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్ళకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులనుంచి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుం టున్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను నిర్మిస్తోన్నట్లు సీఎం జగన్‌కు తెలపగా నిర్మాణ ప్రగతిని సీఎం అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. రా ష్ట్రంలో మనం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్కటి తక్కువ కాకుండా 33 వరకు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తున్న విషయంపై వారికి అవగాహన కలిగించాలన్నారు.కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు.నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయా లన్నారు.మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్ధిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాలో్ల హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యంగా ఉండకూడదన్నారు.కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి,అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.

# బీహార్ సిఎం నితీష్ రాజీనామా

≫ బైటకు వచ్చినట్లు చెప్పారు.బిజెపితో మళ్లీ జతకట్టి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆ తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో అందరికంటే తక్కువ స్థానాలు వచ్చినా నితీష్‌కే బిజెపి సిఎం పదవి అప్పగించింది. ఇకఅధికార జెడియులో చీలికలు తెచ్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వ్యూహం నడుస్తున్నదని తెలియగానే అలర్ట్ అయిన సిఎం నితీష్ వెంటనే ఎమ్మెల్యేలతో సమావేశాలునిర్వహించి మరో కొత్తకూటమికి శ్రీకారంచుట్టారు. తమపైకి తమ పార్టీ ఎంపిగా ఉన్న ఆర్‌సిపిసింగ్‌నే వినియోగిస్తున్నట్లు తెలియగానే సింగ్ రాజ్యసభ సభ్యత్వాన్ని మళ్లీ పునరుద్ధరించలేదు. దీనితో సింగ్ రాజీనామాచేసారు. అంతే కాకుండా మంత్రిపదవికి రాజీనామాచేసారు. కారణం హోంమంత్రికి అత్యంత విదేయుడిగా ఆర్‌సిఎన్ సింగ్ మారిపోవడమే. ఈ వారంతంలోనే ఆర్‌సిపిసింగ్ అవినీతి అంతేలేకుండా ఉందని నితీష్‌కుమార్ వర్గీయులు విమర్శలు సంధించారు. దీనితో ఆర్‌సిపిసింగ్ జెడియుకు రాజీనామాచేసారు. మొదటిసారి తన పాతమిత్రుడు చిరాగ్‌పాశ్వాన్‌తో చేతులుకలిపి ఓట్లను చీల్చిన బిజెపి ఇపుడు ఆర్‌సిపిసింగ్‌ను వినియోగిస్తోందని చెప్పారు. మహారాష్ట్రమోడల్‌ను బీహార్‌లో అమలుచేసేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా పావులు కదుపుతున్నారని, మహారాష్ట్రలో ఈ చీలికలు తీసుకురావడం వల్లనే ఉద్ధవ్‌థాకరే రాజీనామాచేసారని బీహార్‌లో బిజెపికి ఆ పప్పులు ఉడకవని చెపుతూ తన వ్యూహం హటాత్తుగా మార్చివేసిన నితీష్‌కుమార్ ఐదేళ్లపాటు తనకు ఇక ఎదురేలేదనేవిధంగా కొత్తకూటమితోమళ్లీప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

## సొంతకారులేని ప్రధాని!

≫ సర్వేనెంబరు 401/ఎలో మరో ముగ్గురితో కలిసిసంయుక్తంగా కొనుగోలుచేసామని, నలుగురికి 25 శాతం చొప్పున స్థలం లభించిందని ఆ మొత్తం స్థలం విరాళంగా ఇచ్చేసినట్లు తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి ప్రధానివద్ద కేవలం 35,250 రూపాయలు నగదు మాత్రమే ఉంది. ఆయన జాతీయ పొదుపుపత్రాలు 9,05,105, బీమా పథకాలు 1,89,305 విలువైనవి మాత్రమే ఉన్నట్లు తేలింది. ప్రధానితోపాటు ఆయన కేబినెట్‌సహచరులు కూడా ఆస్తుల వివరాలు వెల్లడించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2.54 కోట్ల విలువైన చరాస్తులు, 2.97 కోట్లవిలువైన స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 29 మంది కేబినెట్ మంత్రులు గత ఏడాదిలో ఆస్తుల వివరాలను వెల్లడించారు. వీరిలో ధర్మేంద్రప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, ఆర్‌కెసింగ్, హర్‌దీప్‌సింగ్‌పూరి, పర్షోత్తం రూపాలా, జి.కిషన్‌రెడ్డిలున్నారు. ముక్తార్ అబ్బాస్ నఖ్వ గత ఆర్థికసంవత్సరంలో కేబినెట్‌మంత్రిగాపనిచేసి తర్వాత మంత్రవర్గంనుంచి వైదొలిగారు. ఆయన కూడా తన స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు.



మంగళవారం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

# రొట్టెలపండుగకు పోటెత్తిన భక్తులు

≫చెబుతుంటారు.ఇళ్లలో తయారు చేసుకొచ్చిన చపాతీలు(రొట్టెలు)చెరువులోని నీళ్లల్లో దిగి తలపై ముసుగువేసుకుని మార్పిడి చేసుకుంటారు.ఆరోగ్యం గురించి మొక్కు కొంటే ఫలితం కనిపిస్తే మరుసటి ఏడాది ఆరోగ్యం రొట్టెకావాల్సిన వారికి పంచి మొక్కు చెల్లిస్తారు.విద్యా రొట్టె,పెళ్లి రొట్టె,సౌభాగ్యరొట్టె,సంతాన రొట్టె,వీసారొట్టె,అభివృద్ధి రొట్టె ఇలా ఎన్నో రకాల రొట్టెలు ఇచ్చి పుచ్చుకోవడం నెల్లూరు బారాషాహీద్ దర్గా ఆవరణలోని చెరువు వద్ద జరుగుతోంది.మత సామరస్యానికి ప్రతీకగా ఈరొట్టెల పండుగలో రొట్టెలు మార్పిడి చేసుకొన్న భక్తులు జిల్లాలోని కసుమూరు,అనుమసముద్రం పేటలోని దర్గాలను సదర్శించి తమ భక్తి భావాన్ని చాటుకుంటారు.దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక అలంకరలు చేసి ప్రత్యేక సుగంధాలు,వస్త్రాలు కప్పి దర్శన భాగ్యంతో పాటు,ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మంగళవారంనాడు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,రాష్ట్ర వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



స్వర్ణాల చెరువులో జనసందోహం

## భారీగా తగ్గిన కరోనాకేసులు

≫ 452కి కేసులు నమోదయ్యాయి. ఉత్తరాఖండ్‌లో 143, హిమాచల్‌ప్రదేశ్‌లో 754,గోవాలో 120, మిజోరమ్‌లో 243 కేసులు నమోదయినట్లు కేంద్రం బులిటెన్ వెలువరించింది. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.39శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 95.51 శాతంగా ఉంటే మరణాలరేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.50శాతం కాగా వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.69 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 206.88 కోట్ల టీకాడోసులు వేసినట్లు ప్రకటించిన కేంద్రం దేశ వ్యాప్తంగా 87 కోట్లకుపైగా కరోనాపరీక్షలునిర్వహించినట్లు వెల్లడించింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 648389
2nd Prize Rs.7000/- 75440
3rd Prize Rs.3500/-
25815 39706 43384 59364 69249
75581 76083 90316 97246 99292
4th Prize Rs.200/-
0179 0373 0634 1003 1487 2213 5072
8095 8503 9463
5th Prize Rs.100/-
0183 1239 2813 5507 5590 6544 6630
7657 8399 9466
6th Prize Rs.50/-
0036 1130 2668 4028 5425 7563 9168
0070 1167 2683 4106 5672 7888 9172
0111 1300 2690 4158 6084 7973 9190
0218 1362 2705 4241 6185 8120 9252
0263 1485 2743 4695 6348 8475 9360
0388 1579 2814 4725 6681 8525 9407
0420 1747 3115 4830 6737 8631 9577
0516 1865 3205 4903 6743 8670 9578
0637 1888 3371 4909 6750 8766 9703
0756 1889 3421 4942 6757 8815 9842
0782 2142 3801 4983 6759 8864
0821 2314 3815 5001 6990 8971
0830 2471 3827 5096 7024 9080
0941 2594 3879 5266 7100 9097
1014 2656 4013 5420 7167 9129

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 33745
3rd Prize Rs.3500/-
09911 42420 45359 55382 57118
75488 75581 77663 78977 82261
4th Prize Rs.200/-
0915 2001 2550 2594 2810 2932 3816
4136 4560 7815
5th Prize Rs.100/-
1464 1691 1934 2995 4005 5525 6706
7668 8781 9155
6th Prize Rs.50/-
0047 1664 3403 4589 7012 8170 9381
0122 1803 3572 4965 7037 8204 9415
0131 1900 3576 5102 7114 8247 9540
0207 1918 3622 5205 7235 8329 9573
0549 1968 3666 5446 7423 8421 9672
0598 2239 3682 5508 7541 8623 9688
0817 2429 3717 5540 7620 8670 9850
0819 2648 3848 5586 7629 8674 9899
0861 2705 4058 5720 7630 8917 9921
0875 2739 4060 5727 7647 8932 9950
1049 2813 4064 5997 7653 8955
1167 2909 4316 6133 7696 9054
1242 2925 4351 6208 7830 9159
1280 3042 4493 6693 7898 9248
1356 3349 4568 6697 7914 9355

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:09/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 568648
2nd Prize Rs.7000/- 00777
3rd Prize Rs.3500/-
04307 17486 29577 34750 37414
57045 69182 70701 92846 95911
4th Prize Rs.200/-
1138 2412 3143 4592 5130 6141 6871
8290 8338 9452
5th Prize Rs.100/-
0390 1695 1845 2379 2708 4480 4549
7274 7465 7837
6th Prize Rs.50/-
0135 1857 3605 5475 6347 7805 9357
0138 1871 3712 5497 6439 7873 9410
0200 2012 4013 5508 6548 8111 9546
0271 2495 4102 5527 6634 8267 9547
0658 2506 4113 5548 6838 8279 9653
0818 2517 4162 5648 6848 8286 9700
0865 2568 4210 5661 6861 8620 9778
0867 2625 4615 5788 6928 8779 9781
0934 2668 4692 5803 6935 8809 9863
1099 2777 4915 5917 7128 8880 9929
1380 2820 5271 5982 7444 8885
1526 3100 5278 6006 7539 9038
1578 3403 5305 6069 7595 9162
1628 3406 5392 6210 7644 9251
1708 3578 5407 6235 7680 9263

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 849736
2nd Prize Rs.7000/- 92633
3rd Prize Rs.3500/-
09935 12576 31206 33770 59852
87158 87852 88622 95584 98224
4th Prize Rs.200/-
0167 1181 1200 2271 3639 4174 5138
5301 6886 9116
5th Prize Rs.100/-
0675 1893 3225 3550 4030 4212 4229
4604 7035 8580
6th Prize Rs.50/-
0003 1391 2802 4334 5345 7026 8908
0081 1510 3189 4371 5435 7056 9034
0214 1597 3229 4391 5574 7190 9061
0446 1781 3288 4428 5604 7193 9092
0463 1800 3421 4459 5867 7211 9093
0563 1949 3765 4473 5878 7340 9150
0724 1978 3795 4673 5922 7348 9438
0882 2103 3796 4723 6149 7392 9537
1012 2170 3844 4812 6359 7396 9790
1094 2246 3877 4844 6406 7820 9870
1125 2370 3996 4848 6443 7863
1145 2486 4053 4963 6556 7980
1183 2590 4178 5043 6735 8232
1196 2715 4198 5099 6944 8388
1313 2757 4258 5135 6989 8846

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 727241
2nd Prize Rs.7000/- 97016
3rd Prize Rs.3500/-
18562 28120 39915 65001 78896
84480 87074 88384 88699 95349
4th Prize Rs.200/-
1305 1819 2672 3885 4791 7309 7958
8362 8374 8913
5th Prize Rs.100/-
0363 0847 2025 2365 4311 5431 5875
8660 9162 9434
6th Prize Rs.50/-
0032 1419 2848 4696 5955 7173 8593
0183 1420 2898 4771 6231 7236 8931
0404 1425 3191 4774 6292 7302 8960
0450 1456 3288 4789 6329 7313 9225
0573 1547 3332 5390 6352 7381 9240
0662 1570 3615 5455 6465 7460 9313
0676 1727 3805 5545 6485 7496 9422
0744 1976 3826 5557 6498 7728 9553
0808 2219 3981 5566 6645 7838 9573
0825 2371 4106 5584 6864 7910 9605
1117 2443 4331 5793 6970 7984
1164 2454 4368 5845 7014 8008
1178 2455 4418 5870 7019 8380
1181 2666 4481 5886 7065 8416
1212 2668 4591 5939 7164 8428

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 178947
2nd Prize Rs.7000/- 04948
3rd Prize Rs.3500/-
01464 25493 33533 48125 57669
71395 73877 87599 90966 99074
4th Prize Rs.200/-
0310 1217 1429 2717 5013 6353 6608
7778 8973 9538
5th Prize Rs.100/-
0166 0622 0732 0816 3287 4673 4680
6573 8784 9256
6th Prize Rs.50/-
0200 1793 3214 4173 5992 8315 9366
0519 1964 3374 4228 6274 8334 9495
0628 2010 3482 4257 6509 8385 9576
0713 2046 3561 4300 6596 8393 9584
0769 2067 3606 4371 6598 8475 9664
0780 2357 3652 4566 6669 8672 9723
0875 2400 3715 4613 6899 8724 9868
0884 2546 3862 4769 7088 8918 9870
1069 2552 3935 5119 7243 8998 9882
1097 2612 3938 5177 7368 9038 9974
1247 2805 3997 5206 7579 9146
1312 2832 4014 5251 7665 9157
1497 2965 4091 5458 7679 9209
1547 3026 4129 5536 8057 9222
1703 3092 4165 5582 8272 9344

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 913256
2nd Prize Rs.7000/- 45786
3rd Prize Rs.3500/-
10684 14025 18656 22814 50498
57532 67254 68220 91551 95428
4th Prize Rs.200/-
0211 0910 1567 2687 2972 4492 5671
7362 8211 8340
5th Prize Rs.100/-
1066 1955 2954 3709 4471 4541 4605
6335 7383 9481
6th Prize Rs.50/-
0220 2103 3985 5357 6530 7758 9523
0268 2142 4168 5430 6714 7774 9579
0658 2240 4254 5537 6943 7936 9609
0986 2309 4394 5542 7054 8049 9723
1047 2534 4406 5631 7174 8155 9732
1113 2670 4543 5711 7232 8237 9762
1217 2765 4725 5733 7250 8261 9787
1254 2799 4727 5743 7279 8285 9816
1490 2993 4729 5758 7546 8708 9892
1565 3201 4759 5777 7611 8829 9950
1595 3317 4788 6003 7612 8988
1943 3335 4984 6105 7633 9151
1990 3425 5040 6328 7710 9347
2004 3442 5110 6353 7712 9377
2063 3915 5192 6399 7730 9508

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 725657
2nd Prize Rs.7000/- 86368
3rd Prize Rs.3500/-
05770 10757 21559 31384 36595
39645 68292 68800 74148 97487
4th Prize Rs.200/-
0611 2375 3372 4102 4259 4896 5290
6258 8366 9638
5th Prize Rs.100/-
1700 1972 2465 2573 2796 3101 4736
6674 8604 9521
6th Prize Rs.50/-
0047 1407 2792 4029 5307 6943 8519
0141 1517 3067 4099 5315 7051 8721
0182 1720 3152 4289 5504 7120 8826
0325 2101 3336 4294 5690 7194 8951
0330 2239 3571 4306 5701 7306 8966
0362 2248 3583 4441 5709 7414 9306
0363 2255 3594 4547 6076 7558 9317
0697 2267 3617 4688 6086 7675 9394
0703 2360 3654 4785 6110 7753 9761
0798 2379 3686 4801 6373 7771 9886
0917 2413 3730 4884 6489 8087
0947 2425 3737 5050 6670 8194
0968 2464 3926 5097 6715 8219
1218 2475 3929 5123 6827 8235
1314 2592 3945 5243 6839 8494

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 364547
2nd Prize Rs.7000/- 69274
3rd Prize Rs.3500/-
10929 44633 53836 54604 59079
60738 65821 68462 94369 97230
4th Prize Rs.200/-
0394 0535 3873 4234 4303 6525 7535
9275 9363 9644
5th Prize Rs.100/-
2180 2272 2368 3424 4502 5100 5366
6756 6993 9033
6th Prize Rs.50/-
0494 1818 3522 5107 6674 7517 9114
0599 1987 3617 5180 6753 7732 9208
0605 2026 3643 5371 6883 7843 9255
0687 2052 3720 5541 6919 7894 9261
0908 2127 3750 5571 6961 8011 9403
0949 2173 3772 5622 6970 8123 9466
0961 2290 3870 5661 6989 8431 9476
1141 2760 3892 5842 6991 8434 9791
1173 2764 3975 6122 7082 8485 9931
1205 2879 4038 6148 7200 8699 9949
1316 3157 4269 6177 7377 8857
1510 3207 4729 6326 7396 8898
1532 3296 4753 6404 7462 8909
1606 3357 5010 6598 7467 8953
1618 3520 5043 6647 7490 8988

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 146227
2nd Prize Rs.7000/- 42332
3rd Prize Rs.3500/-
06025 17766 21870 27619 35363
49360 60179 62908 74736 88865
4th Prize Rs.200/-
0275 3712 3764 6380 6465 7327 7472
8454 9867 9999
5th Prize Rs.100/-
0241 1187 1569 3078 4734 5583 6671
8343 8948 9910
6th Prize Rs.50/-
0166 1776 3611 5179 6279 7093 8607
0171 1777 3723 5303 6359 7097 8769
0334 1868 3737 5338 6368 7146 8915
0409 2008 3738 5433 6382 7167 8966
0462 2330 3818 5444 6452 7268 9057
0575 2388 3821 5509 6461 7312 9116
0698 2633 4389 5660 6712 7562 9180
0762 2858 4414 5702 6722 7645 9234
0879 2937 4432 5781 6781 8029 9412
0917 2944 4486 5885 6848 8035 9430
0934 3268 4499 5902 6855 8162
1030 3300 4584 5956 6901 8261
1044 3545 4728 5972 6926 8345
1271 3562 4868 5989 7031 8359
1681 3598 4966 6212 7035 8581

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 379356
2nd Prize Rs.7000/- 92608
3rd Prize Rs.3500/-
13749 24414 24713 35278 35949
46801 57306 68126 68520 81224
4th Prize Rs.200/-
1721 1891 3633 4340 6051 6531 6565
8191 8319 9487
5th Prize Rs.100/-
0506 2898 4139 4558 4756 5386 5609
6993 7453 9061
6th Prize Rs.50/-
0117 1566 3368 4667 6542 7820 9040
0289 1910 3503 4752 6700 8039 9064
0377 2138 3774 4881 6785 8109 9141
0486 2273 3790 4973 6868 8369 9174
0524 2309 3901 5321 6877 8521 9317
0572 2367 4037 5345 7052 8622 9744
0658 2372 4060 5432 7111 8741 9788
0678 2455 4251 5773 7154 8823 9798
0781 2473 4258 5834 7162 8843 9903
0930 2539 4289 5861 7307 8871 9937
1030 2742 4318 5878 7344 8886
1040 2778 4392 5966 7487 8972
1152 2818 4520 6025 7562 8979
1202 3100 4580 6252 7634 9002
1366 3191 4657 6466 7776 9008

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 256205
2nd Prize Rs.7000/- 78449
3rd Prize Rs.3500/-
12142 23266 34896 45401 56777
67526 78907 89212 91133 91658
4th Prize Rs.200/-
1312 1364 2943 5320 5383 5640 5743
6532 7906 8575
5th Prize Rs.100/-
0746 1540 1681 1821 3994 4821 6082
6329 8929 9040
6th Prize Rs.50/-
0004 1238 2850 4099 5369 6440 8473
0005 1282 2877 4128 5499 6468 8818
0190 1348 2903 4340 5554 6497 8919
0223 1355 2956 4362 5680 6593 9437
0438 1477 3195 4364 5682 6629 9500
0444 1631 3295 4367 5950 6733 9535
0495 1676 3498 4546 5992 6743 9684
0560 1689 3514 4564 5998 7102 9723
0687 1782 3528 4667 6022 7281 9872
0880 1810 3649 4678 6029 7426 9874
0944 1907 3737 4707 6031 7785
1063 2374 3812 4922 6038 7859
1088 2676 4008 5115 6086 8097
1163 2736 4021 5123 6220 8128
1166 2757 4059 5171 6382 8357



భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి దృశ్యం

# శ్రీశైలం ప్రాజెక్టుకు పెరిగిన వరద

≫ అధికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు. జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ గరిష్టస్థాయి నీటినిల్వలను మెయింటినేన్స్ చేస్తున్నారు.కాగా వరద ప్రవహ వేగం పుంజుకోవడంతో 6 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం 6 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 1,67,898 క్యూసేక్కుల నీరు సాగిపోతుంది.కాగా వరద నీరు అత్యదిక క్యూసేక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 31,248 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 38,164 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 1,01,842 క్యూసేక్కుల నీరు, మొత్తం 1,71,254 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.8824 టియంసిలుగా నమోదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,833 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

# తెలంగాణలో తాజా కేసులు 494

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 494 కేసు లు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,26,778పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గం టలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమో దు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 31,629మందికి కరోనా పరీక్ష లు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,68,43,457 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,17,560మంది కోలుకోగా (98.89శాతం) మంగళవారం 1054 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5107కు చేరింది.సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 223 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఖేలో ఇండియా స్కీం అమల్లో తెలంగాణకు అన్యాయం: కెటిఆర్ రీట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** సోషల్ మీడియాలో చురుకుగా ఉంటే టిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి కేంద్రంపై మండిపడ్డారు. సందర్భాన్ని బట్టి కేంద్రంపై విమర్శలు,వ్యంగ్రాస్త్రాలు కెటిఆర్ సంధిస్తుంటారు. అయితే ఈసారి మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ చేసిన ట్వీట్‌ను కెటిఆర్ రిట్వీట్ చేశారు. ఖేల్ ఇండియా స్కీమ్ అమలు కోసం కేంద్రం చేసిన కేటాయింపులపై మాజీ ఎమెల్సీ నాగేశ్వర్ ట్వీట్ చేశారు. బిజెపియేతర రాష్ట్రాల పట్ల తీవ్ర అన్యాయం చూపిందన్నారు. తెలంగాణకు రూ.24.11 కోట్లు, ఏపీకి రూ.33.80 కోట్లు విడుదల చేయగా, గుజరాత్‌కు రూ. 608.37 కోట్లు,ఉత్తరప్రదేశ్‌కు రూ.503.02 కోట్లు,కర్ణాటకకు రూ.128.52 కోట్లు విడుదల చేసినట్లు నాగేశ్వర్ పేర్కొన్నారు.

# ప్రధానితో సీఎం జగన్ విందు

## ఆలస్యంగా ఫొటోలు విడుదల చేసిన వైఎస్సార్సీ

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమీక్షా సమావేశానికి హజరైన సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీతో కలిసి లంచ్‌చేసారు.ఆదివారం ఈ ఘటన జరిగినప్పటికి ఎందుకో సీఎంవో ఈ ఫోటోలను మీడియాకు విడుదల చేయలేదు. ఆలస్యంగా నిన్నటి నుంచి సీఎం జగన్ ప్రధాని మోడీతో కలిసి భోజనం చేసిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతున్నాయి.నేడు అధికార వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఈ ఫోటోలను తమ సామాజిక మాధ్యమఖాతాల్లో పోస్టు చేసి వ్యాఖ్యానిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ కూర్చున్న టేబుల్ నెంబరు1లోనే సీఎం జగన్ కుడా కూర్చుని లంచ్ తీసుకుంటున్న ఫోటోలను ప్రచారం కోసం వినియోగించుకోవడం ఇష్టం లేకనే వాటిని మాధ్యమాల్లో తీసుకుని రాలేదని వైకాంగ్రెస్ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.

విపక్షనేత చంద్రబాబును ప్రధాని పలుకరిస్తేనే గోరంతలు కొండతలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఏద్దేవా చేసారు.ప్రచారాలకు అతీతంగా రాష్ట్రాభ్యున్నతికి సీఎం జగన్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. జగన్ ప్రధానితో మాట్లాడిన సందర్భంలోను రాష్ట్ర అభివృద్ధి అంశాలే మాట్లాడతారన్నారు.

# డ్రగ్స్‌మత్తులో బెజవాడ!

≫ అండగా ఉన్న స్థానికులను పోలీసులు గతంలో పట్టుకున్నారు.నాగార్జున విశ్వవిద్యాలయ పరిసరాల నుంచి వడ్డేశ్వరం తదితర ప్రాంతాల్లో మత్తుకు బానిసలున్నట్లు వారు అభిప్రాయ పడ్డారు. అయితే ఆ దిశలో ఆ ప్రాంతంలో పోలీసు,ఎక్సైజ్ నిఘాలోపించింది.దాంతో గంజాయి వ్యాపారులు తమ ఆశ్రిత అడ్డాలను మార్చి,ఎప్పటి మాదిరిగా గంజాయిని,మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నారు.వీరి గురంతా కార్పోరేట్ కళాశాలలు,ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల మీదే ఉంది.ఆయా సంస్థల దగ్గరలోని చిన్నపాటి బడ్డీలు.నిర్ణిత వేళల్లో నిలిపి ఉంచే ఆటోల్లో వీటిని విద్యార్థులకు విక్రయిస్తున్నారు. వీరి గంజాయి.కొన్ని రకాల మత్తు మందులు నందిగామ కేంద్రంగా సరఫరా అవుతున్నట్లు సమాచారం.గుంటూరు జిల్లా అచ్చంపేట నుంచి దమ్ముగూడెం మీదుగా పంటుపై నది దాటించి కొందరు గంజాయిని నందిగామకు తెప్పిస్తు న్నారంటున్నారు.ఇదే రీతిలో ఎర్రుపాలెం(తెలంగాణ)నుంచి గంజాయి వీరులపాడు,తాటిగుమ్మి,గండేపల్లి మీదుగా నందిగామకు చేరుతుందంటున్నారు.మార్గమధ్యంలో కీసరలోను గంజాయిని నిల్వ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నందిగామకు వచ్చిన గంజాయి ఆటోల్లోను,చిన్నపాటి గృహావసర వస్తువులను,ఆహరపదార్ధాలను విక్రయించే టీవీఎస్ మోపెడ్‌లు,చిన్నకారుల్లోను మధిర అక్కడ నుంచి సత్తుపల్లి మీదుగా ఇతర జిల్లాలకు మళ్ళీస్తున్నట్లు చెబుతున్నారు. నందిగామ శివారుల్లో నలుగురు యువకులు వేగంగా కారును నడుపుతూ దుర్మరణం పాలయ్యారు.ఈ ఘటనకు కారాణాలు అన్వేషిస్తున్న క్రమంలో వీరంతా గంజాయి సేవించివున్నట్లు గుర్తించినట్లు సమాచారం.వీరిలో ఒకరు గంజాయిని దిగుమతి చేసుకునే వారంటున్నారు.అతని వద్ద కంచికచర్ల.నందిగామ,విజయవాడ,మధిర,జగ్గయ్యపేట మధిర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విపరీతంగా గంజాయిని కొనుగోలు చేసేవారంటున్నారు.ప్రమాదం రోజు వారు గన్నవరం విమా నాశ్రయం దగ్గరలో కొందరు నైజీరియన్స్ నుంచి గంజాయి తెచ్చే క్రమంలో వెళ్ళుతూ మార్గమధ్య మంలో ప్రమాదానికి గురై మరణించినట్లు సమాచారం.పోలీసులు ఈ క్రమంలో ఈ నలుగురు యువకుల స్నేహితున్ని అరెస్ట్ చేసి,గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఇటీవల కాలంలో నందిగామ,కంచికచర్లల్లో గంజాయి అమ్మకందారుల నుంచి భారీగా మాముళ్ళు వసూలు చేస్తున్నట్లు అభియోగాలున్నాయి.వీరు పోలీసుల దృష్టి వ్యాపారులపై పడకుండా చేస్తామని నమ్మబలుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.లభించిన సమాచారాన్ని అనుసరించి చిల్లకల్లు నుంచి విజయవాడ వరకు హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారి.విజయవాడ నుంచి గుంటూరు మీదుగా చైన్నయి వెళ్ళే జాతీయ రహదారి,విజయవాడ నుంచి గన్నవరం మీదుగా వెళ్ళే విశాఖ జాతీయ రహదారిపై విచ్చ లవిడిగా కొన్ని డాబాల పక్క బడ్డీల్లో.విద్యాసంస్థల సమీపంలో గంజాయి అమ్మకాలు సాగుతున్నా యంటున్నారు. గంజాయి,మాదక ద్రవ్యాల వినియోగదారులు,విక్రేతలను గుర్తించే దిశలో పోలీసు నిఘా కొనసాగుతుందని ఏసీపీ నాగేశ్వరరెడ్డి తెలిపారు.ప్రచారం జరుగుతున్నట్లుగా మాదక ద్రవ్యాల వినియోగం లేదని తెలిపారు.

# కొత్త వైద్యపథకాలు

≫ సమగ్ర వివరాలు తెలిసే అవకాశం ఉంటుంది. హీల్‌బై ఇండియా పేరుతో మరోపథకం కూడా ప్రధాని ప్రకటించ నున్నారు. ఈపథకం కింద మన దేశవైద్యులను ఏటా కొంతమందిని విదేశాలకు పంపించి వారికి వివిధ చికిత్సలవిధానాలపై శిక్షణ ఇప్పించనున్నారు. హీల్ ఇన్ ఇండియా అన్నది మరోపథకం ఈపతకం కింద భారత్‌లో వైద్యపర్యాటకరంగాన్ని ప్రోత్సహించడం కేంద్రం ముఖ్య లక్ష్యంగా ఎంచుకుంది. ఈ మూడు పథకాలను భారతప్రధాని స్వాతంత్ర్య దినోత్సవంరోజున ప్రకటించనున్నట్లు అదికారవర్గాలు వెల్లడించాయి.

## వారం - వర్జ్యం

**10-8-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష

త్రయోదశి మ.12-07; పూర్వాషాఢ ఉ.8-24

వర్జ్యం మ.3-50 ల 5-19

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సంయమనం పాటించండి.

**వృషభం:** వృధా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో ఉన్నవారికి ఖర్చులు అధికం. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సాహితీ మిత్రులను కలుస్తారు.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. గృహ ప్రాప్తి.

**కన్య:** ఆర్థికంగా బాగుంటుంది. గృహాలంకరణ వస్తువులు కొనుగోలు.

**తుల:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు సానుకూలం.

**వృశ్చికం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఎదురైనా ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు.

**మకరం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**కుంభం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మీనం:** సాహితీ చర్చల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిష్పక్ష ప్రజాపాలన జగన్‌కే సాధ్యం : మాజీ మంత్రి ఆళ్ల నాని

## ఏలూరు పాదయాత్రలో ప్రభుత్వ పాలనపై ఆరా



ఏలూరులోని 50వ డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో గత మూడేళ్ళుగా సుపరిపాలన అందిస్తున్న సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ఆళ్ళనాని ప్రజలను కోరారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరు నగరంలోని 50వ డివిజన్ పరిధిలో గల బాపూజీకాలనీ, గవరపేట, అరుంధతీపేట ప్రాంతాల్లో ఆళ్ళనాని పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పాలన గురించి ఆరా తీయగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ 50వ డివిజన్‌లో ప్రజలు నానికి అడుగడుగునా పూలవర్షం కురిపించారు. ఒక ప్రక్క జోరువాన కురుస్తున్నప్పటికీ నాని ఆధ్వర్యంలో మేయర్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు, వివిధ విభాగాల చైర్మన్లు, కార్పొరేటర్లు, అనుచరగణంతో పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీ నెరవేర్చే దిశగా వైసిపి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే గ్రామస్థాయి పాలన తీసుకువచ్చేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేశారన్నారు.

గతంలో ప్రజలు ప్రభుత్వ సేవలు పొందాలంటే మండల తహశీల్దార్, మున్సిపల్ కార్యాల యాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగేవారని అయితే జగన్ అందుబాటులోకి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 500 సేవలు ప్రజలకు సచివాలయం నుండే పొందే సదుపాయం కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే రెండేళ్ళలో జగన్ మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలు వున్నా నేరుగా ప్రజాప్రతినిధులను కలిసి చెప్పవచ్చన్నారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు, సమస్యల పట్ల అధికారులు సైతం తక్షణం స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. వైసిపి నేతలు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులకు అందుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త పనిచేయాలని ఆళ్ళనాని సూచించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు దంప తులు నానికి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మేయర్ దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన మూడు చక్రాల వాహనాన్ని నాని చేతుల మీదుగా బాపూజీకాలనీకి చెందిన దివ్యాంగురాలికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, ఉడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ నెర్సు చిరంజీవి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, వైసిపి నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, వైసిపి నాయకులు ఎంఆర్‌డి.బలరాం, నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ షాహిద్, కార్పొరేటర్లు, వివిధ విభాగాల చైర్మన్లు, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవారిపాదాలకు శాస్త్రోక్తంగా ఛత్రస్థాపనం

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని నారాయణగిరి పర్వతంపై శ్రీమహావిష్ణువు తొలిసారిగా పాదంమోపిన శ్రీవారిపాదాలకు టిటిడి ఛత్ర స్థాపనం చేసింది. మంగళవారం ఈ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నారాయణగిరిశిఖరంపై కలియుగంలో శ్రీనివాసుడు మొదటగా కాలుమోపిన సందర్భాన్ని పురస్కరించుకుని టిటిడి ఆనవాయితీగా ఛత్రస్థాపనం చేస్తోంది. మంగళవారం ఉదయం ఈ కార్యక్రమానికి శ్రీవారి ఆలయం నుంచి పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగులతో మంగళవాయిద్యాల నడుమ మాఢవీధుల ద్వారా నారాయణగిరికి చేరుకున్నారు. అక్కడ స్వామివారి పాదాలకు అభిషేకం చేశారు. అలంకారం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధశాత్తు మొర నిర్వహించారు. భక్తులకు ప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, పార్‌పత్తేదార్ ఉమా మహేశ్వరరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు. పురాణాల ఐతిహ్యం ప్రకారం ఈ మాసంలో ఎక్కువగా గాలులువీస్తాయని, గాలుల నుంచి శ్రీవారిపాదాలకు ఉపశమనం కల్పించడానికి ఛత్రస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

## రేపు డయల్ యువర్ టిటిడి ఇఓ

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశ నలుమూలల నుంచి ఇష్టదైవమ్ వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు, ఎదురైన ఇబ్బందులు, సదుపాయాల మెరుగుదల తదితర వాటిపై భక్తులు సూచనలు చేయడానికి నిర్వహించే డయల్ యువర్ టిటిడి ఇఓ కార్యక్రమం గురువారం(రేపు)జరగనుంది. గురువారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి ఇఓ ధర్మారెడ్డితో నేరుగా మాట్లాడవచ్చు. సాధారణంగా ప్రతినెలా మొదటి శుక్రవారం ఈ కార్యక్రమం జరిగేది.



## పడుకుని లేచేసరికి ఆర్టీసీ బస్సు మాయం

**రాజాం- ప్రభాతవార్త:** విజయనగరం జిల్లాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. వంగర గ్రామంలో ఆర్టీసీ బస్సు మాయం కావడం కలకలం రేపింది. అయితే కొంతసేపటికే దాని ఆచూకీ లభ్యం కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పాలకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును నిన్న రాత్రి వంగర గ్రామంలో సిబ్బంది నిలిపి.. అక్కడే నిద్రపోయారు. తెల్లవారి లేచి చూసేసరికి బస్సు మాయమైపోయింది. బస్సును ఎత్తుకెళ్లారంటూ ఆర్టీసీ డ్రైవర్ వంగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీసాలదొలపేట వద్ద ఆర్టీసీ బస్సును పోలీసులు గుర్తించారు. బస్సును గుర్తించామని డిపో మేనేజర్, సీఐ ధ్రువీకరించడంతో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఊపిరి పీల్చుకున్నారు. అయితే బస్సు దొంగిలించిన అగంతుకుడు మాత్రం పట్టుబడలేదు. అతను పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. అతని కోసం వెతుకుతున్నామని, అందుకోసం సీసీటీవీ కెమెరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పారు.

## బిసీ,ఎస్సీలను అణగదొక్కేందుకే చంద్రబాబు యత్నం: మంత్రి మేరుగ నాగార్జున

**సచివాలయం, ఆగస్టు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలపై చంద్రబాబు అణగదొక్కే రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు.మంగళవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ ఎంపి గోరంట్ల మాధవ్‌పై చంద్రబాబు,టిడిపి నాయకులు విషం వెళ్ళగక్కుతున్నారు.మాధవే స్వయంగా ఫోటో మార్ఫింగ్ చేశారని కంప్లైంట్ ఇచ్చారు.విచారణలో నిజాలు వెలుగుచుస్తాయి.మార్ఫింగ్ చేశారా లేదా తేలడానికి గంట సమయం సరిపోతుందని పచ్చదండు చెబుతోంది.మరి నోటుకు ఓటు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు వాయిస్ నిర్ధారణ ఇప్పటివరకు ఎందుకు కాలేదు. లోకేష్ అర్ధనగ్నంగా అమ్మాయితో బీచ్‌లో డ్యాన్స్ చేస్తే అది సమ్మతమా..విచారణలో గోరంట్ల మాధవ్ తప్పు చేశాడని తెలితే చర్యలు కఠినంగా ఉంటాయి.అడ్డంగా దొరికి హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చి చంద్రబాబు నీతులు చెబుతున్నారు.

## ఘనంగా జనకవి జాలాది 91వ జయంతి

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో జాలాది రచించిన విశ్వమోహిని ఓ సంచలన ప్రయోగమని పలువురు వక్త వ్యాఖ్యానించారు. చలన చిత్రగీత రచయితగా ఆయన రాసిన పాటలు అజరామరమన్నారు.క్రైస్తవ సాహిత్యంలో శాశ్వతంగానిలిచిపోయే అనేకగీతాలను ఆయన రచించారన్నారు.సామాన్య కుటుంబం నుంచి అత్యుత్తమ కవిగా గుర్తింపులోకి వచ్చిన జనకవి జాలాది ఆదర్శ నీయుడన్నారు.నందిగామలో సుప్రసిద్ధ చలనచిత్రకవి డాక్టర్ జాలాది రాజారావు 91వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.క్రైస్తవ సాహిత్య అకా డమీ,నవ్యాంధ్ర రచయిత సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. పలు వురు కవులు,రచయితలు, సామాజికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ కళాక్షేత్రంలో జాలాది విగ్రహానికి పలు రచయితల సంఘాల ప్రతినిధులు పూలమా లలు వేసి నివాళులర్పించారు.జాలాది రచనల్లో వాస్తవికత ఉందని ఆయన జయంతి సందర్భంగా ఏపీ శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు.

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు

**సచివాలయం. ఆగస్టు 9,ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివాసీ కులదేవతల చి త్రపటాలకు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వి గ్రహాలకు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మేరాజ్యోత్ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అభ్యర్థిగా గిరిజన మహిళ ద్రౌపతి ముర్ముకు మద్దతు తెలిపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏక గ్రీవంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఆదివాసీల జీవన శైలిలో అనేక అభివృద్ధికరమైన మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ఎమ్మెల్సీ డొక్క మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతిని కాపాడుతూనే వారికి మెరుగైన విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తీసురావటంతో పాటు ఆరోగ్య భద్రత కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ గిరిపుత్రుల జీవనశైలిని పరిరక్షిస్తూ, వారి సంక్షేమాభివృద్ధికి సీఎం జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.

## మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై కేసు

### అసభ్యంగా ప్రవర్తించాడని ఓ యువతి ఫిర్యాదు

**కోరుకొండ, ఆగస్టు9 ప్రభాతవార్త బ్యూరో:** మాజీఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈమేరకు సెక్షన్ 35డి, 504 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. రాజమండ్రి మంజీరా హోటల్ నుంచి స్నేహితులతో కలిసి తన కారులో ఫామ్ హౌస్‌కు వెళ్తున్న క్రమంలో తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేసింది. యువతిని తాకి అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు బలవం తంగా ముద్దుపెట్టుకునేందుకు ప్రయత్నించాడని అభియోగం కాగా ఈ సంఘటనపై ఈ రోజు ఉదయం నుంచి కోరుకొండ పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా నడిచినట్లు సమాచారం. అయితే ఈ సంఘటనపై పోలీసులను వివరణ కోరేందుకు ప్రయత్నించడగా వారినుంచి సాయంత్రం వరకు ఎటువంటి సమాచారం రాలేదు.. అయితే ఇదిలా ఉంటే మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై బాధితురాలు ఫిర్యాదు మేరకు కోరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు నార్త్ జోన్ డీఎస్పీ కడలి వెంకటేశ్వరరావు వెల్లడించారు. బాధితురాలైన అ అమ్మాయిని తాకి, అసభ్యకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు మేరకు సీఐ పవన్‌కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కావాలి

### ఢిల్లీలో బీసీ ఎంపీల ధర్నా

### పోలవరం నిర్మాణానికి నిధులు రాకుండా టీడీపీ ఎంపీలు అడ్డుతగులుతున్నారు

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ఏపీకి చెందిన అధికార పార్టీ పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో కొద్ది సేపు ధర్నా చేసారు.బీసీ సంక్షేమం వేగవంతంగా జరగాలంటే ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించాలని విజ్ఞప్తి చేసారు. విభజన సమస్యలను సైతం పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎంపీలు మార్గాని భరత్. బీదమస్తాన్‌రావు,చింతా అనురాధలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య మంత్రి జగన్ నేతృత్వంలో నిష్పాక్షికంగా సంక్షే మాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడు మార్గాని భరత్ స్పష్టం చేసారు.ప్రభుత్వం యొక్క అవి నీతిలేని,పారదర్శక విధానాలకు నిదర్శనం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ మన్నారు.పోలవరంపై చంద్రబాబు నాయుడు విషప్రచారం చేసారని ఆరోపిం చారు.పోలవరంలో ఎటువంటి నిధులు దుర్వినియోగం జరగలేదని స్వయం గా కేంద్ర ప్రభుత్వమే వెల్లడించిందన్నారు.ఇది చంద్రబాబు సిగ్గుతో తల దించుకోవాల్సిన విషయమన్నారు.రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడం చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టుకు నిధులు రాకుండా చేయాలని తెలుగుదేశం ఎంపీలు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు.ఏపీకి అన్యాయం చేసే దిశగా తెలుగుదేశం ఎంపీలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పార్లమెంటులో సైతం తాము బిసిల హక్కుల కోసం నిలదీసామన్నారు.ఏపీలో బిసి సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషిని వివరించామన్నారు.సీఎం జగన్ మహిళల పక్షపాతన్నారు.ఎంపీ గోరంట్ల మాదవ్ వీడియో నిజమని తేలితే పార్టీ పరంగా చర్యలు తప్పవన్నారు.ఆయనపై ఎవరు ఫిర్యాదులు కూడా చేయలేదన్నారు. నైతికంగా చర్యలు తీసు కునేందుకు మేము ఇప్పటికే నివేదిక ఇవ్వాలని కోరామన్నారు.ఓటుకునోటు కుంభకోణంలో అడ్డంగాదొరికిన చంద్రబాబు అన్నారు. గోరంట్లది ఒక ఫ్యాబ్రికేటేడ్ వీడియో అన్నారు.అది నిజమా కాదా నిర్ధారణ జరగకుండా ఏం మాట్లాడతామన్నారు. నిత్యావసర వస్తువులు తగ్గించాలని పార్లమెంటులో కొరినట్లు తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న మార్గాని భారత్,ఆర్.కృష్ణయ్య,అనురాధ తదితరులు

## జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులు వేగవంతం

### వినియోగదారులకు నిరంతర విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం :ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి కె.సంతోషరావు అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సంస్థ పరిధిలోని సిఇలు, జిఎంలు, ఎస్ఇలు, ఇఇలు, సీనియర్ అకౌంట్స్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోషరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను పూర్తిచేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించి రైతులతో అకౌంట్లను ఓపన్‌చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన మంజూరుచేయాలని సూచించారు. అలాగే జలకళ పథకంలో భాగంగా విద్యుత్ సర్వీసులను మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. విపియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌తోబాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. మరమ్మతుకు గురైన నియంత్రికలను వీలైనంత తక్కువ సమయంలో మార్చేందుకు తగిన స్థాయిలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. సంస్థ పరిధిలో విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమ స్యలపై వినియోగదారులు 1912కు కాల్‌చేసి సమస్యలను పరిష్కరిం చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ సిజిఎంలు కె.నందకుమార్, ఎన్.నరసింహులు, ఎస్‌హెచ్ రషీద్, ఆర్ఎన్ ప్రసాద్‌రెడ్డి, వి.సురేష్‌కుమార్, డిఎస్ వరకుమార్, వై.లక్ష్మీనరసయ్య, ఓఎస్‌డి ఎన్.శ్రీనివాసులు, జిఎంలు జానకిరామ్, అయూబ్‌ఖాన్, బాలకృష్ణారెడ్డి, ఆదిశేషయ్య, చలపతి, గురవయ్య, మురళి, శారద,పద్మ, ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఐదు జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.



## వలంటీర్లు ఇళ్లకు వస్తున్నారా?

### సమస్యలుంటే చెప్పండి: పేటలో గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి రజనీ



మంగళవారం చిలకలూరిపేట శాంతినగర్‌లో గడప గడపకు మన కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఆగస్టు9,ప్రభాతవార్త:** పట్టణంలోని శాంతి నగర్, సంజీవనగర్ ప్రాంతాలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని మహిళలు మంత్రి విడదల రజినికి ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.

అదేవిధంగా ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాల జాబితాతో ముద్రించిన కరపత్రాలను ఆ ఇంటి యజమానికి అందచేశారు. వాలంటీర్లు ఇంటికి వస్తున్నారా, పథకాల గురించి చెబుతున్నారా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఎమైనా సమస్యలు ఉంటే తనకు తెలియచేయాలని ఆమె కోరారు. శాంతి నగర్‌లో ఉన్న బుడగ, జంగం జాతులవాళ్లు తమ సమస్యలను పరిష్కరించాలని తమకు ఇళ్ల నిర్మాణం, రోడు ్ల, కాలువలు నిర్మించాలని మంత్రికి వినతిపత్రం అందచేశారు. సమస్యను పరిష్కరిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా సంజీవనగర్ ప్రాంతంలోకూడా మంత్రి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండారు జయకుమార్, కొచ్చెర్ల కిషోర్, తోట బ్రహ్మాస్వాములు, ఇక్కుర్తి పవన్‌కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రొట్టెలపండగకు 15 కోట్లు విడుదల: మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరుటౌన్, ఆగస్టు9 ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లా కీర్తి ప్రతిష్టలు పెరిగేలా బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలతో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మంగళవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ రొట్టెల పండుగ ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,జిల్లా ఎస్పీ విజయారావుతో కలిసి సమీక్ష జరిపారు.ఈసంధర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నీ మతాలకు,కులాలకు అతీతంగా జరుగుతున్న రొట్టెల పండుగకు ముందస్తుగానే జనం తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బారా షాహీద్ దర్గా అభివృద్ధికి రూ.15కోట్ల రూపాయాల నిధులను మంజూరు చేసిందన్నారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి మంత్రి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.బారా షాహిద్ దర్గాలో మసీదు నిర్మాణానికి రూ.7.5కోట్ల రూపాయాలతో దర్గా ఆవరణలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి,దర్గా అభివృద్ధికి మరో 7.5కోట్ల రూపాయాల మొత్తం 15కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

2023న జరిగే రొట్టెల పండుగ నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేసేలా చేయడం జరుగుతుందన్నారు.అలాగే కేంద్ర ప్రభు త్వం ప్రసాదం స్కీమ్ కింద శ్రీవేదగిరి నరసింహాస్వామి వారి దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున 50కోట్ల రూపాయాలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ఈపనులు పూర్తయితే పుణ్యక్షేత్రా లుగా రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.ఈసంధర్భంగా మంత్రి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గోవర్ధన్‌రెడ్డి వెంట జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు,నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఎస్‌పి.విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, నెల్లూరు ఆర్‌డిఓ మాలోల,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కనకదుర్గా భవాని,స్థానక కార్పోరేటర్ వాసంతి, నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్,వైస్ ఛైర్మన్ ఖాధర్‌భాషా, నెల్లూరురూరల్ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గోవిందునికి పవిత్రాలు సమర్పణ

### అనుబంధ ఆలయాలకు పవిత్రమాలలు

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవమ్‌గా ఆవిర్భవించిన తిరుమలకొండపై వైఖానస ఆగమ ఆలయంలో పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం పవిత్రమాలల సమర్పణ జరిగింది. అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో భక్తులచేతగానీ, ఉద్యోగులచేత తెలిసీతెలియక జరిగిన దోషాల నివృత్తికి చేపట్టే పవిత్రోత్సవాల్లో పవిత్రాల సమర్పణ అత్యంత భక్తితో చేపట్టారు. చారిత్రక ఆధారాల ప్రకారం ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు తయారుచేయడానికి శ్రేష్టమైన జాతిపత్తి మొక్కలను తులసిమొక్కలు పెంచే పెరటిభూమిలో ఈ మొక్కలను పెంచుతారు. ఏడాదికోసారి పవిత్రాలను తయారుచేయడానికి 20 మూరల పట్టు దారం, 200మూరల నూలుదారంగానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో బాటు నలుపు, ఎరుపు,ఆకుపచ్చ,పసుపుపచ్చ రంగులు అద్దకం చేశారు. మంగళవారం ఉదయం యాగశాలలో హక్షమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టి, 9ఉదయం 9గంటల నుంచి 11వరకు సంపంగిప్రాకారంలో వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవర్లకు, ఉత్సవమూర్తులకు, ఆలయంలోని ఇతర పరివార దేవతలకు, ధ్వజస్తంభానికి, శ్రీభూవరాహస్వామివారికి, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 6గంటల నుంచి 7వరకు పవిత్రమాలలు ధరించిన ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, గృహ స్థభక్తులు పాలొన్నారు.


ఫారం-G
ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క 36 ఎ(1) క్రమబద్ధీకరణ క్రింద (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ తీర్మాన పద్ధతి) క్రమబద్ధీకరణ,2016
సంబంధిత ప్రత్యేకతలు

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ రుణగ్రహీత పేరు | గోల్డెన్ టుబాకో లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ రుణగ్రహీత యొక్క ఇన్‌కార్పొరేషన్ తేదీ | 28-06-1955 |
| 3. | కార్పొరేట్ రుణగ్రహీత ఇన్‌కార్పొరేటెడ్/ నమోదితమైన అథారిటీ | ROC – అహ్మదాబాద్ |
| 4. | కార్పొరేట్ రుణగ్రహీత యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నంబరు | L16000GJ1955PLC067605 |
| 5. | కార్పొరేట్ రుణగ్రహీత యొక్క నమోదిత కార్యాలయం చిరునామా మరియు ప్రిన్సిపల్ కార్యాలయం (ఏదైనా ఉంటే) | గోల్డెన్ టుబాకో లిమిటెడ్, [illegible] జిల్లా వడోదరా-390022, గుజరాత్, ఇండియా. |
| 6. | కార్పొరేట్ రుణగ్రహీత యొక్క రుణం తీర్చలేని ప్రారంభ తేదీ | 07.06.2022 |
| 7. | ఆసక్తి వ్యక్తీకరణ యొక్క ఆహ్వానం యొక్క తేదీ | 10.08.2022 |
| 8. | కోడ్ యొక్క సెక్షన్ 25(2)(హెచ్) క్రింద దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత అందుబాటులో | ఆసక్తి వ్యక్తీకరణ యొక్క వివరమైన ఆహ్వానంలో పేర్కొనబడిన అర్హతా ప్రమాణం [illegible] www.goldentobacco.in వద్ద అందుబాటులో ఉంది. లేదా cirp.goldentobacco@gmail.com వద్ద [illegible] |
| 9. | సెక్షన్ 29ఎ క్రింద వర్తించే అర్హతా ప్రమాణాలు అందుబాటులో | [illegible] (https://ibbi.gov.in/ లీగల్-ఫ్రేమ్ వర్క్) మరియు ఆసక్తి వ్యక్తీకరణ యొక్క వివరమైన ఆహ్వానంలో [illegible] |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేదీ | 31.08.2022 |
| 11. | [illegible] | 10.09.2022 |
| 12. | [illegible] | 15.09.2022 |
| 13. | [illegible] | 25.09.2022 |
| 14. | [illegible] | 15.09.2022 |
| 15. | [illegible] | [illegible] Email:cirp.goldentobacco@gmail.com [illegible] |
| 16. | [illegible] | 15.10.2022 |
| 17. | [illegible] | [illegible] |
| 18. | [illegible] | 19.11.2022 |
| 19. | [illegible] | విచిత్ర నారాయణ్ పథక్ [illegible] IBBI/IPA-001/IP-P01353/2018-2019/12063. |
| 20. | [illegible] | విచిత్ర నారాయణ్ పథక్ 120 [illegible] -462047(MP) Email:drvnpathak@yahoo.co.in |
| 21. | [illegible] | AVM [illegible] LLP, 120 [illegible] -462047(MP) Email:cirp.goldentobacco@gmail.com |
| 22 | [illegible] | [illegible] www.goldentobacco.in [illegible] email [illegible] cirp.goldentobacco@gmail.com |
| 23 | ఫారం జి యొక్క ప్రచురణ తేదీ | 10.08.2022 |

తేది: 10.08.2022
ప్రదేశం : భోపాల్
విచిత్ర నారాయణ్ పథక్
గోల్డెన్ టుబాకో లిమిటెడ్ కొరకు రిజల్యూషన్ ప్రొఫెషనల్
రిజిస్ట్రేషన్ నం.IBBI/IPA-001/IP-P01353/2018-2019/12063


సాధించాలి అనుకున్న విషయం పట్ల నిర్లక్ష్యమే అతి పెద్ద నేరం.

-పాల్

# మళ్లీ కలిసిన పాతమిత్రులు!

బీహార్ సంకీర్ణ రాజకీయాలు ఆకస్మిక మలుపులు తిరుగుతున్నాయి. వ్యూహాలు ప్రతివ్యూహాలతో బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీహార్ ముఖ్యమంత్రి బిజెపికి షాక్ ఇచ్చారు. గడచిన కొన్నాళ్లుగా బిజెపితో అంటకాగిన సిఎం నితీష్‌కుమార్ ఇపుడు మళ్లీ తన భవిష్యత్తు కార్యా చరణను పటిష్టం చేసుకుంటున్నారు. బీహార్‌లో ఇప్పటి వరకూ సీట్ల శాతం తగ్గినప్పటికీ బిజెపి మద్దతుతోనే నితీష్‌కుమార్ ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణ ధర్మాన్ని పాటించామని చెపుతున్న బిజెపి తమను అన్ని రకాలుగా అవమానిస్తోందని, జెడియులో చీలికలకు ఇటీ వలి కాలంలోనే ఎమ్మెల్యేలతో బిజెపి హైకమాండ్ సంప్రదింపులు చేస్తోందన్న సమాచారంతో బిజెపితో తెగతెంపులు చేసుకోవాలనే నిర్ణయించారు. ఇందుకోసమే ఆయన హటాత్తుగా మంగళవారం బిజెపి శాసనసభా పక్షం సమా వేశాన్ని నిర్వహించి తన తదుపరి నిర్ణయంపై అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఎన్నికలకు వెళితే ఎన్నికైన సభ్యులు ఎన్నికల వ్యయం భరించలేరని, మరో కూటమి ఏర్పాటుతోనే ప్రభుత్వానికి వెళ్లాలన్న సూచనలు అందడంతో నితీష్ కుమార్ బిజెపితో తెగతెంపులు చేసుకున్నారు. గడచిన రెండునెలలనుంచి ప్రధాని మోడీని కూడా కలవలేదు. అలాగే అత్యంత కీలకమైన నీతిఆయోగ్ సమావేశానికి కూడా దుమ్మాకొట్టారు. బిజెపితో అగాథం పెరగడానికి కారణం తన పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు బిజెపి హైకమాండ్ పావులు కదుపుతుం దనే సమాచా రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా మహారాష్ట్రలో శివసేనలో చీలిక తెచ్చినట్లుగా బీహార్ జెడియులో కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చీలికలకు ఆర్‌సిపిసింగ్‌ను పావుగా వాడుకుంటున్నట్లు సమాచారం అందడంతో సింగ్‌కు రాజ్యసభ సభ్యత్వాన్ని పొడిగించకుండా కట్టడిచేసి బిజెపిని కంట కనిపెడుతూ వచ్చారు. మహారాష్ట్ర పరిణామాలతో ఎప్పటికైనా తమ పార్టీకి కూడా బిజెపి నుంచే ముప్పు తప్ప దని భావించిన అధికార జెడియు అధినేత పటిష్టమైన వ్యూహంతోనే ప్లేటు ఫిరాయించారు. తన వ్యూహాలకు పదునుపెట్టి అప్పటికప్పుడు గవర్నర్‌ను కలిసి రాజీనామా చేసారు. వెనువెంటనే అత్యధిక స్థానాలు గెలిచిన బీహార్‌లోని లల్లూ ప్రసాద్‌యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్, లలూ సతీమణి రబ్రీదేవిలను కలిసి చర్చలు జరిపారు. వెనువెంటనే ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని లేఖలను అందచేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతేకాకుండా ఈ కొత్తకూటమిలోనికి కాంగ్రెస్ ఇతర పార్టీలు కూడా వచ్చే అవకాశం ఉంది. బిజెపికి నమ్మకం ద్రోహం చేసారని, నితీష్‌కుమార్ బీహార్ ప్రజలనుసైతం మోసం చేస్తున్నారన్న బిజెపి విమర్శలను పక్కన పెట్టిన నితీష్ కుమార్ ఎట్టకేలకు మళ్లీ తానే ముఖ్యమంత్రిగా కొనసాగే విధంగా తన ఒప్పందాలతో సర్దుబాట్లు చేసుకున్నారు. కేంద్ర కేబినెట్‌లో తమకు ఒకే ఒక్క మంత్రి పదవి ఇవ్వడం ఇచ్చిన నేతను కూడా అమిత్‌షా తనవైపునకు తిప్పుకుని తన విధేయునిగా మార్చుకుని మహారాష్ట్ర తరహాలో జెడియు ఎమ్మెల్యేల్లో చీలిక తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నట్లు ముందస్తుగానే నితీష్ పసిగట్టారు. అమిత్‌షా తమ పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఎంతమాత్రం సహించని నితీష్‌కుమార్ చివరకు బిజెపి తోనే తెగతెంపులు చేసుకున్నారు. ఆర్‌జెడి, వామపక్షాలతో కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వెనువెంటనే నితీష్ కుమార్ మహాఘటబంధన్ నేతగా ఎన్నికయ్యారు. తమకు 160 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని ప్రభు త్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ పఘు చౌహాన్‌ను కలిసి లేఖలు అందచేసారు. 2017లో ఏం జరిగిందనేది మరిచి పోదామని, కలిసి పనిచేద్దామని తేజస్వి యాదవ్‌తో కరచాలనం చేయడం వెనువెంటనే మద్దతు కూడగట్టి గవర్నర్‌ను కలవడం చకచకా జరిగిపోయాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి 125 స్థానాలు దక్కించుకోగా బిజెపికి 74, జెడియుకి కేవలం 43 స్థానాలు మాత్రమే వచ్చాయి. వికాస్‌షీల్ ఇన్‌సాన్ పార్టీ నాలుగు, హిందూస్థాన్ ఆవామ్ పార్టీ సెక్యూరల్ నాలుగుస్థానాలు గెలిచాయి. సభలో ఆర్జేడికి 79 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. మొత్తం శాసనసభ లో 242 స్థానాలకుగాను ఇపుడు బిజెపికి 43మంది ఎమ్మెల్యేల తోపాటు మరో స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ సింగ్ మద్దతు కూడా ఉంది. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నలుగురు ఎమ్మె ల్యేల మద్దతున్నది. ఆర్‌జెడికి చెందిన 79 మంది ఎమ్మె ల్యేలతో కలుపుకుంటే సులువుగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల మన్న నిర్ణయానికి వచ్చారు. దీనికితోడు శాసనసభా పక్ష సమావేశంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు మొత్తం నితీష్ కుమార్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మద్దతివ్వడం తో బీహార్‌లో మరో కొత్తకూటమి ఏర్పాటు ద్వారా మళ్లీ ముఖ్యమంత్రిగానే కొనసాగేవిధంగా నితీష్ తన రాజకీయ వ్యూహాలను అమలు చేసారని స్పష్టం అవుతోంది. వాస్తవానికి ఒకప్పుడు చెలిమిచేసిన ఆర్జేడితో తెగతెంపులు చేసుకున్న బీహార్ సిఎం తదనంతరం బిజెపితో చేతులు కలిపారు. అంతకుముందు 2017లో తేజస్వియాదవ్ కూడా తన సోదరునితోకలిసి నితీష్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసారు. లాలూ తన యులిద్దరూ అవినీతిపరులని ఆర్జేడితో తెగతెంపులు చేసు కుని మళ్లీ బిజెపి చెంతకు చేరి ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ తేజస్వి డిప్యూటీ సిఎంగా వచ్చేందుకువీలుగానే మహాఘటబంధన్ ఆవిర్భవించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే మహారాష్ట్ర పరిణామాలు బీహార్‌లో చోటుచేసుకోకుండా ఉండేందుకే సిఎం నితీష్ కుమార్ ముందస్తు వ్యూహంతోనే బిజెపితో తెగతెంపులు చేసుకుని పాత మిత్రునితో మళ్లీ భుజం కలిపినట్లు తాజా రాజకీయపరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. పూర్తికాలంపాటు ప్రభుత్వం కొనసాగించేందుకువీలుగా పథకరచన చేయడంలో దిట్ట అయిన నితీష్ ఇపుడు కాంగ్రెస్ పార్టీతోనూ చేతులుకలిపే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే బిజెపి చీలిక వ్యూహాలు బీహార్‌లో బెడిసి కొట్టాయని చెప్పకతప్పదు.

గతాన్ని గుర్తుపెట్టుకోనివారు, తిరిగి గతాన్ని అనుభవించవలసి వస్తుంది.



గౌతమబుద్ధ

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### మైనింగ్ మాఫియాకి అడ్డుకట్టవేయాలి

**ములుగు** జిల్లాలో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు నిర్విరామంగా జరుగుతూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో ఇటీవల ప్రముఖ న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డిని ప్రత్యర్థులు దారికాచి అత్యంత పాషవికంగా హతమార్చిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యంగా ములుగు జిల్లాలోని మల్లంపల్లి ప్రాంతంలో ఉన్నటువంటి ఎర్రమట్టి క్వారీలలో మైనింగ్ మాఫియా నిరంతరాయంగా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. మైనింగ్ రెవెన్యూశాఖ అనుమతి పొందిన కంపెనీలు సుమారు 60వరకు అధికారికంగా ఉన్నట్లు అదేవిధంగా 450 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇదేకాకుండా అనధికారికంగా వెయ్యికిపైగా ఎకరాల్లో అక్రమంగా మైనింగ్ వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### క్రీడానెట్‌లను ప్రోత్సహించాలి

**మన ప్రభుత్వాలు** అభివృద్ధిపేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలివ్వడంతోపాటు ఆ సంస్థలమధ్య పెరిగిన ధరల పోటీతో సెల్‌ఫోన్, ఇంటర్నెట్ ఛార్జీలు విపరీతంగా తగ్గతూ చివరకు నెలకు కేవలం రూ. 150లతో రోజులో ఎంత సేపు అయినా మాట్లాడుకునే ప్లాన్లుకూడా వచ్చాయి. ఈ అపరిమితం కాల్స్ పథకాల ప్రలోభంతో ఎందరో అనవసర విషయాలపై సైతం గంటలకొద్దీ మాట్లాడుతున్నారు. ఇక యువత తీరికవేళల్లో క్రీడామైదానాలు, క్రీడాసౌకర్యాలు లేక మత్తు మందు వలె స్మార్ట్‌ఫోన్లకు బానిసలైపోతున్నారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధిపై దృష్టిసారించి ఖాళీగా నున్న, కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వస్థలాలను గుర్తించి వాటిని క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్ది క్రీడాసౌకర్యాలు కల్పిస్తే మనదేశంకూడా క్రీడారంగంలోఅగ్రరాజ్యాల సరసన అనతికాలంలో చేరుతుంది.

-టి.సి.సాంబశివరావు, గుంటూరుజిల్లా

### జనావాసాల్లోకి వన్యప్రాణులు

**రాష్ట్రంలో** జనావాసాల్లోకి వన్యప్రాణుల సంచారం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. గ్రామాల్లో చిరుత పులులు, ఏనుగులు, ఎలుగుబంట్ల సంచారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర అటవీ శాఖలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో వాటిని అదుపు చేయడం పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం తగినంత మంది సిబ్బందిని వెంటనే నియమించి వన్యప్రాణులను జనావాసాల్లోకి రాకుండా చూడాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న అవినీతి

**బెంగాల్‌లో** బయటపడిన స్కూల్ సర్వీస్ కమిషన్ కుంభకోణం మమత సర్కారు ప్రతిష్టను దారుణంగా దిగజార్చింది. నిన్నటి వరకు జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారం చేసుకుంటున్న మమతా బెనర్జీ తన ప్రభుత్వం ప్రతిష్టను కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయాలలో అవినీతి ఎంతగా పేరుకుపోయిందో ఇట్టే అర్థమవుతోంది. 2013లో టెట్ ఫలితాలలో కేవలం 1.07 శాతం అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించినట్టు ప్రకటించారు. 55 లక్షల మంది అభ్యర్థులు రాసినట్టు మొదట వివరాలురాగా తర్వాత హఠాత్తుగా 45లక్షల మంది మాత్రమే రాసినట్టు ప్రకటించారు. తర్వాత 17లక్షల 72వేలకు కుదించారు. 18,792 మంది అర్హత సాధించారని వెల్లడించారు. ఇదంతా పెద్ద బూటకమని, పరీక్షా ఫలితాలను దిద్దడంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విపక్షాల విజ్ఞప్తులను మమత ప్రభుత్వం పక్కన పెట్టేసింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సర్దుబాటు ఛార్జీల భారం

**ఎపిలో** విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటుఛార్జీల బాదుడు మొదలైంది. ఈఆగస్టు నుంచి మూడేళ్లపాటు వినియోగదారులు ఈ సర్దుబాటు ఛార్జీలను మోయనున్నారు. 2014-19 మధ్య కాలంలో వినియోగించిన ప్రతియూనిట్‌కు 23 పైసల వంతున సర్దుబాటు ఛార్జీలు వసూలుచేస్తున్నారు. అద్దెగృహాల్లో ఉంటున్న వారు తమకు సంబంధంలేకపోయినా ఇప్పుడు ఈ భారం మోయాల్సి రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై గృహ యజమానులతో ఎదురు మాట్లాడలేక సర్దుకుపోతున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, కూరగాయలు గ్యాస్ ధరలు పెరిగి సతమతమవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఈ సర్దుబాటు ఛార్జీలు మోయాల్సి రావడం తలకు మించిన భారంగా భావిస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చరవాణి దూరం చేయాలి!

**అత్యధిక** నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంత దారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. సమాజంలో రుగ్మతలు పారదోలే ఏకైక సాధనం పుస్తకం. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జీవ ఇంధనాల వాడుకతోనే జీవులకు మనుగడ!

*మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లబైర్లు కమ్ముతున్నమాట యధా ర్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లు తున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లు తున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడు కుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం.*

ఐ.ప్రసాదరావు

ఖనిజేతర ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించడం, జీవ ఇంధనాలపై ప్రజలకు అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 10వ తేదీన ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకుంటారు. అంతేకాకుండా 1893లో ఇదే రోజు డీసెల్ ఇంజెన్ సృష్టికర్త 'సర్ రూడాల్ఫ్' జర్మనీలోని 'ఆగ్స్‌బర్గ్‌'లో వేరుశనగ నూనె ఇంధనంగా ఉపయోగించి 10 అడుగులు (3.05 మీటర్లు) ఐరెన్ సిలెండర్ పనిచేయించి శిలాజేతర ఇంధన వాడకానికి శ్రీకారం చుట్టిన రోజుగా పరిగణిస్తూ, ఆయన స్మృతితో ఈ రోజు జరుపుకుంటారు. మానవుడు అనాదిగా తన ఆహారం, రవాణా, ఉత్పత్తి కోసం అడవుల నుంచి ఆకులు, కర్రలు వాడుతూ వాటి నుంచి వచ్చే శక్తిద్వారా తన అవసరాలు తీర్చుకుంటూ మనుగడ సాగించాడు. అయితే 19 శతాబ్దం నుండి పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, జనాభా పెరుగుదల, అవసరాలు పెరిగి రవాణా సౌకర్యాలు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రకృతి వనరులైన అడవులు, కొండలు, శిలాజ ఇంధనాలు (పెట్రోల్, డీజిల్, బొగ్గు, గ్యాస్ వంటివి) తరిగిపోతూ ఉండుట అదే సమయంలో కర్బన్‌ఉద్గారాలు పెరిగి తరచూ ప్రకృతి ప్రకోపిస్తూ (ప్రస్తుతం గ్రీస్, టర్కీ అడవుల్లో కారుచిచ్చు, ఇటీవల చైనాలో వర్షాలు వరదలు, కెనడా అమెరికా దేశాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి) ఈ భూగోళం మీద మానవులతోపాటు సకల జీవుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. పెద్దపెద్ద హిమానీనదాలు, మంచు పర్వతాలు కరిగిపోతూ ప్రతీ సంవత్సరం సముద్ర నీటి మట్టాలు పెరుగుతూ, అనేక భూభాగాలు మునుగుతూ (మనదేశంలో లక్షదీవులు)మనుగడ పెను సవాలుగా మారుతుంది. ఈ దుష్పరిణామాలు అన్నింటికీ కారణం శిలాజ ఇంధనాలు, థర్మల్ విద్యుత్‌తో పనిచేసే పరిశ్రమలు, మోటార్ వాహనాలు, రవాణా సౌకర్యాలు, రైళ్లు, బస్సులు, ఓడలు, విమానాలు, మినీ యుద్ధాలుగా (ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఆందోళన కలిగిస్తున్న చైనా-తైవాన్ పరిస్థితి, ఇజ్రాయెల్ గాజాపై దాడులు) ప్రపంచవ్యాప్తంగా రోజూ సాగుతున్న హింసాత్మక ఘటనల వల్ల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తూ సకల జీవుల మనుగడకు ఆరోగ్యానికి విపత్తు కలుగుతుంది. పారిస్ ఒప్పందాన్ని, ఇటీవల గ్లాస్గోలో జరిగిన కాప్ 26వ సమావేశం తీర్మానం గౌరవిస్తూ మనదేశం జీవ, ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 2015 నుంచి కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జీవన ఇంధనాల దినోత్సవం జరుపుతూ కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకుని, ఆ లక్ష్యం సాధనకు ముందుకు సాగుతోంది. వీటిలో ముఖ్యంగా 2022 నాటికి పెట్రోల్‌లో 10శాతం ఇథనాల్ వాడాలని, 2030 నాటికి 20 శాతంవాడాలని నిర్ధారించారు. అంతేకాకుండా జీవ ఇంధనాలు- ఇథనాల్, బయోడీజిల్, బయోగ్యాస్ ఉత్పత్తి పెంచి, గ్రామస్థాయినుంచి వినియోగం పెంచాలి అని తెలిపారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు అనేక లక్షల విదేశీ మారక ద్రవ్యం కలిసివస్తుంది. దీనికి అనుగుణంగా 10వేల కోట్లతో 12 నూతన ఆధునిక రిఫైనరీలు ఏర్పాటు చేసి, సుమారు 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ప్రణాళికలు సిద్ధంచేశారు. అయితే కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోగా ప్రైవేట్‌రంగంలో నుమాలీ గఢ్ రిఫైనరీ వెదురు వ్యర్థాలతో ఇంధన తయారీకి 950 కోట్ల పెట్టుబడులతో, ప్రజ్ ఇండస్ట్రీస్ మూడువేల కోట్లతో జీవ ఇంధన ప్రాజెక్టు, ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ఐదువేల కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసి, జీవ ఇంధనాల ఉత్పత్తికి సమయాత్తం అవుతున్నారు. ఈలోగా వాడేసిన వంటనూనెలు, జంతుకొవ్వులు, వంటకు పనికిరాని నూనెలు0.001శాతం పాళ్లలో డీజిల్‌లో కలుపుతున్నారు. ప్రభుత్వాలు ఒకవైపు ఇథనాల్ అభివృద్ధికి పాటుపడుతూ మరోపక్క గృహ అవసరాలకు మిథనాల్‌పై దృష్టి సారించింది. మనదేశంలో 2015-16లో 1.1 కోట్ల లీటర్ల బయోడీసిల్ సముపార్జన చేయగా, 2019-20 నాటికి 10.56 పెరుగ్టల




గమనార్హం. భారత్‌లో 'ఇయామి ఆగ్రోటెక్ లిమిటెడ్' అతిపెద్ద బయోడీసిల్ ఉత్పత్తి చేసే సంస్థ. 2021 డిసెంబర్ నాటికి 25 వేల కోట్ల బయోడీసిల్ ఉత్పత్తి చేసింది. మనదేశంలో ఆరు రకాల వృక్షాలు ప్రతీ సంవత్సరం 650 మిలియన్ల లీటర్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నా, కేవలం నేడు 280 మిలియన్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగలుగుతున్నాం. కనీసం 2030 నాటికి 8.60 శాతం వాహనాలు బయోడీసిల్‌తో నడిచేవిధంగా పథకాలు రచిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో 0.7శాతం మాత్రమే అన్ని దేశాల్లో బయోడీసిల్ వాడుతూ ఉండగా, మన దేశంలో కేవలం 0.2శాతం మాత్రమే వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా బయోడీసిల్ వాడకంలో టాప్‌ఫైవ్ దేశాలు ఇండోనేషియా, అమెరికా, బ్రెజిల్, జర్మనీ, అర్జెంటీనా, ఇండోనేషియా 137.86 వేల బ్యారెల్ వాడకంతో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉంది. పర్యావరణం కాపాడటానికి భూతాపం తగ్గించడానికి, శిలాజఇంధనాలు వాడకం తగ్గించడానికి ఈ బయోడీసిల్ వాడకం పెరగడమేప్రత్యామ్నాయం. ముఖ్యంగా మనదేశం చమురు, వంటగ్యాస్‌లను సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, అబుదాబీ నుండి దిగుమతి చేసుకుంటూ యేటా ఆరులక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ సొమ్మును మనం ఆదా చేసుకోవాలి అంటే ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకం అనగా జీవ ఇంధనాల వాడుకతోనే సాధ్యం. 2015 ఆగస్టులో ఒడిశాలోని 'తాల్చేర్'లో మొదటి జీవడీసిల్ పైలట్ పథకం అమలుచేస్తూ, ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. చెరకు, మొక్కజొన్న చొప్ప తదితరాల సెల్యు లోజ్‌తో తయారయ్యే ఆల్కహాల్‌ను 'ఇథనాల్' అంటారు. దీనిని పెట్రోల్ డీజిల్‌లో కలుపుటద్వారా చమురు దిగుమతి తగ్గించవచ్చు. ఇప్పటి వరకూ మొక్కజొన్నతో తయారైన 80శాతం ఇథనాల్‌ను మనం అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. మనదేశంలో ఇథనాల్ తయారీకి 'జట్రోఫా' మొక్కలు, సుబాయిల్ వంటివి పెంచి, 2022 నాటికి 50వేల కోట్లు, 2040 నాటికి 1.25 లక్షల కోట్ల రూపాయలు మిగిలే దిశగా ప్రయాణించేయాలి. ఒక్క 2018లోనే 60 కోట్ల లీటర్ల ఇథనాల్ దిగుమతి చేసుకుని, అనేక కోట్ల రూపాయలు విదేశీయులపరం చేస్తున్నాం. జీవ ఇంధనాలు నాలుగు తరగతులుగా చెప్పవచ్చు. మొదటి తరగతి మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, సోయాగింజలు, పామాయిల్ వంటి ఆహార ధాన్యాల నుండి తయారు చేసే ఇంధనమే బయోడీజిల్, ఇథనాల్. దీనివల్ల భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడుతుంది. రెండవ తరగతి, వ్యవసాయ వ్యర్థాలు, కొయ్యముక్కలు నుంచి తయారు చేసే ఇంధనం బయోమాస్. మూడవ తరగతి రావి, జొన్న, ఆల్గే ద్వారా జీవ ఇంధనాలు. నాలుగో తరగతి అధికశక్తి ఇచ్చే ప్రత్యేక మొక్కలు. బూడిద ఎక్కువగా ఉండే బొగ్గు, మున్సిపల్ చెత్త నుండి మిథనాల్ గ్యాస్‌ను, వంటగ్యాస్‌గా మార్చుకోవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. బొగ్గు, బయోమాస్ ద్వారా మిథనాల్ ఉత్పత్తితోపాటు డైమిథైల్ ఈథర్ (డి.యమ్.ఇ) ఇదికూడా ఒక రకమైన ఇంధనం ఉత్పత్తి చేయవచ్చు. అభివృద్ధి చెందుతున్న మనదేశానికి ఇబ్బడిముబ్బడిగా ఇంధనాల అవసరం చాలా అవసరం. కాబట్టి స్వయంసమృద్ధికి బయో ఇంధనాలే శరణ్యం. సాంప్రదాయకంగా ప్రస్తుతం వాడుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి. కాలుష్యనియంత్రణకు కట్టుబడాలి. ఘన, ద్రవ, వాయు జీవ ఇంధనాలు ఉత్పత్తి వాడకం పెద్దఎత్తున ఇకనుండైనా అమలు చేయాలి. పొడిచెత్త, తడి చెత్త ద్వారా, వ్యవసాయ వ్యర్థాలు, అవశేషాలు, జంతుకొవ్వులు, మొక్కల ద్వారా భారీఎత్తున జీవ ఇంధనాలు ఉత్పత్తి చేయాలి. ఆ విధంగా రైతులు, ప్రజలు అందరూ సహకరించాలి. అదే సమయంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అని గ్రహించాలి. ఎలక్ట్రికల్ వాహనాలు, సైకిళ్ల వాడకం పెంచాలి. ఎకో ఫ్రెండ్లీ వస్తువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ఇటీవల కాలంలో మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లబైర్లు కమ్ముతున్నమాట యధార్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లుతున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లుతున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడుకుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం. ●

# విద్యార్థినేత నుండి ఉపరాష్ట్రపతి వరకు..

యాడవరం చంద్రకాంత్ గౌడ్

అసలు సిసలైన ఆంధ్రుల వేషధారణతో, తెల్లటి పంచెకట్టుతో, చూస్తేనే తెలుగు తేజముట్టి పడుతుంది. మోముపై చెరగని చిరునవ్వు, అన్ని భాషలతో పరిచయం ఉన్న మేధావి, ఆయన ప్రసంగం, ఆద్యంతం అంత్యప్రాసలతో, పండిత పామర జనరంజకం. భారతీయ జనతా పార్టీకి పట్టుగొమ్మ. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, విశేష అనుభవం. ఉపరాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె తెచ్చిన జన హృదయనేత. పరాయిభాష కంటే మాతృభాష బాగా గౌరవించే మనిషి. మాతృభాష కళ్లు వంటివి, పరాయి భాష కళ్లద్దాలు అని చెబుతుంటారు. కళ్లు ఉంటేనే కళ్లద్దాలు. అలాగే మాతృభాష వస్తేనే వేరే భాషలు నేర్చుకోవాలంటాడు వెంకయ్యనాయుడు. దేశ ప్రథమ పౌరుడి పదవి తర్వాత రెండవ అతిపెద్ద పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్యనాయుడు ఎన్నుకోబడినారు. ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ పేరు తెలియని వ్యక్తులు ఉండరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరుజిల్లాలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో 01జులై1949లో రంగయ్య నాయుడు, రమణమ్మ దంపతులకు జన్మించాడు. నెల్లూరులో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాపొందాడు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండే వెంకయ్య నాయుడు ప్రజాసంక్షేమానికి పాటుపడ్డారు. 1973-74లో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే అతనిలో రాజకీయ లక్షణాలు కనిపించాయి. మూడు సంవత్సరాలు జనతాపార్టీ యువ విభాగానికి అధ్యక్షుడిగా పనిచేశారు. 1978లో తొలిసారి ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో బిజెపి శాసనసభ పక్షనేతగా వ్యవహరించాడు. 1985లో బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడి, 1988లో రాష్ట్రఅధ్యక్షుడుగా నియమించబడ్డారు. మొదటిసారిగా 1998లో రాజ్యసభకు ఎన్నుకోబడ్డారు. దాదాపు 60సంవత్సరాల రాజకీయజీవితంలో రెండు మార్లు శాసనసభ్యుడి గా, జాతీయ రాజకీయాల్లో చేరినతర్వాత సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాడు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో తన వాక్ చాతుర్యంతో దేశ వ్యాప్తంగా విశేష ప్రజాభిమానాన్ని కూడ గట్టుకున్న రాజకీయ విజ్ఞుడు వెంకయ్య. నునుగు మీసాల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరి క్రమశిక్షణకు మారుపేరుగా ఎదిగాడు. ఆనాటి జనసంఘ్ నాయకుడైన అటల్‌బిహారీ వాజ్‌పేయ్ ఉపన్యాసానికి ఆకర్షితుడై అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకుడిగా, ప్రజాసేవకై రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, విలక్షణమైన నాయకుడిగా అచిరకాలంలోనే ఎదిగారు. జెపిగా పేరుగాంచిన, జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో, విద్యార్థి నాయకుడిగా వెంకయ్యది ముఖ్యభూమిక. జనసంఘ్ నుండి భారతీయ జనతాపార్టీ ఆవిర్భవించిన తర్వాత పార్టీలో చేరి విశేష సేవలు అందించారు. దక్షిణాదిరాష్ట్రాలలో ఆనాటి అగ్రనేతలైన వాజ్‌పేయ్ అద్వానీల ప్రసంగాలను తెలుగులోకి అను వదించారు. బిజెపికి రథయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా వైభవం తీసుకొచ్చిన లాల్‌కిషన్ అద్వానీకి అత్యంత సన్నిహితుడు. అగ్రనేతల అభిమానాన్ని



వెంకయ్యనాయుడు గారు

**నేడు పదవీ విరమణ చేస్తున్న వెంకయ్యనాయుడు**

చూరగొన్న తెలుగుబిడ్డ. 2014సార్వత్రిక ఎన్నికలముందు నరేంద్ర మోడీని బిజెపి ప్రధానమంత్రి అభ్యర్థిగా గట్టిగా సమర్థించారు. కేంద్ర పట్టణాభివృద్ధి, గ్రామీణశాఖ అభివృద్ధి మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నెతెచ్చాడు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా 2002 నుండి 2004వరకు పనిచేశారు. అదేసంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లోపార్టీ పరాజయానికి నైతిక బాధ్యతవహించి అధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. పార్టీలో ఎక్కడ అంతర్గత సంక్షోభం సంభవించినా పార్టీ దూతగా వెళ్లి సమస్య సమసిపోయేలా చేసేవారు. జాతీయ నేతలతో ఆప్యాయంగా 'వెంకయ్య జీ' అని పిలిపించుకున్న నాయకుడు. వెంకయ్యగారి సేవలుదేశానికి అవసరం ఉందని, ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం, బిజెపి పార్టీలో తనకున్న ప్రత్యేకతను చాటిచెపుతుంది. రాజ్యసభ ఛైర్మన్‌గా సభను నడిపించడంలోఅతనికి అతడేసాటి. కీలక బిల్లులైన 370 ఆర్టికల్ రద్దు, జమ్ముకాశ్మీర్ విభజన లాంటిబిల్లుల విషయంలో, రాజ్యసభలో గట్టెక్కించి ప్రభుత్వానికి ఉపశమనం కలిగించారు. తన నేర్పుతో, ఓపికతో ఎలాంటి సమస్యనైనా వేగంగా పరిష్కరించడంలో ఆయన దిట్ట. పెద్దరికంతో హుందాగా వ్యవహరిస్తూ, కఠిన చర్యలకుకూడా వెనుకాడని నాయకుడు వెంకయ్యనాయుడు. ●

# చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు!

ఇస్కా రాజేష్‌బాబు

అమెరికా సెనేట్ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన పెద్ద ప్రకంపనమే సృష్టించింది. ఎట్టకేలకు ఆమె తైవాన్‌లో అడుగుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న చైనా కస్సుమంటూ జరగబోయే ఏ పరిణామానికైనా అమెరికానే కారణమంటూ తన అక్కసును వెళ్లగక్కింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌పై చైనా కక్షసాధింపు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తైవాన్ దిగుమతులపై నిషేధం విధించింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తైవాన్ సహజ సిద్ధ ఇసుకను నిషేధిస్తూ కారణాలను వెల్లడించకుండానే నోటీసులు జారీ చేసింది. ఇలా తైవాన్ ఎగుమతులను చైనా నిషేధించడం తొలిసారికాదు. ఇలా మార్చి 2021లో తైవాన్ ఎగుమతి చేసే పైనాపిల్‌లో అధిక రసాయనాల అవశేషాలు ఉన్నాయంటూ నిషేధించింది. అదీగాక 2016 నుంచి తైవాన్ అధ్యక్షురాలిగా సాయ్ ఇంగ్‌వెన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి తైవాన్‌పై ఒత్తిడి పెంచింది చైనా. ఆమె తనదేశాన్ని సార్వభౌమ దేశంగానూ, వన్‌చైనాలో భాగంగా కాదు అన్నట్లుగా భావించడంతోనే చైనా ఈ సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అయినా దాదాపు 23 మిలియన్ల జనాభా ఉన్న తైవాన్ ప్రజలు ఎప్పటికైనా చైనా దండయాత్ర చేస్తుందన్న దీర్ఘకాలిక భయాలతోనే జీవిస్తున్నారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హయంలో ఆ ముప్పు మరింత తీవ్రతరమైంది. దక్షిణ చైనా సముద్రంలో నాలుగు రోజులపాటు లైవవ్ ఫైర్ డ్రిల్స్ పేరిట డ్రాగన్ చేసిన హడావుడి బెడిసికొట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే తైవాన్ ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేసేలా యుద్ధ విన్యాసాలను చేసినట్లు డ్రాగన్ సంబరపడుతోంది. భవిష్యత్తులో తరచూ నిర్వహిస్తామని కూడా చెబుతోంది. ఇప్పటికే చైనా ఆర్థిక వ్యవస్థ రియల్ ఎస్టేట్ సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజాగా తైవాన్ జలసంధి సంక్షోభం కూడా తోడైతే అది చైనా ఆర్థిక వ్యవస్థపై భస్మాసుర హస్తం వలే పరిణమించే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తైవాన్ వద్ద డ్రాగన్ లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. అంటే యుద్ధంలో వాడే నిజమైన ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేయడమన్నమాట. అంటే ఆ మార్గంలో ప్రయాణించడం నౌకలకు మృత్యువుతో సమానం. ఈ క్రమంలో ఉత్తర ఆసియా నుంచి వచ్చే డజన్లకొద్దీ నౌకలు గత కొన్నిరోజులుగా మార్గం



మార్చుకోవడం గానీ, ప్రయాణాన్ని ఆలస్యం చేయడం కానీ చేస్తున్నాయి. తైవాన్, ఆ ద్వీపం తూర్పు మార్గంలో సాధారణంగా నిత్యం 240 నౌకలు వెళతాయి. ఈ క్రమంలో అవి మార్గం ముందు ప్రమాదం లేదని నిర్ధారించుకొన్న తర్వాతే కదలాల్సిన పరిస్థితి. చైనా శక్తి ప్రదర్శన నిర్వహించి తైవాన్ వాయు, సముద్ర మార్గాలను ఎంత తేలిగ్గా చుట్టుముట్టగలదో ప్రపంచానికి చూపించింది. కానీ, అదే సమయంలో ఆ చర్యలు చైనా ఆర్థిక వ్యవస్థపై అంతే పెనుభారంగా మారతాయనే విషయాన్ని మర్చిపోయింది. వాస్తవానికి చైనా బ్లాకేడ్‌ను తైవాన్ జలసంధిలో అమెరికా నౌకలు సవాలు చేస్తే ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంటుంది. ఆ మార్గంలో వ్యాపారాలు నిర్వహించే సంస్థలు, కంపెనీలకు ఫైనాన్స్ లభించడం నిలిచిపోతుంది. షిప్పింగ్‌కు అవసరమైన బీమా ధరలు పెరగడం కానీ, అసలు లభించకపోవడం కానీ చోటు చేసుకొంటుంది. తైవాన్ తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో నెలకొనే ఉద్రిక్తతలు చైనా ఆర్థిక వ్యవస్థపై దారుణమైన ప్రభావం చూపిస్తాయి. చైనా ప్రధాన నౌకాశ్రయాలైన షాంఘై, డాలియన్, తియాన్‌జిన్‌లు ప్రధానంగా తైవాన్ సమీప జలాల్లో నుంచి జరిగే వ్యాపారంపై ఆధారపడ్డాయి. దక్షిణకొరియా, జపాన్, చైనాలు, తైవాన్ జలసంధిపై ఆధారపడ్డాయి. దక్షిణ చైనా సముద్రం నుంచి అమెరికాకు వెళ్లడానికి ఇది ప్రధాన మార్గం ఉంది. ఆస్ట్రేలియా నుంచి ఉత్తర చైనాలోని ప్రధాన రేవులకు వెళ్లే ముడి ఇనుము తైవాన్ జలాలను దాటాల్సిందే. ఉక్రెయిన్లో యుద్ధం కొనసాగుతున్న సమయంలోనే అమెరికా కాంగ్రెస్ దిగువసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ను సందర్శించడం సంచలనం సృష్టిస్తోంది. పెలోసీ యాత్రపై చైనా మండిపడటంతో మరోకొత్త యుద్ధం మొదలవుతుందా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. తైవాన్లో ఒక ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి అధికారికంగా పర్యటించడం 25ఏళ్ల తరువాత ఇదే తొలిసారి. పెలోసీ తైవాన్కు వస్తున్నారని తెలిసినప్పటి నుంచే ఈ ప్రయత్నం మానుకోవాలని చైనా డిమాండ్ చేసింది. తీరా ఆమె రానేవచ్చారు. తైవాన్ తీరం చుట్టూ డ్రాగన్ సేనలు భారీ స్థాయిలో యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టాయి. నిజానికి తైవాన్ చైనాలో అంతర్భాగమని మొదట అమెరికాయే ప్రకటించింది. దాన్నే 'ఒకే చైనా' విధానమంటారు. సోవియట్ యూనియన్కు పోటీగా బీజింగ్ను దగ్గర చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్‌నిక్సన్ 1972లో ఒకే చైనా విధానాన్ని ముందుకు తెచ్చారు. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికి పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ●



గుంటూరు వార్త





# విద్యతోనే గిరిజనుల జీవితాలు మెరుగు

**జిల్లాలో 69వేల గిరిజనుల కుటుంబాలు : సమస్యలుంటే సచివాలయాల్లో 'స్పందన' ద్వారా తెలియజేయండి: జిల్లా అభివృద్ధికి గిరిజన నాయకులు తోడ్పాటు ఇవ్వాలి ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**గుంటూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల అభివృద్ధికి చదువు ఒక్కటే మార్గమని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఇది ప్రపంచ వ్యాప్తంగా నిరూపితమైన సత్యమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు.. మంగళవారం రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జడ్పీ చైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జెసి జి.రాజకుమారితో కలిసి పాల్గొన్నారు.. ఈసందర్భంగా జ్యోతివెలిగించి, సేవాలాల్ మహరాజ్, ఏకలవ్యుడు, డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్, వెన్నెలగంటి రాఘవయ్య, చెంచులక్ష్మి చిత్రపటాలకు

చట్టం ద్వారా భూమిపై హక్కును కల్పించి ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందన్నారు.. జిల్లాలో 69 వేల

చదువుకుంటే గిరిజనుల జీవితాలు మెరుగుపడతాయన్నారు.. సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా మారుమూల ప్రాంతాలకు కూడ అందజేయటం జరుగుతుందని, ఏమైనా సమస్యలుంటే మధ్యాహ్నం 3 గంటల నుంచి 5

అన్నారు. జడ్పీచైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా మాట్లాడుతూ, 1994 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ప్రపంచమంతా ఈ రోజు ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్న గిరిజనులందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం ప్రజల జీవనోపాధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, చదువుకున్న వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ వైద్యం, గృహాలు లేనివారికిగృహ ఆలు అందిస్తున్నారని పేర్కొంటూ గిరిజనులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని





అతిథులు పూలమాలలు వేసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో 75 రోజులపాటు దేశాభివృద్ధికి, పురోగతికి సంబంధించి అనేక కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. అజాదీకా అమృత్ మహోత్సవం లో భాగంగా నేడు ఆదివాసి దినోత్సవం జరుపుకోవటం సంతోషదాయకమన్నారు. నేడు దేశం ఏ రాజ్యాంగం ప్రకారం సుపరిపాలన సాగిస్తుందో ఆ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులను స్మరించుకోవటం చాలా అభినందనీయమని అన్నారు..పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాలు, తదితర మౌలిక వసతులు లేకుండా అభివృద్ధికి దూరంగా ఉన్న అటవీ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించి వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు రాజ్యాంగాన్ని రూపొందించటం జరిగిందన్నారు. అటవీ భూములను సాగుచేసుకునే గిరిజనులకు 2006 అటవీ హక్కుల గుర్తింపు



మంది గిరిజన కుటుంబాలు ఉన్నాయని, వీరందరూ మైదాన పట్టణ ప్రాంతాలకు దగ్గరగానే ఉన్నారన్నారు. గిరిజనుల పిల్లలను చదివించాలని, ప్రీ స్కూల్ ప్రైమరీ, హైస్కూల్‌లో పిల్లలను చదివించాలని, పిల్లలు



గంటలలోపు సచివాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమం ద్వారా తెలియజేయవచ్చని అన్నారు. సమావేశంలో పాల్గొన్న గిరిజన నాయకులు జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈసందర్భంగా కోరుతున్నామని

అన్నారు. సభలో పాల్గొన్న గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. 500 మంది గిరిజన జనాభా కలిగిన కాలనీలను పంచాయతీలుగా గుర్తిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. తొలుత విద్యార్థులు సభలో ప్రదర్శించిన వివిధ గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.. గిరిజనసంఘాల నాయకులను జిల్లా కలెక్టర్, జెసి శాలువాలు కప్పి,మెమోంటోలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆళా కోటేశ్వరరావు, గిరిజన సంఘాల నాయకులు ఎన్.విష్ణునాయక్, కె.వెంకటేశ్వర్లు, లంబాడీ హక్కుల పోరాట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.చంద్రనాయక్, బాపట్ల ఏసుబాబు, దేవరకొండ శంకరరావు, డాక్టర్ లక్ష్మీనాయక్, బి.రామకోటేశ్వర నాయక్, తోక నరసింహారావు, ఎం.పురుషోత్తం, బి.శంకర్‌నాయక్, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఎస్టీయు ధర్నాను విజయవంతం చేయండి'




గుంటూరు విద్య, ఆగస్టు 9, ప్రభాతవార్త : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్టీయు కార్యాలయం ఎదుట నేటి ఉదయం 10గంటలకు నిర్వహించనున్న నిరసన ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు,ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు పిలుపునిచ్చారు.మంగళవారం కంకరగుంటలోని ఎస్టీయు భవన్ నందు జరిగిన సన్నాహ సమావేశంలో అధ్యక్షులు మోహనరావు మాట్లాడుతూ జెడ్పిపిఎఫ్,జిఐఎస్,ఏపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్లు ఇతర చెల్లింపులు వెంటనే చెల్లించాలని,3,4,5తరగతుల విలీనాన్ని విరమించు కోవాలని,ఉత్తర్వులు జీవో నెంబర్ 117,128లను రద్దుచేయాలని,తదితర డిమాండ్ల సాధన కొరకు గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వరరావు,గుంటూరు ఏరియా కార్యదర్శి కొరివి అనిల్‌కుమార్, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానదివ్యకు రూ.31వేలు అందజేత

గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 9, ప్రభాతవార్త : టర్కీదేశంలోని ఇస్తాంబుల్‌లో ఈనెల 30వ తేది నుంచి జరిగే ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారతదేశం తరుపున పాల్గొంటున్న గుంటూరు




జిల్లాలోని మంగళగిరికి చెందిన నాగం జ్ఞానదివ్యకు నాగం ఫ్యామిలీ సభ్యులు సతీష్,పూర్ణచంద్రరావులు రూ.31వేలు అందజేశారు.అంతరాష్ట్రీయ పోటీల్లో పతకాలు సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో శాప్ ఎస్ఓ వెంకటేశ్వరరాదు,డాక్టర్ ఎం.శివకుమార్ జిల్లా పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి గుమ్మడి పుల్లేశ్వరరావు,కోచ్‌లు ఖమురుద్దీన్,జి.సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 9, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ వేణుగోపాలనగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నర రమాదేవిని,ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న హైమారావులను గుంటూరు మండల విద్యాశాఖాధికారి నివేదిక మేరకు జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం సస్పెండ్ చేశారు.ఆ పాఠశాలలో 9వ తరగతి చదువుతున విద్యార్థి ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో మండల విద్యాశాఖాధికారి విచారణ జరిపి నివేదిక ఇచ్చిన అంశంలో అధికారులు ఆ ఇద్దరు

## సౌత్ జోన్ జాతీయ అథ్లెటిక్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్, ఆగష్టు 9, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఏపి అథ్లెటిక్స్ సంఘం సహకారంతో సెప్టెంబర్ 9నుంచి 11వ తేది వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సింథటిక్ ట్రాక్‌లో 33వ సౌత్‌జోన్ జాతీయ అథ్లెటిక్ పోటీలు జరుగుతాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణా ,గోవా,తమిళనాడు, కేరళ,కర్నాటక,పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి దాదాపు 1200మంది అథ్లెట్స్ ,300మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.గతంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం తరుపున ఎన్నో జాతీయ పోటీలు 1989,2007,2010,2013లలో గుంటూరులో అత్యంత ఘనంగా నిర్వహించి జాతీయస్థాయిలో గుంటూరు జిల్లాకి అథ్లెటిక్స్‌కి ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచిని ఘనత దక్కించుకుంది.ఏఎఫ్ఐ తిరిగి గుంటూరుకు ఈ పోటీలను నిర్వహించే బాధ్యత ఇవ్వడంతో ఈ పోటీలను అత్యంత ఘనంగా,విజయవంతం చేయడానికి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా,మరియు జిల్లా ప్రజలు,అధికారులు,రాజకీయ నాయకులు ఈ జాతీయ పోటీలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరుకుంటున్నట్లు కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.

## విద్యుత్ పరిరక్షణ(సవరణ) బిల్లు గేమ్ ఛేంజర్‌గా నిలువనుంది

గుంటూరు అర్బన్, ఆగష్టు 9, ప్రభాతవార్త : విద్యుత్ పరిరక్షణ (సవరణ) బిల్లు గేమ్ ఛేంజర్‌గా నిలువనుందని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ లోక్‌సభలో పేర్కొన్నారు.ఇది పర్యావరణ పరిరక్షణ పరంగా ఓ అద్భుత విజయంగా విద్యుత్ పరిరక్షణ బిల్లు 2022ను పేర్కొనవచ్చని టిడిపి లోక్‌సభ ఎంపి జయదేవ్ గల్లా అభిప్రాయపడ్డారు.ఇంధన పరిశ్రమలో ప్రముఖునిగా పునరుత్పాదక విద్యుత్ వనరులను వినియోగించాల్సిందిగా ప్రచారం చేసే గల్లా,ఈ బిల్లు ద్వారా శిలాజ ఇంధనాలను వినియోగించి ఉత్పత్తి చేసిన విద్యుత్ వినియోగం తగ్గుతుందని తద్వారా కార్బన్ ఉద్గారాలు కూడా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు.ఇదే సమయంలో రవాణా,తయారీ పరిశ్రమల కోసం పునరుత్పాదక విద్యుత్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు వీలైనంతగా మద్దతు



గుంటూరు ఎంపి గల్లా జయదేవ్

నందించాల్సి ఉందన్నారు.ఆగస్టు 8వ తేదిన ఈ బిల్లును లోక్‌సభ ఆమోదం లభించిందన్నారు. ప్రధానమంత్రి యొక్క పంచామృత్‌లు అయినటువంటి 1) శిలాజేతర ఇంధనాల నుంచి 50శాతంకు పైగా విద్యుత్ ఉత్పత్తి చేయడం, 2) ఒక బిలియన్ టన్నుల వరకు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, 3) 500గిగా వాట్ల సామర్థ్యంతో శిలాజేతర ఇందన సామర్థ్య ప్లాంట్‌ల ఏర్పాటు, 4) 2070 నాటికి నెట్ జీరో కార్బన్ ఉద్గారాలను చేరుకోవడం 5) ఉద్గారాలను తగ్గించడంకు చట్టసభ ఆమోదించింది.విద్యుత్ పరిరక్షణ బిల్లు 2022సరైన దిశలోనే ఉన్నప్పటికీ,పెట్టుబడిదారుల విశ్వాసం పెంపొందించేలా సుదీర్ఘ లక్ష్యంతో విధానాలను రూపొందించడం అత్యంత కీలకమని గల్లా అభిప్రాయపడ్డారు.ఈవీ వాహన వినియోగదారులకు ప్రోత్సాహకాలను అందించడాన్ని ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోవాలని చెప్పిన ఆయన కనీసం ఒక్కసారి అయినా ప్రైవేట్ వాహనాలలో బ్యాటరీల మార్పిడి,వాణిజ్య వాహనాలలో రెండుసార్లు బ్యాటరీ మార్పిడిలపై రాయితీలను అందించే దిశగా ఆలోచన చేయాలి ఎందుకంటే ఈవీ ఖర్చులో దాదాపు 40శాతం బ్యాటరీలదే వాటగా ఉంటుంది.నెట్ జీరో దిశగా మనం ముందుకు వెళ్తున్నప్పుడు సౌర,పవన విద్యుత్ లతోపాటు బయో,హైడ్రోజన్,న్యూక్లియర్ విద్యుత్‌లను సైతం సమతూకంటో వినియోగించేలా హైబ్రిడ్ నమూనా రూపొందించాలన్నారు.పునరుత్పాదక విద్యుత్ సామాగ్రిపై జిఎస్టీ ప్రస్తుతం ఉన్న 12శాతం జిఎస్టీని 5శాతానికి తగ్గించాల్సిందిగా తాను ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు దేశంలో అతిపెద్ద బ్యాటరీ తయారీ సంస్థల్లో ఒకటైన అమరరాజా బ్యాటరీస్ కో-ఫౌండర్,చైర్మన్ అయిన గల్లా జయదేవ్ తెలిపారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం

గుంటూరు అర్బన్, ఆగష్టు 9, ప్రభాతవార్త : మొహర్రం పండుగ త్యాగానికి ప్రతీక అని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.మంగళవారం స్థానిక గుజ్జనగుండ్లలో ముస్లీం సోదరులు నిర్వహించిన మొహర్రం వేడుకల్లో డాక్టర్ నిమ్మల పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మానవసేవ, త్యాగం వంటి మహోత్తర సందేశాలను మొహర్రం గుర్తుచేస్తుందన్నారు.మొహర్రం స్ఫూర్తిగా మానవులంతా మానవతావాదానికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు.వైసీపీ ప్రభుత్వం ముస్లీం సంక్షేమాన్ని విస్మరించి వారిని మోసగిస్తుందన్నారు.మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి దుల్హన్ పథకాన్ని రద్దురేసి పేదల జీవితాలతో ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.రంజాన్ తోఫా,ముస్లీం మైనార్టీల విదేశీ ఉన్నత విద్య,మైనార్టీ రుణాలు,ఇమామ్ మౌజన్లకు,మసీదు మరమ్మత్తులకు ఆర్థిక సాయం కల్పించడంలో మొండిచేయి చూపిందని శేషయ్య దుయ్యబట్టారు.అభివృద్ధిలో సంక్షేమంలలో రాష్ట్రంలో ముస్లీంలు వెనకబడ్డారని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ముస్లీంలపై జరుగుతున్న దాడులు,అరాచకాలు గురించి పట్టని జగన్‌రెడ్డి సిగ్గుతో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.గత తెదేపా ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ముస్లీంల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారు.వైకాపా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు.మస్తాన్‌వలి,అరబ్ ముస్తఫా,అబ్బాస్,ఖాదర్ బుడే,మస్తాన్‌వలీ గాలిసైదా,హఫీజ్ ఉమర్ బేగ్,మాదాల రత్నగిరి బాబు,ఖాసీం,షాను,39వ డివిజన్ తెదేపా అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య,మాజీ అధ్యక్షులు వల్లంశెట్టి వీరయ్య,39వ డివిజన్ ఇన్‌చార్జి రుస్తుం బాబు,42వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం (ప్రసాద్) తదితరులు పాల్గొన్నారు.

## 'సస్యరక్షణతోనే అధిక దిగుబడి'

గుంటూరు విద్య, ఆగస్టు 9, ప్రభాతవార్త : సస్యరక్షణ పద్దతులతోనే రైతులు అధిక దిగుబడిని సాధించగలుగుతారని యుపిఎల్ సంస్థ హెడ్ ప్రతాప్ రణకంబ్ అన్నారు.కాకానిరోడ్డులోని ఎస్.కన్వెన్షన్ హాల్లో జరిగిన రైతుల అవగాహన సదస్సులో ప్రతాప్‌రణకంబ్ మాట్లాడారు.పంటపై ఆశించే రసంపీల్చే పురుగులను అపాచి అనే క్రిమిసంహారిణి అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా అపాచిని సంస్థ ప్రతినిధులు రైతుల సమక్షంలో ఆవిష్కరించారు.వివిధ పంటలను ఆశించే అన్ని రకాల రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి రైతులకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు.పచ్చదోమ,పేనుబంక,తెల్లదోమ,తామర పురుగులపై ప్రభావవంతమైన దీర్ఘకాలిక నియంత్రణను కలిగిస్తూ ఆరోగ్యవంతమైన పంటను అధిక దిగుబడిని అందిస్తుందని ఆ మేరకు పరిశోధనలో తేలిందన్నారు.కార్యక్రమంలో కంపెనీ జెడ్ఎస్ఎం లక్ష్మన్న,జెడ్ఎంఎం హరికృష్ణా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కమిటీ చర్చి ప్రతిష్టను పెంచాలి : ఎమ్మెల్సీ 'డొక్కా'

గుంటూరు విద్య, ఆగస్టు 9, ప్రభాతవార్త : ఈస్ట్ ప్యారిష్ చర్చి ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ సూచించారు.స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని ఈస్ట్ ప్యారిస్ చర్చిని నూతన ప్రత్యేక కమిటి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య



వరప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో దాసరి జాన్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్సీ డొక్కా ప్రత్యేకంగా అభినందించారు.ఎలాంటి వివాదాలకు తావులేకుండా విశ్వాసుల నమ్మకాన్ని మరింత పెంచేలా కృషిచేయాలని నూతన పాలకవర్గానికి డొక్కా సూచించారు.కార్యక్రమంలో శ్యామ్ కరుణానిధి,రవికుమార్,కంచర్ల కిషోర్,బోరుగడ్డ ఆనందరావు ,నరేష్,రత్నరాజు,పాస్టర్లు జాషువా, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో అక్రమ రేషన్ దందా: 2 టన్నుల బియ్యం పట్టివేత

తెనాలి, ఆగస్టు 9, ప్రభాతవార్త: స్థానిక అమరావతి కాలనీలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో 2 టన్నుల రేషన్ బియ్యంను త్రీటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. గొంది అశోక్ అనేవ్యక్తి రేషన్ బియ్యంను పట్టణ , పరిసర గ్రామాల నుంచి సేకరించి అక్రమంగా స్టాక్ చేసి తరలిస్తున్న నేపథ్యంలో రాబడిన సమాచారం మేరకు త్రీటౌన్ పోలీసులు మంగళవారం ఆకస్మికంగా దాడిచేసి రూ.లక్ష విలువైన బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు.



## 'ప్రతిఇంటా జాతీయ జెండా రెపరెప లాడాలి'

గుంటూరు కల్చరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త : ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నిర్వహించబడనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులందరూ తమ




ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని అవగాహన సంస్థ సమావేశం పిలుపునిచ్చింది .మంగళవారం సంస్థ కార్యాలయంలో సభ్యులు జాతీయజెండాల పంపిణీని విశ్రాంత ఆర్టీసి అధికారి విఎస్ఎన్ మల్లేశ్వరరావు ప్రారంభించారు. చేశారు.గాయకులు మురళీకృష్ణ మాట్లాడుతూ అవగాహన సంస్థ మొదటి నుంచి దేశభక్తియుత కార్యక్రమాల్లో ముందుంటుందని సంస్థ సభ్యులందరూ గుంటూరు నగరంలో అన్ని చోట్లా జెండాలు రెపరెప లాడేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా 26మంది సంస్థ సభ్యులకు జెండాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో రచయిత జమదగ్ని, అధ్యాపకులు సుబ్బారెడ్డి, ప్రసాద్,నారపరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# దుష్ప్రచారం మానుకోవాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** తన మంచితనాన్ని, తనకు ప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేని తన పార్టీకి చెందిన నాయకులే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాను పార్టీలకు, వర్గాలకు, మతాలకు, కులాలకు అతీతంగా పనిచేస్తుంటే ఓర్చుకోలేక బురదచల్లే విధంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. తనతో వారికి అవసరమైన పనులు చేయించుకొని, లబ్ధిపొంది ప్రస్తుతం దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను ఎన్నికల్లో గెలిచాక ఇరువురు నాయకులను నమ్మి వారికి




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

రోడ్లు, కాలువలు తదితర పనులకు సంబంధించిన కాంట్రాక్టులను అప్పగించానన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా 14మందిపై పెట్టిన రౌడీషీట్లను ఒక్కపైసా ఖర్చులేకుండా తీసేయించానన్నారు. అదే రౌడీషీట్ తీసేయాలంటే సుమారు రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఖర్చవుతుందని, ఆలాంటిది తాను ఒక్కపైసా ఖర్చులేకుండా తీసేయించడం జరిగిందన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలువ వచ్చని చెప్పడంతో ప్రజలు వారికి అవసరమైన పనులకు సంబంధించి నేరుగా తనను కలిసి పనులు చేయించుకొంటున్నారన్నారు. ఈ విధానం కొంత మంది నాయకులకు నచ్చడం లేదన్నారు. నేరుగా ఎమ్మెల్యే పనిచేస్తే మన దగ్గరికి ఎవరు వస్తారు..? మనం ప్రజల్లో చులకన అవుతాం అనే దురుద్దేశంతోనే కొంతమంది నాయకులు పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ప్రజలంతా తనపై నమ్మకంతో ఉన్నారని, ప్రజల మన్ననలను తనకు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం, న్యాయంగా, నీతివంతంగా ఉంటున్నానన్నారు. తాను న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఉండడం వల్లే ఈ నియోజకవర్గ ప్రజలు గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలిసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని కోరారు. కార్యక్రమంలో దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, నన్నపనేని సాంబశివరావు తదితరులున్నారు.

# ఘనంగా క్విట్ మోడి-సేవ్ ఇండియా

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పాలించిన ప్రధానమంత్రులు దేశ సౌభాగ్యం, ప్రగతికోసం పరిశ్రమలు స్థాపించారని, ఒక్క నరేంద్ర మోడి మాత్రం అందుకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని, దీన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐటియుసి నాయకుడు ఆరేటి రామారావు అన్నారు. క్విట్ మోడీ-సేవ్ ఇండియా నినాదంతో కేంద్ర కార్మిక సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఐలాండ్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఆరేటి మాట్లాడుతూ నరేంద్రమోడి తీసుకొన్న అనాలోచిత నిర్ణయాలతో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు. మోడి ఒక్క పరిశ్రమను కూడా స్థాపించకపోగా గత ప్రధానమంత్రులు స్థాపించిన అనేక పరిశ్రమలను ప్రవేట్ పరం చేశారన్నారు. ఎల్ఐసి లాభాల్లో ఉన్నప్పటికీ అలాంటి పరిశ్రమలను కూడా ప్రవేట్ పరం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎయిర్ ఇండియా, రైల్వేలు, పోర్టులు అనేక పరిశ్రమలు అమ్మివేశారన్నారు. సెంట్రింగ్ యూనియన్ నాయకులు జి.ఏడుకొండలు మాట్లాడుతూ 1996సంవత్సరంలో పార్లమెంట్‌లో చట్టం చేయబడి అనేక రాష్ట్రాలలో అమలు చేయబడుతున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కూడా ఎత్తివేయాలని జగన్మోహనరెడ్డి ప్రయత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో విజయరాజు, మోహన్, అశోక్‌బాబు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకగా టిడ్కో ఇళ్ళు అందిస్తాం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** టిడ్కో గృహాల లబ్దిదారులకు దసరా పండుగ లోపు దసరా కానుకగా ఇళ్ళను స్వాధీనం చేస్తామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం టిడ్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. టిడ్కో



టిడ్కో అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

ఇళ్ళు లబ్దిదారులకు త్వరగా ఇవ్వాల్సి ఉందని, అక్కడ చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని కోరారు. స్ట్రీట్ లైట్లు, త్రాగునీరు, ఇళ్ళల్లో ఏర్పాటు చేయాల్సిన పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. టిడ్కో అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే తెనాలి, చిలకలూరిపేట పట్టణాల్లో నిర్మాణం చేసిన గృహాలకు సంబంధించిన పనులన్నీ పూర్తి చేశామని, ఇక్కడ కూడా వచ్చే నెలలోపు పూర్తి చేసి మునిసిపల్ అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. టిడ్కో గృహాల సముదాయానికి ప్రస్తుతం వెళ్ళే రోడ్డు చుట్టూ తిరిగి రావాల్సి ఉండడం, ఇరుకుగా ఉంటుందన్నారు. అందుకు ప్రత్నామ్యాయంగా సముదాయానికి నేరుగా పొలాల్లో నుంచి రోడ్డు నిర్మాణం చేపడితే ఇంటూరు రోడ్డులో కలుస్తుందన్నారు. ఆలోచన చేస్తామని అధికారులు ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ వున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:**

మాజీ ఎమ్మెల్యే డాక్టర తిరువాయిపాటి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూత్‌రాణి మాట్లాడుతూ డాక్టర్ వెంకయ్య ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు బీజం వేశారన్నారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం ఉండడంతో ప్రజలందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారన్నారు. డాక్టర్ వెంకయ్య నేటి తరం ఎమ్మెల్యేకు ఆదర్శంగా నిలిచారన్నారు. తొలుత వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ జానకీదేవి, బొద్దులూరి రంగారావు, చల్లాపల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేయొద్దు

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ ఏజన్సీలకు ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక ఐసియుటి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంట సామాగ్రి, రూ.5వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో వున్న వేతనాలను చెల్లించాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ తదితరులు

రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం లక్ష్యాన్ని నీరుకార్చే విధంగా ఆలోచన చేస్తుందన్నారు. అక్షయపాత్ర, ఇస్కాన్ సంస్థల వారు ఇచ్చే భోజనాన్ని పిల్లలు తినలేక చెత్తకుండీలలో వేస్తున్నారన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం అంటే ప్రభుత్వ పాఠశాలలను నీరుకార్చడమేనన్నారు. జగనన్న గోరుముద్ద అని గొప్పగా చెప్పుకునే జగన్ ప్రభుత్వం గోరుముద్ద తయారీకి అవసరమైన సరుకులు ఇవ్వలేకపోతే ఏ విధంగా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షురాలుగా లక్ష్మి, కార్యదర్శిగా శాంతి, కోశాధికారిగా రాజేశ్వరి, సహాయ కార్యదర్శిగా ఇంద్ల సుజ్ఞానం, సహాయ కార్యదర్శిగా చాట్ల లక్ష్మిలను ఎన్నుకొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఆటోనగర్ సాధించి తీరుతాం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** ది ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆటోనగర్ కార్మికుల నాలుగు దశాబ్దాల చిరకాల వాంఛను త్వరలో నెరవేరుస్తానని, తనకు పూర్తి విశ్వాసం ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక జీబీసి రోడ్డులో మంగళవారం ఆటోనగర్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ఆటోనగర్ ఆలస్యం కావడానికి ఇక్కడ వున్న కొంత మంది నాయకుల పనేనన్నారు. అయినప్పటికీ ఆటోనగర్‌ను సాధించి తీరుతామన్నారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలైన ఆటోనగర్, రోడ్డు విస్తరణ, చేబ్రోలు బ్రిడ్జిపై నూతన వంతెన నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ నిర్మాణానికి ప్రభుత్వ భూములు లేకపోవడమే కారణమన్నారు. శ్రీ భావనారాయణస్వామి దేవస్థానం భూములను కొనుగోలు చేసేందుకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు కుదరదని, దేవస్థానం భూములను కౌలుకు తీసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై తాను మూడు, నాలుగుసార్లు ముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగిందన్నారు. గతంలో టిడిపి పాలకులు ఎన్జీవో కాలనీకి, వైష్ణవి నగర్, డిఆర్కేకాలనీ, డీవీసి కాలనీలకు సుమారు 300ఎకరాలు అతితక్కువ ధరకు కొనుగోలు చేసి స్వామివారి పేర్లు పెట్టకుండా ఆ కాలనీలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లను పెట్టుకొన్నారన్నారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా చేశారన్నారు. అయితే ఆటో నగర్ నిర్మాణం చేయాలనే ఆలోచన ఆరకపోవడం శోచనీయమన్నారు. ఇప్పుడు తాను చేస్తునా ్ననని అక్కసుతో దేవాలయం ట్రస్టీతో మోకాలు అడ్డడంతో కొంత ఆలస్యం అవుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటోనగర్ అనేది తప్పకుండా ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడిగా షేక్ మహ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడిగా యం.డి.జఫ్రుల్లా, కార్యదర్శి సయ్యద్ దాదా హయ్యద్, జాయింట్ కార్యదర్శి షేక్ మహబూబ్ సుబాని, కోశాధికారిగా బి.మదన్ మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.వీరితో ఎమ్మెల్యే కిలారి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహామండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, నన్నపనేని సాంబశివరావు, అంజుమన్‌కమిటి అధ్యక్షుడు మహామూద్(మామ), లోటస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ చల్లాపల్లి విజయకుమార్, పాల్గొన్నారు.



ఆటోనగర్ నూతన కమిటి అసోసియేషన్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

# మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీ నిధి తోడ్పాటు

**నిజాంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్త్రీ నిధి ఎంతో ఉపయోగపడుతుందని స్త్రీ నిధి ఎజిఎం పి చెన్నకేశవులు అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్త్రీ నిధి నుంచి తీసుకునే ప్రతి పైసా వారు ఆర్థికంగా ఎదిగేందుకు వినియోగించాలని కోరారు. తీసుకున్న రుణాలను సకాలంలో సక్రమంగా చెల్లించాలని సూచించారు. పుస్తక మగవారితో సమానంగా సంపాదించాలని, నెలకు రూ.10వేలుకు తగ్గకుండా ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. కిచెన్ గార్డెన్ పెంచుకునేందుకు విత్తనాలను సరఫరా చేస్తున్నామన్నారు. విఓలకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏరియా కో ఆర్డినేటర్ రమాదేవి, ఎపిఎం కృపాసాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పరిశా శ్రీలక్ష్మి, మండల సమాఖ్య ఆఫీస్ బేరర్స్, సిసిలు, యానిమేటర్లు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న మండల సమాఖ్య ప్రతినిధులు

# 15 లీటర్ల నాటుసారా స్వాధీనం

**నిజాంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నాటుసారా కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని ఎస్ఇబి నగరం శాఖ సిఐ దేవర శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో మండలంలోని దిండి శివారు అదవలలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదవలలో ఎస్ సాంబశివరావు ఇంటి ఆవరణలో 15 లీటర్ల నాటుసారా లభించిందన్నారు. నాటుసారాను స్వాధీనం చేసుకుని, సాంబశివరావును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# టిడిపి మహిళా విభాగ కమిటి అధ్యక్షురాలిగా వీరమ్మ

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు మండల మహిళ విభాగ అనుబంధ కమిటీని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అధ్యక్షురాలుగా దుగ్గెంపూడి బాలశ్రీ వెంకట వీరమ్మ, ఉపాధ్యక్షురాలిగా ఏటుకూరి మేరీరోజ్, ప్రధానకార్యదర్శిగా సూర్యదేవర భాగ్యలక్ష్మి, కోశాధికారిగా టంకశాల హిమబిందు, కార్యనిర్వహణ కార్యదర్శులుగా వరుసగా కొండేపి నాగలక్ష్మిశ్రావణి, పాలడుగు చుక్కమ్మ, ధరావత్ సంధ్యారాణి, కార్యదర్శులుగా వరుసగా తాటిబోయిన నాంచారమ్మ, బొద్దులూరి భవాని, మాకా సిరిలక్ష్మిలను నియమించారు.

# తెదేపాని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**కొల్లిపర,అగస్టు 9 ప్రభాతవార్త:** గ్రామ స్థాయి నుండి టీడీపీ ని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలుగు రైతు రాష్ట్ర అదికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర టిడిపి కారా ్యలయంలో మండల పార్టీ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గ్రామస్థాయి సమావేశం నిర్వహించాలన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎంతో కృషి చేస్తుందన్నారు.టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు చెప్పిన మాటలకు అధికారం వచ్చాక తీసుకున్న నిర్ణయాలకు పొంతన లేదన్నారు.కొల్లిపరలో సభ్యుత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు.సమావేశంలో టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు జంగా శ్రీనివాసరెడ్డి,జిల్లా టీడీపీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,జొన్నల నాగిరెడ్డి,వుయ్యూరు వెంకటరెడ్డి,కొల్లి కోటిరెడ్డి,కోటా మార్కండేయులు,ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,బొంతు చంద్రిక,గుడిబండి శివ శంకరరెడ్డి,షేక్ రఫీ,ఆరే శేఖర్,దర్శి జీవరత్నం,నక్కా సంసోను,షేక్ హసాన్,వల్లభాపురపు బసవయ్య,హాఫీజుల్లా,పటాన్ ఫిరోజ్,చిమటా హర్షవర్ధన్,కేశన పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు రైతు రాష్ట్ర అదికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి

# ఘనంగా మొహరం వేడుకలు

**కొల్లిపర,అగస్టు 9 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో ముస్లిం సోదరులు మొహరం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.మున్నంగి,కొల్లిపర,తూములూరు,దావులూరు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు అనేక సంప్రదాయాలను అనుచరించి పండుగగా జరుపుకున్నారు.పిడపర్రులో ముస్లిం సోదరులు ట్రాక్టర్‌పై మెహరం పీర్లను ఊరేగింపు నిర్వహించారు,మహ్మద్ ప్రవక్త అధర్మాన్ని అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని మత పెద్దలు భోదించారు.కార్యక్రమంలో షేక్ రఫీ,జాన్‌పీరా,షేక్ గౌస్,షేక్ పర్వేజ్ ,షేక్ సుబానీ తదితరులు పాల్గొన్నారు.

# 'మాగులూరి ఫౌండేషన్‌చే గర్భిణీలకు పౌష్టికాహారం'

**పెదకూరపాడు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందిస్తారు. మంగళవారం మొహరం పర్వదినం సందర్భంగా వెజిటేబుల్ బిర్యానీ, గుడ్డు, బత్తాయి పండుతో 70 మంది గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు. మాజీ ఎంపిటిసి షేక్.ముంతాజ్ చేతుల మీదుగా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాగులూరు ఫౌండేషన్ ఏర్పడి మూడవ సంవత్సరం అవుతున్నప్పటికీ ఎన్నో సహాయాలు, ఎందరికో అవసరాలను తీర్చడంతో పాటు వేల మందికి భోజనాలు పెట్టి వందల మందికి కంటి చూపు నిమిత్తం మందులు, కళ్ళజోళ్ళు అందించి ఎందరో గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు అందిస్తుందన్నారు. బాల వికాస కేంద్రాలు ఏర్పాటు చేసి సమాజసేవలో ముందున్న ఫౌండేషన్ మాగులూరు ఫౌండేషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ప్రసాద్, ప్రతినిధులు కిరణ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

**పొన్నూరు, ఆగస్టు 9,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక అయిన హజరత్ మొహ్మద్(స)వారి మనుమలు హజరత్ ఇమమే హసన్ హజరత్ ఇమామే హుస్సేన్ వారి త్యాగాలను స్మరిస్తూ ఆరి జా ్రపకార్థం జరుగుతున్న మొహరం వేడుకలు మంగళవారం ముగిసాయి, చివరి రోజు షామదత్‌నాడు పురస్కరించు కొని పీర్లను పట్టణంలోని ఆఘర్ ఖాన పీర్ల చావిడి నుంచి బయలుదేరి పాత పొన్నూరు పాలకేంద్రం వద్ద గల కార్బల వద్దకు చేరి ఫతేహ ఖాని జరిగించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మొల్లా మొజావర్ల కమిటి అధ్యక్షుడు మొల్లా కరీమ్, మొల్లా సంధాని, ఖలీల్‌బాషా, అర్షద్, ఇమ్రాన్, జలీల్, బాజి, ఖాజా, అఫ్రిది, బాజి ఉస్మాన్, మత గురువు మొహ్మద్ బిలాల్ రాజా తదితరులు ఏర్పాట్లు చేశారు.



# విద్యుత్ షాక్‌తో విద్యార్థిని మృతి

**తెనాలి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండలంలోని కైతేపల్లిలో విద్యుత్ షాక్‌తో విద్యార్థిని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని కైతేపల్లిలో 10వ తరగతి చదువుతున్న శ్రీవర్ధిని(14) విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనా ్నరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం రేపల్లె ప్రభుత్వవైద్యశాలకు తరలించామన్నారు.

# 14వ వార్డులో ఇంటింటికి మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొనా ్నరు. పట్టణ 14వ వార్డులో మంగళవారం ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

# ఘనంగా సూపర్ స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**తెనాలి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఆంధ్రా హాస్పటల్ విజయవాడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో పెద్దఎత్తున గ్రామస్థులు మహిళలు చిన్నారులు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోగులకు అవసరమైన మందులను అందించారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ ఢీకొని మహిళ మృతి

**తెనాలి, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

ఆర్‌టిసి బస్ ఢీ కొని రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన నందివెలుగు వంతెన సమీపంలో చోటు చేసుకుంది. తాలూకా ఎస్ఐ జి ఏడుకొండల కథనం మేరకు దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన ఎం లక్ష్మి పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. మంగళవారం భర్త నాగులుతోపాటు బంధవులతో కలిసి నలుగురు ద్విచక్రవాహనంపై గ్రామం నుంచి నందివెలుగు వెళుతుండగా మార్గమధ్యలో వెనుకనుంచి వస్తున్న నాన్‌స్టాప్ విజయవాడకు చెందిన ఆర్‌టిసి బస్ ఢీ కొట్టింది. ప్రమాదంలో లక్ష్మి మృతిచెందగా మిగిలిన ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను స్థానికుల సమాచారం మేరకు గుంటూరు జిల్లా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# త్యాగానికి ధర్మానికి ప్రతీక మొహరం

**రేపల్లె, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

త్యాగానికి ధర్మానికి ప్రతీక మొహరం పండుగ అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు మొహరం పండుగలు ఆనందంగా జరుపుకోవటం జరుగుతుందని, మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానంతో మొహరం సంవత్సరం ప్రారంభమౌతుందన్నారు. ముస్లింలకు మొహరం నుంచి ఇస్లామిక్ కాలెండర్ ప్రారంభం అవుతుందన్నారు.



# ఆదివాసి, గిరిజన హక్కులను పరిరక్షించాలి

**రేపల్లె, ఆగస్టు 9, ప్రభాతవార్త:** స్థానిక గాంధీనగర్లో ప్రపంచ ఆదివాసి హక్కుల దినం సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రేపల్లె నిరుపేద యానాదులతో ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం పోరాడమని పిలుపునిస్తూ మంగళవారం సమావేశం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రేపల్లె మండల శాఖ అద్యక్షుడు తలపల మల్లయ్య మాట్లాడుతూ ఆదివాసి బిడ్డల హక్కులను కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఏరియా నాయకులు టి శివనాగులు, మేకల ప్రసాద్, చెంబేటి గంగ, కందుకూరి కృష్ణయ్య, చలంచర్ల శివయ్య, పులి తిరుపతమ్మ, చేవూరు వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు

# ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**రేపల్లె, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కలి ్పంచాలని బిజెపి ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఆలూరి దానియేలు, కూచిపూడి రవీంద్రలు అన్నారు. స్థానిక తహాశీల్థార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ నాయకులు చేస్తున్న నిరాహారదీక్ష రె ండో రోజుకు చేరింది. శిభిరాన్ని మంగళవారం వారు ప్రారంభిం చారు. దీక్షలో బేతపూడి బాబు భాస్కర్ మాదిగ, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,అమర్, ప్రకాష్, రాఘవయ్యలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో దున్న రామకృష్ణ, బేతపూడి వెంకటేశ్వరరావు, కూచిపూడి ప్రసాదరావు, కూచిపూడి మోహన్‌రావు, నాగేశ్వరరావు,భిక్షాలు, నల్లూరి వెంకటేశ్వరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

**క్రోసూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ముస్లీం సోదరులు మొహర్రం వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా దొడ్లేరు, హస్నానాబాద్, ఊటుకూరు, గరికపాడు, నాగవరం గ్రామాల్లో పీర్ల చావిడి వద్ద పీర్లకు గత 11 రోజులుగా విశేష పూజలు నిర్వహించారు. దొడ్లేరులో జరిగిన మొహర్రం వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హాజరై పీర్లు పట్టుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా దొడ్లేరులోని చిన్న చావిడి వద్ద పీర్లను దర్శించుకొన్నారు. అనంతరం గత 11 రోజుల క్రితం మృతి చెందిన ముజావర్ కుటుంబాన్ని పరామర్శించారు. చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన దొడ్లేరులో తెలంగాణ, కృష్ణా, నెల్లూరు జిల్లాల నుండి భక్తులు భారీగా రావడం విశేషం.



పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

# అభివృద్ధికి కట్టుబడి ఉన్నా: ఎమ్మెల్యే 'నంబూరు'

**క్రోసూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో



లూథరన్ చర్చి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

సుమారు రూ.45 లక్షలతో నిర్మించిన సిపి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పీసపాడులోని ముస్లీం కాలనీ, ఎస్సి కాలనీల్లో జిపి ఫండ్స్, 15వ ఫైనాన్స్ నిధుల కింద వచ్చిన నిధులతో సిసి రోడ్లు వేసారు. అంతకు ముందు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న క్రీస్తు లూథరన్ దేవాలయానికి శంకు స్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో మూడేళ్ళలో ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. సియం. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం సియం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి సచివాలయ సిబ్బంది పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కంచేటి సాయిబాబు, జమీలా గఫూర్, గార్లపాటి దాసు, వేణుగోపాలరెడ్డి, వెలది అప్పారావు, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, అనుముల కోటిరెడ్డి, వేజండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే 'కొమ్మాలపాటి' అరెస్టు

**క్రోసూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** అమరావతి మండలం ఉంగుటూరు గ్రామంలో చెరువు వరద నీరు వివాదంలో ఆత్మహత్య చేసుకున్న రైతు నందకిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వెళ్తున్న సందర్భంగా క్రోసూరు మండల పోలీసులు ఆయన్ను అరెస్టు చేసారు. దీంతో తెదేపా నాయకులు, కార్యకర్తలు క్రోసూరు మేయిన్ రోడ్డు సెంటర్‌లో



పోలీస్ స్టేషన్‌లో కొమ్మాలపాటి శ్రీధర్

రాస్తారోకో నిర్వహించారు. మా నాయకుడిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నినాదాలు చేసారు. వైసీపీ డాం డాం, పోలీసులు డాం డాం అంటూ రాస్తారోకో చేసారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ రైతు కుటుంబాన్ని పరామర్శించడం తప్పా? అని ప్రశ్నించారు. వైసీపీ ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని త్వరలోనే ప్రజలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో తెదేపా నాయకులు గుడిపాడు బాష, ఏపూరి నాగేశ్వరరావు, కాంద్రు కాశయ్య, దుద్దుల యోహాను, తోకా వెంకట్రావు, నలజాల సదాశివరావు, వెన్నా సాంబశివారెడ్డి, నరసింహారావు తదితరులు నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ బైక్ ర్యాలీ ని విజయవంతం చేయాలి

**సత్తెనపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పట్టణంలో ఈ నెల 13న బిజెపి ఆధ్వర్యంలో జరగబోయే "యువ సంఘర్షణ" బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రవిశంకర్ మంగళవారం కోరారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడువాయి రాములు భవన్ లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 2 నుండి బిజెపి రాష్ట్ర యువ మోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతను రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను ఎండకడుతూ "యువ సంఘర్షణ" యాత్ర అనే పేరుతో బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. దానిలో భాగంగా ఈ నెల 12వ తేదీ రాత్రికి ఆ టీం సత్తెనపల్లి పట్టణానికి చేరుకొని, రాత్రికి సరస్వతీ శిశుమందిర్‌లో బస చేసి, 13 ఉదయాన్నే నియోజకవర్గ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం పట్టణంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కట్టా శంకరరావు, గంటా విజయభాస్కరరెడ్డి, గడ్డం శివ శంకరరావు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, చలువాది హరికుమార్, మందపాటి శ్రీనివాసరావు, ఎద్దులదొడ్డి రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రవిశంకర్

# క్రికెట్ కిట్ అందజేత

**సత్తెనపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్, సత్తెనపల్లి రూరల్ మండలం వైకాపా కన్వీనర్, యువ నాయకులు రాయపాటి పురుషోత్తమరావు (ఆగస్టు 10న ) పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో భాగ్యనగర్ కాలనీలో క్రికెట్ క్రీడాకారునికి కిట్‌ను మంగళవారం అందజేశారు. నరసరావుపేట పార్లమెంట్ యూత్ కార్యదర్శి చిలక జయపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంగాల సంపత్‌కుమార్, అబ్బూరి వీరాంజనేయులు, కంచేటి శివ, కోటి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తకు యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తెలుగుదేశంపార్టీ క్రియాశీలక కార్యకర్తకు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణానికి చెందిన క్రియాశీలక కార్యకర్త షేక్.రహమతుల్లా కు ఇటీవల ప్రమాదంలో కాలు విరిగింది. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ బాధితున్ని పరామర్శించి, అతనికి సంబంధించిన వైద్య రిపోర్టులను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. కొంతమేర ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని చెప్పు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శివరామ్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# నీటిని సద్వినియోగం చేయడం మనందరి బాధ్యత

**సత్తెనపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

రోటరీక్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో కంకణాలపల్లి పంచాయితీ పరిధిలో ఇన్నర్ వీల్ క్లబ్ నరసరావుపేట, టిఎస్ శశికళ రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సహకారంతో రెండు బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ళ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా కాలనీవాసులు అందరూ సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ మాట్లాడుతూ మంచినీటి కుళాయిల నిర్మాణానికి సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ టీవీ శైలజ, ధనలక్ష్మి, దాతలు వెంకట సత్యనారాయణ, ప్రవల్లిక సత్యం, సాతులూరి శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, గొడుగుల సుబ్బారావు, డి.వి.ఎస్.ఎన్.పున్నారావు, సుమిత్రకుమార్, పులిపాటి రమేష్, కంకణాలపల్లి గ్రామ సర్పంచ్ వన్నూరు, ఎంపిటిసి సభ్యురాలు నిత్య ప్రియదర్శిని, దర్మరాజు, రవిచంద్రన్, రోటరీక్లబ్ సభ్యులు చందోలు వెంకట మల్లికార్జునరావు, స్వామినాథన్, బాలసుబ్రహ్మణ్యం, సరికొండ రమాదేవి, మాతంగి సాంబశివరావు, వేముల వరప్రసాదరావు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసియుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఆదివాసియుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యేగోపిరెడ్డిలు అన్నారు. మంగళవారం ప్రపంచ ఆదివాసియుల దినోత్సవాన్ని స్థానిక టౌన్‌హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ వైకాపా 2014-2019 సంవత్సరాల్లో ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎస్.టి.ల సహకారం ఎంతో ఉందన్నారు. అదే విధంగా వారికి అవసరమైన అన్నిరకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తొలిసారిగా ఎస్.టి.వర్గానికి చెందిన పుష్పశ్రీవాణికి నేరుగా ఉప ముఖ్యమంత్రి పదవిని కేటాయించడం జరిగిందన్నారు. ఎస్.టి.కమీషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. గిరిజనులకు అవసరమైన మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారి కోసమే ప్రత్యేకంగా ఐదు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను నిర్మిస్తున్నామన్నారు. జెఎన్‌టియు కళాశాలను నిర్మిస్తున్నామన్నారు. వరికపూడిశాల ప్రాజెక్టును నిర్మించేందుకు అవసరమైన అన్ని కేంద్ర ప్రభుత్వ అనుమతులను తీసుకువస్తున్నామన్నారు. ఎస్.టి.కమీషన్‌ను ఏర్పాటు చేశామన్నారు.



ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నియోజకవర్గంలో మూడు ఏకలవ్య విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఎస్‌టిల బాషా, సంస్కృతి, ఆచారాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను చదివించుకోవాలన్నారు. నాడు - నేడు ప థకంతో ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అదే విధంగా చదువును పూర్తిగా ఉచితంగా అందించేందుకు అమ్మఒడితో పాటు స్కూల్ బ్యాగ్స్, షూస్, పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

ఎస్.టి.ల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి నెల 14వతేదీన నవోదయం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. కార్యక్రమంలో అధికారులు వరలక్ష్మితో పాటు ఎస్.టి.సంఘాల నాయకులు రమావత్ కృష్ణానాయక్, మరియమ్మ, కె.పందు నాయక్, డి.అంజీ నాయక్, బీమా నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వన్‌డే ఇంటర్ డిస్ట్రిక్ సెలక్షన్స్

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో వన్ డే ఇంటర్ డిస్ట్రిక్ సెలక్షన్స్ జరుగుతున్నట్లు జిల్లా కార్యదర్శి దాసరి రమేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. సీనియర్ బాలురు టి20, వన్‌డే పోటీల ఎంపికలు పిచుకలగుంట మైదానంలో గుంటూరులో ఈ నెల 14న నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు ఈ నెల 14 ఉదయం 8 గంటలకు మైదానంలో రిపోర్టు చేయాలన్నారు. క్రీడాకారులు సొంత కిట్‌బాక్సులతో హాజరు కావాలని కార్యదర్శి రమేష్‌కుమార్ సూచించారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా అధికార పార్టీ

**రొంపిచర్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా అధికార పార్టీ మారిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో మంగళవారం డాక్టర్ అరవింద్‌బాబు పర్యటించారు. గ్రామంలో మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల



కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు

శివప్రసాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందన్నారు. ప్రభుత్వం ధరలను పెంచి భారాలు మోపిందన్నారు. అధికారపార్టీ మంత్రులు, ఎం.పి.లు, ఎమ్మెల్యేలు ప్రజలు చీదరించుకునే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలపై భారాలు మోపితే చూస్తూ ఊరుకోబోమని, ఖచ్చితంగా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజలు తెలుగుదేశంపార్టీని గెలిపించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో 75 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 75 కిలో



పాదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

మీటర్ల పాదయాత్రను నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రొంపిచర్ల వరకు పాదయాత్ర చేశారు. లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు, అన్నవరం గ్రామాల మీదుగా రొంపిచర్ల వరకు పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ నాయకులు తమ ఆస్తులను, ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ఆధానీ, అంబాని వంటి వారికి దోచి పెడుతున్నారని ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యలమందారెడ్డి, రాధాకృష్ణ, రామచంద్రారెడ్డి, చంద్రపాల్, నాగేశ్వరరావు, వేదాద్రి, పి.రాజు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని కలిసిన జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ రాము

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని మంగళవారం ఆయన స్వగృహంలో జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ లాల్‌పురం రాము మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావును, పబ్బతి పూర్ణను మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, లాల్‌పురం రాములు పరామర్శించారు. కార్యక్రమంలో వారి వెంట పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, శివప్రసాద్, యన్నం రవీంద్రారెడ్డి, బ్రహ్మారెడ్డి, ఫరీద్ తదితరులు ఉన్నారు.



# వెయ్యి మీటర్ల జాతీయ పతాక ర్యాలీలో అందరూ భాగస్వాములు కావాలి

## : కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో బుధవారం నిర్వహించే వెయ్యి మీటర్ల జాతీయ పతాక ర్యాలీ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టౌన్‌హాల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి

ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో కార్యక్రమం స్థానిక పల్నాడురోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల వద్ద నుండి ప్రారంభమై సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియం వరకు కొనసాగుతుందన్నారు. వ్యాపార సంస్థలు, ఎన్‌సిసి, విశ్రాంత ఆర్మీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్, పాఠశాలలు, కళాశాలలు, రోటరీ, లయన్స్, వాసవి సంస్థలతో పాటు మహిళలు, యువత, విద్యార్థి వర్గాల నుండి పది వేల మందికి పైగా జాతీయ జెండా శోభాయాత్రలో పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా వంద అడుగుల జాతీయజెండా గుంటూరురోడ్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రత్యేక పైలాన్‌ను అక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ ఈ నెల 1వతేదీ నుండి 15వతేదీ వరకు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 14వతేదీన పైలాన్ వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

# పీర్ల చావిడిలో జనసేన ఇన్‌ఛార్జి జిలానీ ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

పట్టణంలోని పీర్ల చావిడిలో మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక



ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు

ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జిలానీ వెంట నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, రాముడు, ఖాజావలి, అహ్మద్, షబ్బీర్ పాల్గొన్నారు.

**కాపు సంక్షేమ సంఘం వేడుకలు...** కాపు సంక్షేమ సంఘం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ జిలానీ, రామకృష్ణ, జి.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ముస్లిం సోదరుల పర్వదినమైన మొహరం వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. పట్టణంలోని పీర్లచావిడి వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగలలో మొహరం పర్వదినం ఒకటని అన్నారు. పట్టణంతో పాటు గ్రామాలలోనూ ఈ పండుగను గొప్పగా జరుపుకుంటారని తెలిపారు. ఎన్నో శతాబ్దాల క్రితమే మానవహక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటం మొహరం పండుగ అని అన్నారు. ముస్లింలతో పాటు హిందువులు కూడా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముస్లిం జేఏసి నాయకులు ఎస్.కె.జిలానీమాలిక్, టిడిపి నాయకులు ఉన్నారు.



# ఘనంగా సూపర్ స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డు శ్రీనివాసనగర్‌లోని కట్టారాములు వృద్ధాశ్రమంలో టౌన్ వైడ్ సూపర్‌స్టార్ కృష్ణ - మహేష్‌బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఫారూఖ్‌బాబు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను



మహేష్‌బాబు జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారూఖ్‌బాబు మాట్లాడుతూ తమ అభిమాన నటుడు మహేష్‌బాబు 47వ జన్మదిన జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అభిమానులు పి.వెంకటరావు, నిమ్మిశెట్టి శంకర్, బి.కొండలరావు, బిస్మిల్లా, సుభాని, కొల్లిపర శ్రీనివాసరావు, బియ్యం కృష్ణ, పిల్లి శంకర్, జి.కోటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీను, కుక్కల పౌలు, బెల్లంకొండ మహేష్‌బాబు, మహ్మద్ ఫయాజ్, బెల్లంకొండ శంకర్ నారాయణ, జక్కిరెడ్డి శ్రీను, సెల్వరాజ్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ చట్టసవరణ బిల్లుపై ఎన్‌జిఓ సంస్థ హర్షం

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

విద్యుత్ చట్టసవరణ బిల్లు పార్లమెంట్‌లో కమిటీకి పంపడాన్ని స్వాగతిస్తున్నట్లు ఎన్‌జిఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా మంగళవారం తెలిపారు. కేంద్రమంత్రి విద్యుత్ చట్టసవరణ బిల్లును పార్లమెంట్ కమిటీకి పంపడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన చట్టసవరణలు అవసరమన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ చట్టసవరణ జరుగుతుందన్నారు. బిల్లుపై కొందరు అసత్య సమాచారాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. తమ ఎన్‌జిఓ సంస్థ తరపున పార్లమెంట్ కమిటీకి తమ సూచనలు తెలియజేస్తామని ఆర్.కె.దుర్గపద్మజా తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయులు సైదా మృతి ...పలువురు నివాళులు

**నరసరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** సీనియర్ పాత్రికేయులు షేక్.సైదా మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన పలు పత్రికలతో పాటు కమ్యూనిస్ట్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. ఆయన మృతిపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సైదా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన



సైదా భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకులు షేక్.ఖాదర్‌బాషా చేతుల మీదుగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ సైదా మృతిపట్ల విచారాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ వంతుగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రెస్‌క్లబ్ నాయకులు సైదా మృతికి నివాళులర్పించారు.

# భక్తి శ్రద్ధలతో మొహరం

**కారంపూడి, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా మొహరం పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. మండలంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో గత 9 రోజుల నుంచి పీర్ల





పీర్ల చావిడి వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న టీడిపి ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి, ఊరేగింపు నిర్వహిస్తున్న పీర్లు

చావిడిలలో పీర్లను పెట్టి గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. ముస్లిం ఒకరికి ఒకరు మొహరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి చెక్‌పోస్టు సెంటర్‌వద్దనున్న పీర్లచావిడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ముస్లింల సాంప్రదాయం ప్రకారం టోపి ధరించి మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. మొహరం పండుగను ఆనందంతో జరుపుకోవాలని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మొహరం సందర్భంగా ముస్లింలు పీర్లను మండలంలోని కారంపూడి, ఒప్పిచర్ల, వేపకంపల్లి, పేటసన్నిగండ్ల, పెద్దకొదమగుండ్ల గ్రామాలలో పీర్లచావిడి వద్ద నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం

**దుర్గి, ఆగస్టు 9, ప్రభాతవార్త :**

దుర్గి మండలంలో మొహర్రం పండుగను అత యంత భకి_్త శ్రద ్ధలతో ఘనంగా జరుపుకున్నారు.



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం పండుగను కులమతాలకతీతంగా పది రోజులుగా పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించి ఘనంగా జరుపుకున్నారు. ముగింపురోజు ఊరేగింపుగా వచ్చిన పీర్లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**దుర్గి, ఆగస్టు 9, ప్రభాతవార్త :**

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన దుర్గిలో మంగళవారం జరిగింది. దుర్గికి చెందిన తిరుమలశెట్టి సాగర్‌బాబు /35/ ఉదయం 4 గంటల ప్రాంతంలో ద్విచక్రవాహనంపై మాచర్లకు వెళ్తుండగా దుర్గి మోడల్ సూ ్కల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో సాగర్‌బాబు అక ్కడికక్కడే మృతి చెందాడు. మృతుని స్వగ్రామం దాచేపల్లి. ఆయన భార్య డాక్టర్ శ్వేత దుర్గిలో దంత వైద ్యశాలను నిర్వహిస్తూ కుటుంబం ఇక ్కడే నివాసముంటుంది. మృతునికి ఇద్దరు పిల్లలు. సంఘటనా స్థలాన్ని దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ సందర్శించి సంఘటన వివరాలను సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్లకు తరలించారు.



# పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో లేగదూడల అందాల పోటీలు

**చిలకలూరిపేట, ఆగస్టు9, ప్రభాతవార్త:** మేలుజాతి పశుపోషణ పశుపోషకులకు అధిక లాభదాయకం తెచ్చిపెడుతుందని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణఅధికారి డాక్టర్ యం శ్రీనివాసరావు తెలిపారు. పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బొప్పూడి గ్రామంలో లేగదూడల అందాలపోటీలు, ఒంగోలు జాతి పశుపోషణపై రైతులకు అవగాహన సదస్సు, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సభకు చిలకలూరిపేట ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లేగదూగల అందాల పోటీలలో ప్రథమ బహుమతి నందిగం కోటేశ్వరరావుకు చెందిన లేగదూడ గెలుచుకుంది. ద్వితియ బహుమతిని బొల్లు లక్ష్మయ్యకు



ప్రథమ బహుమతి గెలుచుకున్న లేగదూడ యజమానిని అభినందిస్తున్న ఎపియల్‌డిఎ సిఈఒ డాక్టర్ యం శ్రీనివాసరావు

చెందిన లేగదూడ, తృతియ బహుమతిని పసుపులేటి గుర్నాధంకు చెందిన లేగదూడలు గెలుచుకున్నాయి. వీరికి డాక్టర్ యం శ్రీనివాసరావు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిఎహెచ్ఒ డాక్టర్ కే కాంతారావు, యడ ్లపాడు అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ వై రాధాకృష్ణ, డాక్టర్ దీప్తి, డాక్టర్ పి రవీం ద్రబాబు, డాక్టర్ బి కబ్బిరెడ్డి, డాక్టర్ ఎడుకొండలు, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 'ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అధికారులు దృష్టి సారించాలి'

**చిలకలూరిపేట, ఆగస్టు9, ప్రభాతవార్త:** పట్టణంలో ప్లాస్టిక్ నిషేదంపై అదికారులు పూర్తిగా దృష్టి సారించాలని మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ జమాల్‌భాష మంగళవారం సూచించారు. ప్లాస్టిక్ నిషేదంపై తొలుత 10రోజులపాటు పట్టణంలో హడావుడి చేసిన అధికారులు ఆ తరువాత దానికి సరిగా పట్టించుకోకపోవడంతో యధావిధిగా ప్లాస్టిక్ క్యారిబ్యాగ్‌లను చిన్నచిన్న వ్యాపారస్తులు, తోపుడుబండ్లవారు వాడటం జరుగుతుందన్నారు. అంతేకాక మురుగుకాలువలలో ప్లాస్టిక్ కవర్లుపడి పూడిక పేరుకుపోయిందని ఆయన అన్నారు. పట్టణంలో తిరుగుతున్న పశువులు ముఖ్యంగా ఆవులు ప్లాస్టిక్ కవర్లు తిని అనారోగ్యానికి గురిఅవ్వటమే కాకుండా



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ ప్రతిపక్షనాయకుడు షేక్ జమాల్‌భాష'

ప్రాణాపాయస్థితికి చేరుకుంటున్నాయని తెలిపారు. దీనిని గమనించి ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆయన కోరారు. జమాల్‌భాషాతో పాటు 10వ వార్డు టిడిపి ఇన్‌చార్జి షేక్ అజారుద్దీన్ సమావేశంలో పాల్గొన్నారు.

# గిరిజన పథకాలు రద్దుచేసి సంక్షేమ పథకాలకు వాడుకుంటున్నారు

## - గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకుల విమర్శ

**చిలకలూరిపేట, ఆగస్టు9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న అన్యాయాలపైన పోరాటం చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట ్టణంలోని పియస్ఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ గిరిజన దినోత్సవ



సమావేశంలో పాల్గొన్న ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు

కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఎ ఒక్క హామీని అమలుచేయటంలేదని మండిపడ్డారు. గిరిజన పథకాలను రద్దుచేసి ఆ మొత్తాన్ని ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వాడుకుంటుందని ఆరోపించారు. గిరిజన ప్రజలలో, యువతలో ప్రశ్నించే తత్వం వస్తేనే పోరాటం చేయటానికి ఆవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘాల నాయకులు కె మంత్రునాయక్, నాగమల్లేశ్వరరావు, కుంభా నాగేశ్వరరావు, బి శివనాయక్, పాలపర్తి లక్ష్మణ్, బి రాంబాబు నాయక్, బి బాలకోటినాయక్, వి శ్రీనునాయక్, తోకల పాపారావు, పి వీరాంజనేయులు, మోగిలి శ్రీనివాసరావు, కొంద్రముట్ల నాగేశ్వరరావు, తేజ, ఆదిబాబు, ఎసురాజు, ఆర్ మోహన్‌నాయక్, బిసి సంఘాల నాయకులు యం పృధ్వీసాయి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# జెవివి ఆధ్వర్యంలో 75 వసంతాల స్వాతంత్ర్యంపై అవగాహన

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు9, ప్రభాతవార్త:** పట్టణంలోని తూర్పుదళిత వాడలో ఉన్న సోషల్ వెల్ఫేర్ వసతిగృహంనందు మంగళవారం జెవివి సాంస్కతిక విభాగం ఆధ్వర్యంలో 75 వసంతాల




సభలో ప్రసంగిస్తున్న జెవివి కల్చరల్ కార్యదర్శి కె వెంకటేశ్వరరెడ్డి

స్వాతంత్ర్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జెవివి సాంస్కతిక విభాగం జిల్లా కార్యదర్శి కె వెంకటేశ్వరరెడ్డి పాల్గొని స్వాతంత్ర్య నాడు, నేడు, రేపు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధుల గురించి ఆయన వివరించారు. అనేక దేశభక్తి గేయాలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెవివి డివిజన్ అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్ కె రాజబాబు, ఉపాధ్యాయులు మాత్యూస్ తదితులు పాల్గొనారు.

# కారు ఢీకొని మహిళ మృతి

**యడ్లపాడు, అగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న మహిళను కారు ఢీకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం తిమ్మాపురం జాతీయ రహదారి జంక్షన్ సమీపంలో ఉన్న చర్చి ఎదురుగా రోడ్డు దాటుతున్న కాలనీకి చెందిన



మరియమ్మ(45)ను చిలకలూరిపేట వైపు వెళ్ళే గుర్తుతెలియని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మరియమ్మ అక్కడికక్కడే మృతి చెందటం జరిగిందని, విషయం తెల్సుకున్న పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మహిళ మృత దేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంకు కారణమైన కారును స్టేషన్‌కు తరలించటం జరిగిందని ఎస్సై పి రాంబాబు తెలిపారు.

# బస్సును ఢీకొట్టిన స్కూటీ: ఒకరు మృతి

**యడ్లపాడు, అగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి నక్కవాగు వద్ద అగి ఉన్న బస్సును వెనకనుంచి స్కూటీ ఢీకొన్న సంఘటన మంగళవారం ఉదయం సుమారు 8గంటల ప్రాంతములో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వసంత నూలు మిల్లుకు చెందిన బస్సు కార్మికులను తీసుకువచ్చేందుకు యడ్లపాడు వైపు



వెళ్తూ నక్కవాగు సమీపంలోని సుబాబుల తోట వద్ద జాతీయ రహదారిపై నిలుపుదల చేసి డ్రైవర్ కాలకృత్యాలు తీర్చుకునేందుకు బస్సు దిగి వెళ్లగా అదే మార్గంలో చిలకలూరిపేట పట్టణానికి చెందిన తల్లి కూతుళ్లు తల్లి నాగలక్ష్మి కుమార్తె సాయి లక్ష్మి చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు స్కూటీపై వెళుతుండగా బస్సు సమీపంలోకి రాగానే స్కూటీ ముందు వెళ్తున్న బైక్ పై వారు రోడ్డుపై దిష్టి కొబ్బరికాయ కొట్టి వెళ్లడంతో అది గమనించని స్కూటిపై ఉన్న సాయి లక్ష్మి స్కూటీని పక్కకు తప్పించి పోబోతున్న సమయంలో స్కూటీ అదుపుతప్పి అగి ఉన్న బస్సును వెనుక భాగంలో ఢీకొనటంతో ప్రమాదంలో సాయి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా నాగలక్ష్మి తీవ్ర గాయాలయ్యాయిని, అమెను 108 వాహన సిబ్బంది సహాయంతో నాగలక్ష్మీని గుంటూరు సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని ఎస్సై పి రాంబాబు తెలిపారు.

# పీర్లవద్ద 'ప్రత్తిపాటి' ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, అగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన మోహరం వేడుకలలో మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు



పీర్ల వద్ద పూజలు నిర్వహించుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ప్రత్తిపాటి పుల్లారావు పాలొ ్గని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముజావర్లు అశీర్వచనాలు అందజేసారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చరిత్ర కలిగిన కొండవీడు ప్రాంతములో అనాదిగా వస్తున్న ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం అభినందనీయమని, మోహరంను ప్రతి ముస్లీం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. అయనతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

**యడ్లపాడు, అగస్టు 9, ప్రభాతవార్త :** మండలంలోని పలుగ్రామాలలో మొహరం పండుగను



ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యడ్లపాడు, వంకాయలపాడు, కారుచోల, తిమ్మాపురం, బోయపాలెం, కొండవీడు గ్రామాలలోని పీర్లచావడులలో పీర్లను ఉంచి రోజువారీ ప్రత్యేకకార్యక్రమాలను ముజావర్లు నిర్వహించారు. 11రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే పండుగను 10వరోజు అగ్ని గుండమును ఏర్పాటుచేసి పీర్లను చేతబూని తిరిగారు. భక్తులు అధికంగా ఎవరికివారు తోచినట్లుగా నిప్పుల గుండముకు కట్టెలను సమకూర్చారు. చివరి రోజు గ్రామాలలో భారీ ఊరేగింపులు నిర్వహించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**నిజాంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మారు మూల గ్రామంలోని చిట్టచివరి గిరిజనుడికి సైతం స్వాతంత్ర్య ఫలాలు అందినపుడే నిజమైన ఆజాదీ కా అమృత్ మహోత్సవం అని నిజాంపట్నం మండలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఛైర్మన్ కాళేపల్లి గౌరీశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రజ్ఞం శివారు లక్ష్మీపురంయానాది కాలనీలో ఎస్ఎఫ్ఐఆర్‌డి సంస్థ నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజ్య బాపూజీ నేతృత్వంలో ఎందరో మహానుభావులు ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసి స్వాతంత్ర్యంను సంపాదించారన్నారు. గిరిజనులలో యానాదులు నేటికి నేటికి అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. దేశంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా యానాదులు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. కాలవ గట్టుల వెంట, ఊరి చివర, చాలీ చాలని సదుపాయాలతో జీవిస్తున్నారని ఆయన తెలియజేశారు. యానాదులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, ఎన్‌జివోలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ ప్రభాకరరావు, బి నాగేంద్రరావు, సంఘ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొండవీడలో మొహరం ఉత్సవాలు

## ..భారీగా తరలి వచ్చిన ప్రజలు..పీర్లు చేతబూని అగ్ని గుండంలో దిగిన ముజావర్లు

**యడ్లపాడు, అగస్టు 9, ప్రభాతవార్త :** ఇమామ్ హుసేన్ సంస్మరణార్ధం ముస్లిం సోదరులు 10వ రోజు పవిత్రంగా జరుపుకొనే పెద్దషరగర్(ఊరేగింపు)మరియు అగ్ని గుండంలో నడక వంటి కార్యక్రమాలను ఘనంగా సోమవారం అర్ధ రాత్రి నిర్వహించారు. చారిత్రిక ప్రాధాన్యం కలిగిన కొండవీడులో పూర్వీకులు కాలం నుంచి మొహరంను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొ న్నారు. మొహరం పండుగకు అత్యంత ప్రాధాన్యమిచ్చే షియా తెగకు చెందిన వారు ఇక్కడ అధికంగా ఉండటంతో ఇక్కడి ముస్లింలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పూర్వీకుల అచారాలను భక్తి శ్రద్ధలతో అచరించుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి విచ్చేసి, పీర్లను దర్శించుకొని అగ్ని







గుండంచుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. అదివారం సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమాలు అసలి ఘట్టం బుధవారం తెల్లవారుజాము వరకు నిర్వహించారు. వర్షకారణంగా కొంత అలస్యంగా కార్యక్రమాలను ప్రారంబించవల్సి వచ్చింది. అగ్నిగుండములో పీర్లు పట్టుకొని విశాలంగా పరచిఉన్న నిప్పుల గుండములో ముజావర్లు ఉపవాసాలతో ఉండి హస్సేన్, హుస్సేన్‌లను స్మరిస్తూ పూలపాన్పుపై తిరుగాడినట్లు నడుచు దృశ్యాన్ని తిలకించుటకు అప్రాంతం అంతయు కిక్కిరిసిపోయింది. ముజావర్లతోపాటు మొక్కులు ఉన్న మరో కొంతమంది తిరిగారు. భారీగా ప్రజలు వచ్చి తిలకించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, మరో ఇరవై మంది కానిస్టేబుల్స్ విధులు నిర్వహించామని ఎస్సై పి రాంబాబు తెలిపారు.

# అసోం రైఫిల్స్ శిబిరాలపై మిలిటెంట్ల దాడి

**డిస్పూర్, ఆగస్టు 9:** ఈశాన్య భారత్‌లోని ఇండో-మయన్మార్ సరిహద్దుల్లోని పలు చోట్ల భద్రతా దళాలపై దాడులు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని అస్సోం రైఫిల్స్ శిబిరాలపై ఉల్ఫా-ఐ, ఎన్ఎస్‌సిఎన్ మిలిటెంట్లు మంగళవారం తెల్లవారు జామున దాడులు చేశారు. ఆ రాష్ట్రంలోని చంగ్‌లాంగ్ జిల్లాలోని పంచుంగుపాస్ వద్ద అస్సోం రైఫిల్స్ సరికొత్తగా ఏర్పాటు చేసిన క్యాంప్‌పై, అదే రాష్ట్రంలో నకనో అనే ప్రాంతంలో ఈ దాడులు చోటు చేసుకొన్నట్లు సమాచారం. వెంటనే స్పందించిన భద్రతా దళాలు ఎదురుదాడి చేపట్టాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు ఒక జవాను మరణించినట్లు వార్తలొస్తున్నాయి. అధికారికంగా దీనిని ధ్రువీకరించలేదు. మంగళవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్లు ప్రారంభమయ్యాయి. మరోవైపు నాగాలాండ్ చెరమోతలోని ఆర్మీక్యాంపుపై మరో మిలిటెంట్ బృందం దాడి చేసింది. మీరు మోర్టార్లను ఉపయోగించి దాడి చేసినట్లు తెలిపింది. ఈ దాడిలో ఇప్పటి వరకు ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం రాలేదు. ఈశాన్య భారత్‌లోని పలు రాష్ట్రాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరించాలని ఉల్ఫా-ఐ పిలుపునిచ్చింది. ఇప్పటికే ఈ సంస్థ చీఫ్ పరేష్ బారువా దీనిపై ఓ ప్రకటన విడుదల చేశాడు. ఈ ఘటనపై ఉత్తర అస్సోంలోని తేజ్‌పూర్‌లో ఉన్న రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ ఎఎస్ వాలియా స్పందించారు. మయన్మార్ సరిహద్దుల వెంట అస్సోం రైఫిల్స్ జవాన్లు గస్తీ నిర్వహిస్తుండగా, మిలిటెంట్లు కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. చంగ్ లాంగ్‌లో జరిగిన కాల్పుల్లో ఒక జూనియర్ కమిషన్డ్ అధికారి గాయపడినట్లు పేర్కొన్నారు.



## లోవాలోని గూగుల్ డేటా సెంటర్‌లో అగ్నిప్రమాదం

### ప్రపంచవ్యాప్తంగా కొన్ని నిమిషాలు నిలిచిన సేవలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** గూగుల్‌కు చెందిన అమెరికాలోని ఓ డేటా కేంద్రంలో అగ్నిప్రమాదం కారణంగా సెర్చింజన్ సేవలకు కొంత సమయం పాటు మంగళవారం ఉదయం అవాంతరం ఏర్పడింది. ఈ విషయాన్ని గూగుల్ అధికార ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. లోవాలోని కౌన్సిల్ బ్లఫ్‌లో ఉన్న గూగుల్ డేటా సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ముగ్గురు ఉద్యోగులకు గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం తమకు ప్రథమ ప్రాధాన్యమని గూగుల్ ప్రతినిధి తెలిపారు. వారికి కావాల్సిన సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదం కారణంగా మంగళవారం ఉదయం యూజర్లకు సెర్చింజర్‌లో సమస్యలు ఎదురయ్యాయి. సెర్చింజన్ పనిచేయడం లేదంటూ సుమారు 40 వేల మందికిపైగా ఫిర్యాదులు చేశారు.502 ఎర్రర్' కనిపిస్తూ, 30 సెకన్ల తర్వాత ప్రయత్నించండంటూ వారికి సందేశం కనిపించింది. సర్వర్‌లో ఏర్పడిన ఈ సమస్యను గూగుల్ ఇంజినీర్లు పరిష్కరించారు.



## 8వ వేతన సంఘం ప్రతిపాదనేదీ లేదు

### కరవు భత్యం చెల్లిస్తున్నాం: స్పష్టం చేసిన ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకొచ్చే అవకాశాలున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. 8వ వేతన కమిషన్‌ను తీసుకురావాలన్న ప్రతిపాదననేదీ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లోక్‌సభకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన కమిషన్‌ను సకాలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందా, ఒకవేళ అలా అయితే 2026 జనవరి 1 నుంచి కొత్త కమిషన్‌ను అమలు చేసే అవకాశాలున్నాయా? అని విపక్షాలు అడిగిన ప్రశ్నకు పంకజ్ చౌధరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద పరిశీలనలో లేదు అని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల వాస్తవ విలువ తగ్గితే దానికి పరిహారంగా కరవు భత్యం (డిఎ) చెల్లిస్తున్నామని చౌధరి ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాక ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రతి ఆరు నెలలకోసారి డిఎ రేటును సవరిస్తున్నట్లు తెలిపారు. 2014లో కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసింది. 2016 జనవరి 1 నుంచి ఈ కమిషన్ ప్రతిపాదనలు అమల్లోకి వస్తాయి.

## చైనాలో మరో వైరస్ కలకలం

**చైనా, ఆగస్టు 9:** చైనాలో పుట్టిన కరోనా వైరస్ ఇప్పటికే ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తుంది.' లాంగ్యా హెనిపా' అనే వైరస్ ఇప్పుడు చైనా ప్రజలను కలవరపరుస్తోంది. ఇది వేగంగా వ్యాప్తి చెందుతూ ఇప్పటికే 35 మందికి సోకినట్లు సమాచారం. ఈ క్రమంలో ఓ వ్యక్తి అధికంగా ఫీవర్ ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా, అతనికి వైరస్ నిర్ధారణ అయింది. అయితే ఈ వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్ర జ్వరం, ఒళ్లునొప్పులు, దగ్గు, ఆకలి లేకపోవడం, వికారంగా ఉండడం వంటి లక్షణాలు ఈ వ్యాధిలో ఉంటాయి.

# మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ

- షిండే వర్గానికి తొమ్మిది
- ఫడ్నవిస్ బిజెపికి తొమ్మిది
- 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారే!



**ముంబయి, ఆగస్టు 8:** మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే, దేవేంద్రఫడ్నవిస్‌లు ప్రమాణస్వీకారంచేసిన 40 రోజులకు కేబినెట్‌ను విస్తరించారు. బిజెపి శివసేన రెబెల్ వర్గం ప్రభుత్వంలో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగాను, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటి ముఖ్యమంత్రిగాను ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి, శివసేనలనుంచి తొమ్మిది మంది చొప్పున మంత్రివర్గంలోకి తీసుకోవడంతోపాటు వారందరిచేత ప్రమాణస్వీకారంచేయించారు. గవర్నర్‌భగత్‌సింగ్ కోష్యారి వీరందరిచేత ప్రమాణంచేయించారు. వీరికి మంత్రివర్గశాఖలు మాత్రం తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. కొత్తకేబినెట్ వాస్తవానికి 40 రోజుల తర్వాత ఏర్పాటయింది. బిజెపినుంచి రాధాకృష్ణ విఖేపాటిల్, చంద్రకాంత్‌పాటిల్, సుధీర్ ముంగంటివార్, గిరిష్ మహాజన్, విజయ్‌కుమార్ గావిట్, మంగళ్‌ప్రభాత్ లోఢ్, అతుల్ సావే, రవీంద్రచవాన్, సురేష్ ఖాడేలు మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. శివసేన షింగే వర్గంనుంచి దీపక్ కేసార్కర్, గులాబ్‌రావుపాటిల్, దాదాభూసే, తనాజి సావంత్, ఉదయ్‌సామంత్, అబ్దుల్ సత్తార్, శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, సందీపన్ భుమ్రేలను కేబినెట్‌లోకి తీసుకున్నారు. రాష్ట్రపాలనా యంత్రంగం సోమవారం ముందురోజే నోటీసులు జారీచేసింది. సుదీర్ఘకాలం జాప్యం జరిగిన వర్షాకాల సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం అయి ఆగస్టు 18వ తేదీవరకూ జరుగుతాయనివెల్లడించారు. కేబినెట్ విస్తరణలో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్రావాగ్ సేన నేత సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం పట్ల తీవ్ర నిరసన ప్రకటించారు. పూజాచవాన్ మరణానికి కారకుడయిన మాజీ మంత్రి సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు.

రాథోడ్‌కు వ్యతిరేకంగా తన పోరాటం జరుగుతుందని, ఆయన మంత్రిగా వచ్చినా తన పోరాటం ఆగదని వాఘ్ తెలిపారు. ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వంలో రాథోడ్‌ను రాష్ట్ర అటవీశాఖ మంత్రిగ ఆరాజీనామాచేయాలని ఆదేశాలు అందడంతో ఆయన రాజీనామా చేయకతప్పలేదు. అప్పటి విపక్షంలో ఉన్న బిజెపి ఒత్తిడితో రాజీనామాకు ఆదేశాలు అందాయి. సంచారజాతులకు చెందిన బంజారా మహిళ 23 ఏళ్ల పూజాచవాన్ మరణానికి రాథోడ్ కారణమని అప్పట్లో తీవ్రనిరసన వ్యక్తం అయింది. విమర్శలపై ముఖ్యమంత్రి షిండే స్పందిస్తూ రాథోడ్‌కు గత ప్రభుత్వంలోనే పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారని తెలిపారు. ప్రమాణంచేసిన 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తముఖాలేనని తేలింది. ప్రస్తుత జాబితాలో మహిళలకు ఒక్కమంత్రిపదవిని కూడా కేటాయించలేదు.

కొత్తమంత్రులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్‌పాటిల్ రెండుపర్యాయాలు ఎమ్మెల్సీగాను, మొదటిసారి పశ్చిమహారాష్ట్రనుంచి ఎమ్మెల్యేగాను ఎన్నికయ్యారు. ఉత్తర మహారాష్ట్రకు చెందిన గిరీస్‌మహాజన్‌కూడా కేబినెట్‌కు కొత్తవారే. ఆయన డిప్యూటిసిఎంకు అత్యంత విధేయునిగా కొనసాగారు. ఆరుసార్లు బిజెపి ఎమ్మెల్యే అయిన విదర్భ ఎమ్మెల్యే సుధీర్ ముంగంటివార్‌కు మొదటిసారి పదవి లభించింది.ఇ రాధాకృష్ణ విఖేపాటిల్ కూడా ఏడుపర్యాయాలు అహ్మద్‌నగర్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన థాణెజిలాన లెమ్మెల్యే రవీంద్రచవాన్, ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన విజయ్‌కుమార్ గావిట్,రెండోసారి గెలిచిన బిజెపని ఎమ్మెల్యే అతుల్‌సావే, ముంబయినుంచి ఐదుసార్లు గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మంగళ్‌ప్రభాత్ లోఢా, సంగ్లి జిల్లా ఎమ్మెల్యే సురేష్ ఖాదేలకు మంత్రిపదవులు దక్కాయి. ఇక శివసేన షిండేవర్గంనుంచి వచ్చినవారిలో గులాబ్‌రావ్‌పాటిల్, ఉదయ్‌సామంత్, సందీపన్ భుమ్రే, దాదా భూసే,శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, తనాజి సావంత్, అబ్దుల్‌సత్తార్, దీపక్ కేసార్కర్‌లకు మంత్రిపదవులు మొదటిసారి లభించాయనే చెప్పాలి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 12,751, మృతులు 42

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,74,650

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,751 కేసులు నమోదయ్యాయి. 42 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,74,650కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,16,071మంది కోలుకోగా 1,31,807మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.51 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,60,737కి చేరగా,79,00,626మంది వరకు కోలుకున్నారు. 1,48,143మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,30,762కి చేరింది.అందులో 66,50,001మంది కోలుకున్నారు.70,582మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,21,106కి చేరింది.అందులో 39,69,691మంది కోలుకున్నారు.40,163మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,53,670కి చేరింది.అందులో 35,06,229మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

## మహిళను దుర్భాషలాడి పరారీలో బిజెపి నేత

# అరెస్టు చేసిన పోలీసులు

**లక్నో, ఆగస్టు 9:** మహిళపై దాడి, వేధింపుల కేసులో బిజెపి కిసాన్ మోర్చాకు చెందిన నేతగా చెప్పుకుంటోన్న శ్రీకాంత్ త్యాగిని యుపి పోలీసులు సినీ ఫక్కీలో అరెస్టు చేశారు. నాలుగు రోజులుగా తప్పించుకుని తిరుగుతున్న అతడిని మీరట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అతడి గురించి సమాచారం అందించిన వ్యక్తికి ముందుగా ప్రకటించిన రూ.25 వేల రివార్డును అందచేస్తామని పోలీసులు తెలిపారు. నోయిడాలోని గ్రాండ్ ఒమాక్సే సొసైటీలో నివాసముండే శ్రీకాంత్ త్యాగి అదే సొసైటీలో ఉండే ఓ మహిళతో గొడవపడ్డాడు. కొన్ని మొక్కలు నాటేందుకు త్యాగి ప్రయత్నించగా, అది నిబంధనలకు విరుద్ధమని ఆ మహిళ వాదించగా కోపోద్రిక్తుడైన అతడు దుర్భాషలాడుతూ, దాడికి పాల్పడ్డాడు. ఆపై త్యాగి మద్దతుదారులు ఆ నివాస ప్రాంగణంలోకి వచ్చి మహిళకు వ్యతిరేకంగా నినాదాలు చేయడమే కాకుండా ఆమె చిరునామా గురించి ఆరా తీశారు. దాడితోపాటు మద్దతుదారులకు సంబంధించిన పలు దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఈ గొడవ వైరల్‌గా మారిన నేపథ్యంలో శ్రీకాంత్ తాను బిజెపి కిసాన్ మోర్చా సభ్యుడినని చెప్పుకోవడంతో పాటు బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సహా సీనియర్ నేతలతో ఉన్న ఫొటోలను పోస్టు చేశారు. కానీ పార్టీ మాత్రం ఆయన ప్రకటనలను తోసిపుచ్చింది. ఈ వివాదాన్ని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. పోలీసులు, అధికారులు సోమవారం త్యాగి ఇంటికి చెందిన అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టారు. ఆయన మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో త్యాగి పరారీలో ఉండగా ఆయన ఆచూకీ తెలిపిన వారికి యుపి పోలీసులు రూ.25 వేలు రివార్డును ప్రకటించారు. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా త్యాగి మీరట్‌లో బంధువుల ఇంట్లో తలదాచుకున్నట్లు పోలీసులకు తెలిసింది. అక్కడి నుండి కూడా పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో అతడిని అరెస్టు చేశారు. త్యాగిపై ఇప్పటికే హత్యాయత్నం , దోపిడి లాంటి 9 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడికి పలు వాహనాలు ఉన్నాయని, అందులో ఓ కారుకు ఎమ్మెల్యేలకు సంబంధించిన అసెంబ్లీ పాస్ కూడా ఉన్నట్లు తేలింది. త్యాగి కుటుంబానికి నొయిడాలో దాదాపు 50 దుకాణాలు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు రూ.లక్షల్లో అద్దె వస్తున్నట్లు గుర్తించారు. అయితే వీటిల్లో ఏమైనా అక్రమాలు జరుగుతున్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# ట్రంప్ ఇంట్లో ఎఫ్‌బిఐ తనిఖీలు

**ఫ్లోరిడా, ఆగస్టు 9:** ఫ్లోరిడాలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు చెందిర మార్-ఎలాగో ఎస్టేట్‌లో ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ రహస్య పత్రాలను ఇక్కడికి తరలించారేమో అనే అనుమానంతో సోదాలు చేశారు. అయితే వీటిని అధికారులు ధ్రువీకరించలేదు కానీ, ట్రంప్ ఆయన కుటుంబసభ్యులు అంగీకరించారు. అమెరికా మాజీ అధ్యక్షుడి ఇల్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది రక్షణలో ఉంటుంది. తనిఖీలకు కొద్దిసేపటి ముందు ఎఫ్‌బిఐ సిబ్బంది, సీక్రెట్ సర్వీస్ అధికారులకు వారెంట్ విషయం వెల్లడించారు. దీంతో వారు వారెంట్లను పరిశీలించి అనుమతించారు. దీనిపై ట్రంప్ కుమారుడు ఎరిక్ మాట్లాడుతూ ఒక్కసారిగా 30 మంది సిబ్బంది మార్-లాగోకు వచ్చారు. వీరు స్థానిక ఎఫ్‌బిఐ ఆఫీస్ నుంచి రాలేదు. వీరు శ్వేత సౌధం నుంచి వచ్చారు. బైడెన్‌కు ముప్పుగా భావిస్తున్న ట్రంప్‌పై దాడికి వచ్చారు' అని అన్నారు. చాలా రోజుల నుంచి ట్రంప్ ఈ దర్యాప్తునకు సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ఇంటి నుంచి 15 బాక్సుల్లో పత్రాలు దొరికినట్లు వచ్చిన వార్తపై ఎరిక్ స్పందిస్తూ, శ్వేత సౌధం ఖాళీ చేసేందుకు కేవలం ఆరు గంటల సమయం మాత్రమే ఉంటుందన్నారు. ఆ సమయంలో ట్రంప్ వద్ద ఉన్న క్లిప్పింగ్‌లను భద్రపర్చారని, అవే ఆ పెట్టెలని పేర్కొన్నారు. మార్-ఎ-లాగో తనిఖీలపై మాజీ అధ్యక్షుడు ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. మార్-ఎ-లాగో ఎస్టేట్‌ను ఎఫ్‌బిఐ ఏజెంట్లు ఆక్రమించుకొన్నారని పేర్కొన్నారు. ఇది దేశానికి చీకటి సమయం అని ఆయన అభివర్ణించారు. మార్-ఎ-లాగో ఎస్టేట్‌ను ట్రంప్ 1985లో 10 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. 2018 నాటికి దీని విలువ 180 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. చాలా యేళ్లుగా ట్రంప్ శీతాకాలంలో ఇక్కడ గడిపేందుకు వస్తుంటారు. ఇక్కడ ఉన్న గోల్ఫ్‌క్లబ్‌లో ఎక్స్‌క్లూజివ్ సభ్యత్వం రెండు లక్షల డాలర్లు, అదే వార్షిక సభ్యత్వం 14వేల డాలర్లు. 20 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్‌లో ట్రంప్ కుటుంబం కోసం ప్రైవేటుగా కొన్ని భవనాలను కేటాయించారు.

## నీటి లోపల మెట్రో స్టేషన్

### కోల్‌కతాలో నిర్మితమవుతున్న ప్రాజెక్టు



**కోల్‌కతా, ఆగస్టు 9:** ఒకప్పుడు విదేశాలకే పరిమితమైన ఎన్నో నిర్మాణ విశిష్టతలు మనదేశంలోనూ ఒక్కొక్కటిగా సాకారమవుతున్నాయి. నీటి లోపల మెట్రో స్టేషన్ చూడాలంటే, విదేశాలకు వెళితే తప్ప దేశవాసులకు సాధ్యమయ్యేది కాదు. కానీ, త్వరలో మన దేశంలోనూ ఇలాంటి అండర్ వాటర్ మెట్రో సర్వీసు కోల్‌కతాలో అందుబాటులోకి రాబోతోంది.

హుగ్లీ నది లోపల నిర్మిసుతన్న ఈస్ట్-వెస్ట్ కారిడార్ ప్రాజెక్టు 2023 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని కోల్‌కతా మెట్రో రైలు కార్పొరేషన్ చెబుతోంది. కోల్‌కతా మీదుగా సాల్ట్ లేక్, హురా మధ్య ఈ ప్రాజెక్టు నిర్మితం అవుతోంది. మొత్తం 16.55 కిలోమీటర్ల పొడవునా ఉండే ఈ మార్గంలో 9.30 కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తిచేసుకుంది. మిగిలిన 7.25 కిలోమీటర్ల రైలు మార్గ నిర్మాణ పనులు యేడాదిలోపు పూర్తి కానున్నాయి. దీంతో ప్రయాణ సమయం చాలా వరకు తగ్గనుంది. ఇక నీటిలోపల రైలులో ప్రయాణిస్తూ చూసే అందాలు అద్భుతంగా ఉండనున్నాయి. హుగ్లీనది లోపల 500 మీటర్ల పాటు మెట్రో లైన్ ఉంటుంది.

## ఉచితాలపై సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు పూర్తవుతున్న వేళ సంక్షేమ పథకాల్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి, వాటి పట్ల వ్యతిరేక వాతావరణాన్ని దేశంలో సృష్టిస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఉచితాలపై మాజీ బిజెపి నేత పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలుగా చూడొద్దని, సమాజంలో సమానత్వం కోసమే ఉచితాలని పేర్కొంది. ఉచిత విద్యను, కొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వాలకు నష్టమని పేర్కొంటూ, వీటికి వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తమకు సన్నిహితులైన కొంతమందికి మాత్రం లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇటువంటి ద్రోహులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశ్వారు. ఎన్నికల్లో లబ్ధి కోసం కొన్ని పార్టీలు ప్రజలకు తాయిలాలు ప్రకటించడం దేశాభివృద్ధికి ప్రమాదకరమంటూ ప్రధాని మోడీ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. విద్యుత్ చట్టానికి కేంద్రం తలపెట్టిన సవరణలు ప్రమాదకరమైనవని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందులు, కొన్ని కంపెనీలకు లాభం చేకూర్చే ఈ సవరణలను విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు 2022తో విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ప్రజల ఇబ్బందులు తీరకపోగా, మరింత పెరుగుతాయని ట్విట్టర్‌లో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.





## సియోల్‌ను ముంచెత్తిన కుంభవృష్టి

### 80ఏళ్లలో లేని గరిష్ట వర్షపాతం నమోదు

**సియోల్,ఆగస్టు 9:** దక్షిణకొరియా రాజధాని సియోల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి ఇక్కడ కుంభవృష్టి కురియడంతో లోతట్టుప్రాంతాలన్నీ నీటిలోమునిగిపోయాయి. ఈ వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందగా 14 మంది గాయపడ్డారు. ముందురోజురాత్రినుంచి నగరంలోని వివిధ ప్రాంతాల్లోట్రాఫిక్‌నిలిచిపోయింది. చాలాచోట్ల రోడ్లపై కార్లు నీటిలో మునిగిపోయాయి. కొన్నిప్రాంతాల్లో గడచిన 80 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షపాతం నమోదయినట్లు స్థానిక వాతావరణశాఖ పేర్కొంది. మరికొన్ని రోజులపాటు వర్షపాతం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. కొన్ని వీధుల్లో భారీగా నీరుచేరుతుండటంతో సహాయక చర్యలు కూడా చేపట్టలేనిపరిస్థితి నెలకొంది. ఒప్రాంతంలో వరదనీటిలో చిక్కుకున్న ఇంట్లో ఉన్న ముగ్గురిని రక్షించడం సిబ్బందికి సాధ్యం కాలేదు. నేటి ఉదయం ఈ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని అధ్యక్షుడు యూన్ సందర్శించారు.

## ఎన్‌డిఎతో మైత్రికి బీటలు - ఐదే ఐదు కారణాలు చెపుతున్న జెడియు

**పాట్నా, ఆగస్టు 9:** బుజ్జగింపులకోసం బిజెపి అగ్రనాయకత్వంనుంచి ఎన్నిఫోన్లుచేసిన నితీష్‌కుమార్ అసలు స్పందించలేదు. పైగా సోనియా గాంధీకి ఫోన్‌చేసి పరిస్థితులను పూసగుచ్చినట్లు వివరించారు. వెనువెంటనే బిజెపికి గుడ్‌బై చెప్పడం ప్రభుత్వం ఏర్పాటుపై ఆర్జేడీ కాంగ్రెస్‌లతో చర్చలు జరపడం చకచకా జరిగిపోయాయి. సిఎం పదవికి నితీష్‌కుమార్ రాజ్‌భవన్‌కువెళ్లి రాజీనామా చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అన్నింటికంటే ఆవెనువెంటనే మాజీ సిఎం రబ్రీదేవి నివాసానికి వెళ్లి విపక్షనేత తేజస్వియాదవ్‌ను కలిసి చర్చలుజరపడం తిరిగి 164 మంది సభ్యుల మద్దతు తమకు ఉన్నదని చెప్పి తేజస్వితో కలిసి గవర్నర్ ఫగుచౌహాన్‌ను కలిసి లేఖ ఇవ్వడం కూడా బీహార్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలనే చెప్పవచ్చు. ఇలా నితీష్‌కుమార్ తన ఏళ్లతరబడి ఉన్న ఎన్‌డిఎ మైత్రికి గుడ్‌బై చెప్పడం వెనుక పెద్దకారణాలే ఉన్నాయి. జనతాదళ్‌యునైటెడ్ మాజీ అధ్యక్షుడు కేంద్ర తాజా మాజీ మంత్రి ఆర్సీపిసింగ్ వనివారం రాత్రి పార్టీకి రాజీనామాచేయడం బిజెపి జెడియుబంధంలో బీటలకు బీజం వేసింది. ఆయనను కేంద్ర మంత్రిగా బిజెపి ఏకపక్షంగా ఎంపికచేసింది. ఆయన అమిత్‌షాకు దగ్గరవుతున్నట్లు గుర్తించిన నితీస్ ఈసారి రాజ్యసభ సభ్యత్వాన్ని పునరుద్దరించలేదు. లోక్‌జనశక్తి మాదిరిగా ఆర్సీపిసింగ్‌ద్వారా జెడియును చీల్చేందుకు బిజెపని కుట్రపన్నుతున్నట్లు నితీష్ అనుమానించారు. జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్‌సైతం ఇదే ధృవీకరించారు. మరోసారి కేంద్రంలో చేరబోమని ప్రకటించేసారు. కేంద్ర కేబినెట్‌లో జెడియుకి సరైన స్థాయి కల్పించాలని నితీష్ ఏనాటినుంచో బిజెపిని డిమాండ్‌చేస్తూ ఇద్దరు మంత్రులను ఇవ్వాలని చెపుతున్నారు. 2019 నుంచి జెడియునుంచి ఒక్కరే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఇరుపార్టీలకు చెరో 16 మంది ఎంపిలున్నారు. బీహార్‌బిజెపికి ఇచ్చినట్లే తమకూ మంత్రిపదవులు ఇవ్వాలని జెడియుకోరుతూ వచ్చింది. ఈ డిమాండ్‌ను బిజెపి గుర్తించలేదు. ఉన్న 40 స్థానాల్లో బిజెపి జెడియు చెరొక 16 సీట్లు పంచుకున్నాయి. బిజెపి కోటాలో బీహార్ అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న విజయ్‌కుమార్‌సిన్హా అంటే నితీష్‌కు నచ్చదు. సభలోపల బయటా వీరిద్దరి మధ్య విభేదాలున్నాయి. అసెంబ్లీ నిబంధనలను ప్రభుత్వ పక్షమే అతిక్రమిస్తోందని స్పీకర్ 2022 మార్చిలో తప్పు పట్టడాన్ని నితీష్ తీవ్రంగా విమర్శించారు. ఇక కొవిడ్ నిబంధనలు అతిక్రమించారని బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడంపై విజయ్‌కుమార్ ఘాటుగా స్పందించారు. నితీష్ సర్కారును బాహాటంగానే విమ ర్శించడం చర్చకు దారి తీసింది. ఇక కేంద్ర రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్రం ప్రతిపాదనను జెడియు ముందు నుంచి వ్యతిరేకిస్తోంది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదని జెడియు వెల్లడించింది. ఇదొక్కటే కాకుండా



అగ్నిపథ్ స్కీంని కూడా జెడియు వ్యతిరేకించింది. ఈ పథకానికి వ్యతిరేకంగా బీహార్‌లోపెద్ద ఎత్తున ఆందోళనలు జరిగినా సిఎం నితీష్ అసలు నోరెత్తలేదు. కామన్ సివిల్‌కోడ్ విషయంలోనూ జెడియు వైఖరి బిజెపికి వ్యతిరేకంగా ఉంది. ఎమ్మడి ప్రభుత్వంలో బిజెపి కోటా మంత్రులపై నితీష్ పట్టు సాధించాలనిచూసారు.

## ప్రపంచ దేశాల్లో 59.04 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 64.39 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 4.41 లక్షలకేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,750 మందికి కరోనాసోకితే వారిలో 826 మంది చనిపోతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 59.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.39 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.22 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.74 కోట్లకుపైగా నమోదుకాగా 18.84 లక్షలమంది చనిపోయారు. మరో 9156 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 66.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.16 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 15.09 లక్షల మరణాలు సంభవించాయి. రికవరీలు 10.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 17.44 కోట్లమందికికరోనాసోకి 14.52 లక్షల మంది చనిపోయారు. మరో 13,011 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

# టమోటా రైతుల కష్టాలు కనబడవా జగన్‌రెడ్డి గారు?

## ధర పడిపోవడంతో రవాణా ఖర్చులు రాక పారబోస్తున్న రైతులు

## రూ.3500కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైంది?

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్

**మంగళగిరి, ఆగష్టు 9, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పంటని పారబోస్తుంటే...జగన్‌రెడ్డి సర్కారు మొద్దునిద్రపోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు.టమోటా రైతులు తమ పంటని రోడ్లపై పారబోసి నిరసన తెలిపినా పట్టించుకోని సర్కారు తీరుపై మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు.వారం రోజుల వ్యవధిలోనే టమోటా అతి ఎక్కువగా పండించే కర్నూలు,అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో ధరలు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయని,దీంతో రవాణా ఖర్చులకి కూడా వచ్చే అవకాశం లేక పంట పారబోస్తున్నారని తెలిపారు.రైతుకి ప్రస్తుతం కిలో టమోటా రెండు రూపాయాలకు మించి పలకడం లేదని,రైతు బజారులో కిలో రూ.16లు అమ్ముతున్నారన్నారు.మే నెలలో 15కిలోల బాక్సు టమోటా ధర గరిష్టంగా రూ.1100లు వరకూ పలకడంతో చాలామంది టమోటా సాగు ఆరంభించారన్నారు.లక్షల రూపాయలు అప్పులు చేసి టమోటా వేస్తే,తీరా పంట చేతికొచ్చే సమయానికి 15కిలోల బాక్సు రూ.30లకు పడి పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో తీవ్ర ఆందోళనలో ఉన్నా రన్నారు. ప్రభు త్వం మాత్రం విత్తనం నుంచి విక్రయం దాకా రైతుల్ని ఆదు కుం టున్నా మని, దేశానికే ఆర్బికేలు ఆదర్శం అంటూ సొంత మీడి యా సంస్థకి కోట్ల



రూపా యలతో ఇస్తున్న ప్రకటనలన్నీ కపట నాటకాలేనని తేలి పోయిందన్నారు. ఎన్నికల హామీగా పంట ఉత్పత్తుల కొనుగోలు సంద ర్భంగా ధరలు పడి పోతే, ప్రభుత్వమే రంగంలోనికి దిగి ఆదుకుంటుందని దీనికోసం రూ.3500కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని చెప్పిన జగన్‌రెడ్డి గారూ? ఒక్క కిలో టమోటా అయినా ఒక్కరైతు నుంచి అయినా మద్దతు ధరకి ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకుందా అని ప్రశ్నించారు.తక్షణమే స్పందించి తీవ్రంగా నష్టపోయిన టమోటా రైతుల్ని ఆదుకునేందుకు ఎకరాకి రూ.50వేలు పరిహారం ఇవ్వాలని, మరో పంట వేసు కునేందుకు వడ్డీలేని రుణాలు సమకూర్చాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

రాష్ట్రమంతా టమోటా పండించిన రైతులు పంటని చేలో వదిలేయడమో, పారబోయడమో చేస్తుంటే... కనీసం స్పందించనిదా రైతు పక్షపాత ప్రభుత్వం అని ప్రశ్నించారు.

తక్షణమే వ్యవసాయ శాఖ, మార్కెటింగ్,ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించి టమోటాను మద్దతు ధరకి కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# లంక గ్రామాల్లో మళ్లీ వరద భయం

## అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నీట మునుగుతున్న కాజ్‌వేలు

**కాకినాడ, అగస్టు 09 (ప్రభాతవార్త బ్యూరో)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని లంక ప్రజలకు మళ్లీ వరద భయం నీడలా వెంటాడుతోంది.. ఎగువ ప్రాంతాలనుంచి గోదావరిలోకి వెల్లువలా వస్తున్న వరద ఉధృతి కారణంగా ధవళేశ్వరం వద్ద వరద ఉధృతి మరింత ఎక్కువైంది. ఇప్పటికే భద్రాచలం వద్ద 44.60 అడుగుల స్థాయికి వరద నీరు చేరుతుండడంతో ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు.. ఈనేపథ్యంలోనే ధవళేశ్వరం వద్ద 10.20 అడుగుల వద్దకు వరద ప్రవాహం చేరింది. దీంతో 7.74 లక్షల క్యూసెక్కుల వరదనీటికి సముద్రంలోకి దిగువకు వదులుతున్నారు అధికారులు. ఇటీవలే భారీ స్థాయిలో వచ్చిపడ్డ వరదల నేపథ్యంలో అటు విలీన మండలాలతోపాటు ఇటు కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలన్నీ వారం రోజులకుపైబడి వరద నీటి ముంపులోకి వెళ్లాయి. వరద నీరు లంక గ్రామాలను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వగా గత 20 ఏళ్ల కాలంలో ఈ స్థాయి వరదలు రాలేదని ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేశారు. వరద ముంపునుంచి కోలుకున్న లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మళ్లీ ఎగువ ప్రాంతాల నుంచి గోదావరిలోకి వరద ప్రవాహం వెల్లువలా వస్తుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనసీమ లంక గ్రామాల్లో మళ్లీ మొదలైన వరద కష్టాలు మొదలయ్యాయి. భద్రాచలం నుంచి వెల్లువలా గోదావరిలోకి వరద ప్రవాహం వస్తుండగా ధవళేశ్వరం వద్ద కూడా భారీగా వరద నీరు వచ్చిచేరుతోంది.

దీంతో దిగువకు 7.74 లక్షల క్యూసెక్కులకు పైబడి వరద నీరు వదలడంతో కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల ప్రజలకు మళ్లీ వరద కష్టాలు ప్రారంభమయ్యాయి. పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోనుంచి పశ్చిమగోదావరి జిల్లాను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాను కలిపే కనకాయలంక కాజ్వేపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. అదేవిధంగా అయినవిల్లి మండల పరిధిలోని అయినవిల్లి లంక ఎదురుబిడిం కాజ్వేపై కూడా వరద నీరు చేరుతోంది. దీంతో లంక గ్రామాల ప్రజలు కాజ్వేలను దాటుకుని రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో త్వరలోనే పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటించనున్న నేపథ్యంలోపాటు, మళ్లీ వరద ఉధృతి పెరుగుతుండడంతో పి.గన్నవరం నియోజకవర్గం లోని పలు లంక ప్రాంతాలను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్, అర్డీవో వసంతరాయుడు, పలు శాఖల అధికారులు లంక గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు.

# సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి సెంథిల్‌కుమార్

**ఒంటిమిట్టఆగస్టు9ప్రభాతవార :** ఒంటిమిట్ట సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం కర్నూలు రౌంజ్ డిఐజీ సింధిల్‌కుమార్ ఆకస్మిక తనీఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విదులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పనితీరు నుగురించి ఆడిగి తెలుసు కున్నరు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచు కోవా లన్నారు. ప్రతి శుక్ర వారం పరేడ్ నిర్వ హిం చాల న్నారు. ప్రతివారం మహిళా పోలీసు లతో కలిసి పాఠ శాల్లో పబ్లిక్ ప్రదే శాలలో డ్రగ్స్ చైల్డ్‌మ్యారేజెస్ ధిశా యాప్ మహిళలపై జరిగే నేరాలు ఆన్లైన్ సైబర్ మోసాలు తదితర విషయాలపై ఆవగాహన సదస్సులు నిర్వ హించాలని సూచించారు. పోలీస్ ఆదికారులు మహిళా పోలీసులు బాగా పని చేసే లోక్ ఆదాలత్‌లో ఆధిక సంఖ్యలో కేసులు రాజీ పరి ష్కారం ఆయ్యే విధంగా చూడాలని సూచించారు. ట్రాఫిక్, స్టాప్ఆండ్ వాష్ ఈ చలాన్‌ల పెండెన్సీని తగ్గించే విధంగా చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్,డిఎస్పీ వెంకటశివారెడ్డి,ఒంటిమ్టి సిఐ రాజాప్రబాకర్, యస్ఐలు సంజీవరాయుడు, తులసినాగప్రసాద్ సిబ్బంది పాల్గోన్నారు.

# రైతులకు సకాలంలో నీరందించాలి



వరినాట్లు వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- టమోటా పంటకు గిట్టు బాటు ధరలు కల్పించాలి - ప్రభుత్వానికి మాజీ మంత్రి పరిటాల సునీత సూచన - వ్యవసాయ పనుల్లో మాజీ మంత్రి సునీత బిజీ బిజీ - స్వయంగా వరినాట్లు వేసిన పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో:** ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తున్నందు వల్ల చెరువుల, రిజర్వాయర్లలోకి పెద ్దఎత్తున నీరు చేరిందని, అయితే ఈ నీటిని అధికారులు సకాలంలో పంటలకు విడుదల చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం ముత్యాలపల్లి సమీపంలోని తమ వ్యవసాయ పొలంలో పూజ చేసి వరి పంట సాగును సునీత ప్రారంభించారు. స్వయంగా కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. కూలీలతో కలిసి టమోటా పంటను కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలం పనుల్లోనే గడిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తన తండ్రి ఉండి ఉంటే వ్యవసాయ పనులు ఆయన చూసుకునే వారని, ఇప్పుడు ఆ బాధ్యత తనమీద ఉందన్నారు. కూలీలతో కలిసి పనులు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయితే ప్రస్తుతం టమోటాపంటకు గిట్టుబాటు ధరలు లేక రోడ్డుపై పారవేస్తున్న సంఘటనలుచాలా బాధకలిగిస్తున్నా యని, దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలామంది గతంలో వరి పండించే వారని, అయితే గిట్టుబాటు ధరలు లేని కారణంగా వరి సాగుకు దూరమవుతున్నారన్నారు. మరోవైపు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పేరూరు డ్యాంతోపాటు చాలా చెరువుల్లోకి భారీగా నీరు చేరిందని, రైతులకు సకాలంలో నీరు విడుదల చేసి పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సకాలంలో నీరు విడుదల చేయకపోతే సమస్యలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

రైతులు ఏ పంటలు వేస్తే లాభదాయకంగా ఉందన్నది కూడా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# స్వయం ప్రకాశం లేని నాయకుడు చంద్రబాబు

### వైఎస్సార్సీపి పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రజల్లో స్వయం ప్రకాశం లేని నాయకుడని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. 1994లో వెన్నుపోటుతో అధికారం లాక్కుని, 1999లో కార్గిల్ యుద్ధం వల్ల, 2014లో మోడీ గాలిలో అధికారంలోకి రావటం తప్పితే సొంతంగా ఒక్కసారి కూడా గెలిచింది లేదని ఆయన వివరించారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. నీతీ ఆయోగ్ సమావేశం విందులో ప్రధాని పాటుగా ముగ్గురు ముఖ్యమంత్రులు, ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు ఆహ్వానిచ్చినట్టు తెలిపారు. ఆ ముగ్గురిలో ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఒకరని చెప్పారు. గంటకు పైగా ఒకే టేబుల్ దగ్గర విందులో మాట్లాడుకున్నా ప్రచారం కోరుకోని జగన్ స్థాయి ఎక్కడ, నిలబడి ప్రధాని తనతో రెండు నిమిషాలు మాట్లాడినందుకు అయిదు గంటలకు సరిపడక కట్టుకథ అల్లిన బాబు ఆయన పచ్చ మీడియా స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని పరాన్న జీవీలు అంటారని చెప్పారు. ఢిల్లీలోని అన్ని పార్టీల ఇళ్ళలోనూ తిని.. అందరి ఇళ్ళ వాసాలూ లెక్కపెట్టిన చంద్రబాబు అనే ద్రోహిని ఎవరైనా మళ్ళీ కలుద్దాం, మా ఇంటికి రండి అని ఎందుకు అంటారని ప్రశ్నించారు. చంద్రబాబును ప్రధాని పలకరిస్తే వైఎస్సార్‌సీపీకి దిగుల్లేదు, టీడీపీకే 'పండగ' భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు నిండుతున్న సందర్భంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమావేశానికి తెలుగుదేశం నేత నారా చంద్రబాబునాయుడికి కేంద్ర సర్కారు నుంచి ఆహ్వానం అందిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చెప్పారు. ఈ ఆహ్వానం మిగిలిన రాజకీయ ప్రముఖులకు కూడా వచ్చిందని తెలిపారు. ఏపీ మాజీ సీఎంగా, ఒకప్పటి బీజేపీ మిత్రపక్షం తెలుగు దేశం పార్టీ నేతగా ఆయనకు ఎన్నో ఏళ్ళకు దేశ ప్రధాని నుంచి ఢిల్లీ రమ్మని పలుపొచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం హస్తినలో చంద్రబాబుతో కాస్సేపు ముచ్చటించడం టీడీపీ అనుకూల మీడియాకు పెద్ద వార్త అయ్యి కూర్చుందన్నారు. 'మీతో మాట్లాల్సిన విషయాలు చాలా వున్నాయి', అని ప్రధాని అన్నారని చంద్రబాబు చెప్పిన మాటలు ఆయన అనుకూల పత్రికలు, టీవీ ఛానళ్ళకు గొప్ప సానుకూల పరిణామంగా చెప్పుకున్నాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నారన్న నాలుగు మాటలు చంద్రబాబుకు గాలిమేడలు నిర్మించేందుకు అక్కరకొచ్చాయన్నారు. బాబు విధేయ మీడియా అంతటితో ఆగితే సరిపోయేదని, కాని మోదీ-బాబు భేటీని చూసి ఆంధ్రప్రదేశ్ పాలకపక్షం వైఎస్సార్‌సీపీ దిగులుపడుతోందన్నట్టు అప్పుడే కథనాలు వండి వార్చుతోందని అన్నారు. కేంద్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకపక్షంమైన బీజేపీకి తెలుగు దేశం పాత మిత్రపక్షంగా వుందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఈ రెండు పార్టీలు ఈ ఎనిమిదేళ్లలో నాలుగేళ్ళు కలిసి నడిచాయని తెలిపారు. మోదీ మొదటి సర్కారుకు మాజీ భాగ స్వామ్య పార్టీ అనే హోదా కూడా టీడీపీకి ఉందన్నారు.

# గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

### సీతంపేటలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

### గిరిజన సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్లు

**సీతంపేటప్రాలకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:** గిరిజనులు విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలన్నది ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలో ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిధిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందాలని ముఖ్యమంత్రి ఎంతో తాపత్రయపడుతున్నారన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు సహకరిస్తామని తెలిపారు. పార్వతీపురం, విజయనగరం, బొబ్బిలిలో భవనాలు నిర్మించి గిరిజన ఉత్పత్తులను అందరికి అందుబాటులోకి వచ్చేలా చూస్తానని హామీనిచ్చారు. గిరిజనాభివృద్ధికోసం ముఖ్యమంత్రి సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పార్వతీపురంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేసి గిరిజనులకు అత్యాధునిక వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ గిరిజన మహిళలు అభ్యున్నతి సాదించాలన్నారు. మహిళా వికాసానికి ముఖ్యమ ంత్రి జగన్‌మోహనరెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముందడగు వేయాలని, ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఎంతో ఆదర్శంగా నిలిచారని, ఆమె బాటలో గిరిజనులు నడవాలని ఆకాంక్షించారు. ఎంఎల్‌ఏసి పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ సూపర్ 60, టెట్‌కోచింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ ఒక గొప్ప కార్యక్రమమని, గిరిజన కుటుంబాలకు మంచి ప్రయోజనకరమన్నారు. గిరిజన పంటలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అలాగే పాతపట్నం, రాజాం ఎంఎల్ఎలు రెడ్డి శాంతి, కంబాల జోగులు మాట్లాడుతూ ఆదివాసీ అంటే మంచి మనసు, పవిత్రం, స్నేహం, నమ్మకం, భరోసా అన్నారు. ముఖ్యమంత్రికి ఆదివాసీలంటే ఎంతో అభిమానమని, అటవీ భూమి హక్కులు కల్పించారన్నారు. 1.35 కుటుంబాలకు 2.50 లక్షల ఎకరాలు పంపిణీ చేశారని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటుతో గిరిజన ప్రాంత రూపురేఖలు మారుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఐటి, టెలికాం రంగాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 95 టవర్లు రానున్నాయని పేర్కొన్నారు. వైద్యరంగంలో మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం 159 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. వైద్యఆరోగ్యశాఖలో ఎప్పుడు వచ్చిన ఉద్యోగ ఖాళీలను అప్పుడే భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వుల జారీచేసిందన్నారు.

గిరిజన ప్రాంతంలో 150 కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అలాగే మొదటి విడతలో 486 పాఠశాలల్లో 11 వందల కోట్లుతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. పిఒ బి.నవ్య మాట్లాడుతూ 20 సబ్ ప్లాన్ మండలాల్లో 35 వేల మందికి కొండపోడు పట్టాలు జారీ చేశామన్నారు. అలాగే గిరిజన ఉత్పత్తులను ప్యాకింగ్, బ్రాండింగ్ చేసేందుకు సంబంధిత సంస్థద్వారా ఒప్పందం పొందడం జరిగిందని, దీనికి 50 లక్షల రూపాయలు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే అనాసపంటకు మార్కెటింగ్ కల్పించేందుకు 5 కోట్లతో కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. తొలుత వేడుకలకు హాజరైన అతిధులకు



గిరిజన నృత్యాలతో ఉత్సాహపరుస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

గిరిజన సంప్రదాయాల మేరకు ఆహ్వానం పలికారు. పాలకొండ ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి.నవ్య సవర నృత్యంలో పాల్గొని ఉత్సాహపరిచారు.

ఈ ఆదివాసీ మహోత్సవంలో పర్యాటక, ఉద్యాన, గృహ నిర్మాణశాఖ, ఐకెపి, జిసిసి తదితర శాఖలు పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి. పర్యాటక శాఖ గిరిజన సంప్రదాయం ఆచారాలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఐటిడిఎ పిఒ నవ్య గిరిజన సాంద్రాయంలో అలంకరణ చేసుకోవడం విశేషం.

కార్యక్రమంలో పాలకొండ ఆర్‌డిఒ కె.హేమలత, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జి.మురళి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి కెఎస్ఎన్.రెడ్డి, పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గృహనిర్మాణశాఖ ఇఇ రమేష్, గిరిజన సంఘ నేతలు బిడ్డిక తేజేశ్వరరావు, ఆరిక మన్మధరావు, కె.కాంతారావు, జెడ్పిటిసి సవర లక్ష్మి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు సవర లక్ష్మి, ఎఎంసి చైర్మన్ హెచ్.మోహనరావు, ఎంపిపి బి.ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు కె.సరస్వతి తదితరులున్నారు.

# ఇంద్రకీలాద్రిపై 11 నుండి 13 వరకు పవిత్రోత్సవాలు

### - భక్తులకు ఉదయం 9 గంటల నుండి సర్వదర్శనం

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రావణ శుద్ధ చతుర్ధశి, గురువారం 11తేదీ నుండి బహుళ విదియ, శనివారం 13తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వ హిస్తున్నారు. 10న సాయంత్రం 4 గంటలకు ఉదక శాంతి, 11 ఉదయం 3 గంటలకు స్నపనాభిషేకం, ప్రాత:కాలార్చన తదుపరి 9 గంటలకు సర్వదర్శనం, 9 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, సర్వ ప్రాయశ్చిత్త విధులు నిర్వహించి తదుపరి పవిత్ర మాలాదారణ, 12న ఉదయం 4 నుండి సర్వ దర్శనం, పవిత్రోత్సవాల్లో మండపారాధన పూజలు, మూలమంత్ర జపములు, హవనము, సప్తశతి చండీ హోమం, హారతి, మంత్రపుష్పం, 13న ఉదయం 4 నుండి సర్వ దర్శనం, ఉదయం 10 గంటలకు పవిత్రోత్సవాలు పూర్ణాహుతి, కలశోద్వాసన అనంతరం పవిత్రములు విసర్జన కార్యక్రమములు నిర్వహించబడతాయని జాయింట్ కమీషనర్ మరియు ఆలయ ఇవో ధర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



ఆశీర్వచన మండపంలో హైకోర్టు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం మూల నక్షత్రం సందర్భంగా ఉదయం దేవస్థాన యాగశాలలో ఆలయ అర్చకులు వేద పండితులు సరస్వతీ యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# ధర్మవరం - పాకాల సెక్షన్ విద్యుదీకరణ పనులు పూర్తి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మవరం-పాకాల సెక్షన్ పూర్తిగా విద్యుదీకరణ పనులను పూర్తి చేయడం ద్వారా దక్షిణ మధ్య రైల్వే తమ నెట్ వర్క్ విద్యుదీకరణలో మరో మైలురాయి దాటింది. తుమ్మలనంగుట్ట-కలికిరి మధ్య ఉన్న 50 కిలోమీటర్ల చివరి భాగాన్ని పూర్తి చేయడం ద్వారా ధర్మవరం-పాకల సెక్షన్ పూర్తి విద్యుదీకరణకు లక్ష్యాల సాధనకు ఊతం ఇచ్చినట్లైంది. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనలో ముందడుగు వేసినట్లైంది. దీని వల్ల రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోని లోపలి ప్రాంతాలకు విద్యుత్ ట్రాక్షన్ ప్రవేశ పెట్టే సౌకర్యం ఏర్పడింది. దీని వల్ల తిరుపతి, కాట్పాడి, చెన్నై ఆ తర్వాత ప్రాంతాలకు ధర్మవరం, కదిరి, పాకాల మీదుగా వెళ్లే రైళ్లు ఆది నుంచి చివరి వరకు విద్యుత్ ట్రాక్షన్ పైననే నడుస్తాయి. ఆ విధంగా గుంతకల్లు డివిజన్ పూర్తిగా విద్యుదీకరించబడింది. ధర్మవరం-పాకాల విద్యుదీకరణ ప్రాజెక్టులో చివరి భాగం కలికిరి-తుమ్మనంగుట్ట సెక్షన్‌లో ఉన్న 50కిలోమీటర్ల చివరి భాగం కూడా పూర్తయింది. మొత్తం 228 కిలోమీటర్ల పొడవున్న ఈ ప్రాజెక్టును 2017-18 సంవత్సరంలో రూ.253 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేశారు. ధర్మవరం-కదిరి మధ్య ఉన్న 68 కిలోమీటర్ల మార్గం విద్యుదీకరణ 2021 మార్చి నెలలో పూర్తయింది. కదిరి-తుమ్మనంగుట్ట మధ్య ఉన్న 54 కిలోమీటర్ల మార్గం, పాకాల-కదిరి మధ్య ఉన్న 56 కిలోమీటర్ల మార్గం విద్యుదీకరణ 2022 మార్చి నెలలో పూర్తయింది. తుమ్మనంగుట్ట-కలికిరి సెక్షన్‌లో ఉన్న 50 కిలోమీటర్ల నిడివిగల చివరి భాగం విద్యుదీకరణ కూడాపూర్తి చేయడంతో ధర్మవరం-పాకాల విద్యుదీకరణ ప్రాజెక్టు పనులతోపాటు మొత్తం గుంతకల్లు డివిజన్ విద్యుదీకరణ పూర్తయింది. రైల్వే లైన్ల విద్యుదీకరణ వల్ల స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయి. వాటిలో ట్రాక్షన్ విద్యుత్‌ను తరచుగా మార్చకుండా ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్లను నడుస్తాయి. మార్గ మధ్యంలో ప్రయాణికుల, గూడ్స్ రైళ్లను ఆపివేయడం తగ్గిపోతుంది.

(నిలిపివేయడం తగ్గించడం ద్వారా) రైళ్ల సగటువేగం పెరుగుతుంది. విద్యుత్‌తో రైళ్లను నడపడం వల్ల ఇందనం ఖర్చును ఆదా చేయడంతోపాటు పర్యవరణ హితంగా ఉంటుంది. అంకిత భావంతో పని చేసి విద్యుదీకరణ ప్రాజెక్టులను శరవేగంతో పూర్తి చేసిన గుంతకల్ డివిజన్, జోనల్, డివిజన్ స్థాయి విద్యుత్ విభాగం అధికారులను, సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇన్‌చార్జ్ శ్రీ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. మొత్తం మండలంలో విద్యుదీకరణ పనుల వేగానిన పెంచి 2023 సంవతసం చివరిలోగా అన్ని పనులను పూర్తి చేయాలని ఆయన సలహా ఇచ్చారు.




మీడియాతో మాట్లాడుతున్న అనంతవిష్ణు

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా జై మహాభారత్‌పార్టీ

### పార్టీ అధినేత భగవాన్ శ్రీ అనంతవిష్ణు ఉద్ఘాటన

**విజయవాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తాము నూతన పార్టీని ప్రారంభించినట్లు పార్టీ ఫౌండర్ భగవాన్ శ్రీ ఆదివిష్ణు తెలిపారు. మంగళవారం విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యనిషేధం అమలు, అర్హులైన పేదలందరికి 200 గజాల ఇళ్ళస్థలం, ప్రతి ఇంటికి రు.50లకే గోబర్ గ్యాస్ అందించేలా ఏర్పాటు చేస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భారతదేశంలోనే నెంబర్ వన్‌గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతామన్నారు. పన్ను భారాల తగ్గింపు, రాష్ట్రవ్యాప్తంగా ఉచిత వైద్యం, మందుల పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ ఉచితంగా చేపడతామన్నారు.

ఇక దేశవ్యాప్తంగా తాము అన్ని లోక్‌సభ స్థానాలకు పోటీ చేసి గెలిచిన వెంటనే జాతీయ నిరుద్యోగ నిర్మూలన, జాతీయ నదుల అనుసంధానం, కనీస మద్దతు ధరలను ప్రవేశపెడతామన్నారు. నేరాలను అదుపు చేసి నేరరహిత వ్యవస్థను నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర

**పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆదివాసీలకు నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, దళితుల హక్కులు పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టామన్నారు. గిరిజన జీవన విధానం స్థితిగతులపై ఐక్యరాజ్య సమితి అధ్యయనం చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని జరుపుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గిరిజనులు అభివృద్ధికి సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం, ఆర్థిక న్యాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. 27 లక్షల 39 గిరిజన మహిళలు ఆర్థిక సాధికారత సాధించడానికి రూ.1 లక్ష 60 వేల కోట్లకు పైగా నగదు బదిలీ చేశారని అన్నారు. గిరిజన రైతుల సాగులో ఉన్న భూములకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. బంజరు భూములు సాగుచేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రతి గ్రామానికి రహదారులు నిర్మించడానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మనబడి నాడు నేడు కింద గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆధునీకరించి అధునాతన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గిరిజన హక్కులు చట్టాలు పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్‌లో మిన్నగా ఉందన్నారు. భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలు చేశామని, గిరిజన హక్కుల విషయంలో రాజీ పడేది లేదన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ గిరిజనులను ఆదుకున్న దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను సంపూర్ణంగా అమలు చేస్తున్నారన్నారు. వైస్సార్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుంటున్నారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గిరిజనులను గురించి, గిరిజనుల కోసం ప్రత్యేకంగా మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పాడేరులో రూ.500 కోట్లతో వైద్య కళాశాల, పార్వతీపురంలో ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మిస్తున్నారన్నారు. 2014లో పార్టీ అధికారంలోకి రాలేకపోయినా గిరిజనులు జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారని పేర్కొన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి గిరిజనులు చేసిన సహకారం మరువలేనిదని అందుకు సీఎం గిరిజనులను అన్ని విధాలా ఆదుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇందులో భాగంగా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.14 వేల కోట్లు గిరిజనాభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. 1.50 లక్షల కుటుంబాలకు 2.50 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. రూ.8 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలను గిరిజనులకు అందించామన్నారు. సభాధ్యక్షురాలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జై ఆదివాసీ అంటూ ఆమె ప్రసంగాన్ని ప్రారంభించారు. గిరిజనుల ఆచార సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు భిన్నంగా ఉంటాయన్నారు. ప్రపంచంలోని 90 దేశాలలో 37 కోట్ల ఆదివాసీలు ఉన్నారని చెప్పారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, కొమరంభీమ్, గాంధీల్లుదొర, గాంగంటందొర, మల్లికామయ్య, పందువలల్ పోరాట స్ఫూర్తిని మన్యం స్మరించుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకోసం నిరంతరం కృషి చేయాలన్నారు. చింతపల్లి మండలం తాజంగిలో రూ.35 కోట్లతో స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మిస్తున్నామన్నారు. అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టం, పీసా చట్టం పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ఆచార వ్యవహారాలు, హక్కులు, చట్టాలు, వ్యవహారశైలి, జీవన విధానం తెలియజేయడానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యులు కుంజా రవిబాబు మాట్లాడుతూ ప్రపంచంలో 70 దేశాలలో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గిరిజన నేతలు స్మరిస్తూ సాగరి రామచంద్రరావు, బరిడి డేవిడ్, మామిడి చంద్రరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల దండే, సంచాలకులు ఎం.జాహ్నవి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్, ఐటిడిఏ పీ.ఓ. రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, ట్రైకార్ ఎండి ఇ.రవీంద్రబాబు, జీసీసీ ఎండి సతీష్ కుమార్, టీసీ టిఆర్‌ఎం ఇ.డి.చినబాబు, జీసీసీ ఛైర్ పర్సన్ శోభ స్వాతిరాణి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింహారావు, మాజీ ఎంఎల్‌సీ సూర్యనారాయణరాజు, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, చింతల వీధి సర్పంచ్ వంతల సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 121.57 | 78,056 | 1,25,000 |
| నారాయణపూర్ | 37.64 | 34.82 | 1,35,000 | 1,42,648 |
| ఉజ్జయిని | 117.24 | 110.29 | 7,000 | 535 |
| జూరాల | 9.66 | 8.80 | 58,000 | 73,409 |
| తుంగభద్ర | 105.86 | 101.77 | 1,38,029 | 1,59,221 |
| శ్రీశైలం | 215.81 | 214.36 | 1,89,967 | 2,02,812 |
| నాగార్జునసాగర్ | 312.05 | 272.45 | 1,83,563 | 31,507 |
| మూసీ | 4.46 | 2.87 | 7,798 | 6,805 |
| పులిచింతల | 45.77 | 40.68 | 40,757 | 36,965 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 97.78 | 17,380 | 5,987 |
| సింగూరు | 29.91 | 28.20 | 6,301 | 3,235 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 8,800 | 8,800 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.38 | 43,150 | 30,186 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 11,148 | 13,021 |
| దిగువ మానేరు | 24.07 | 21.15 | 21,277 | 21,277 |
| కడెం | 7.60 | 4.24 | 11,736 | 1,900 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.87 | 1,37,454 | 1,18.871 |

# నకిలీ విత్తన కేసుల్లో 75 లైసెన్స్‌లు రద్దు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ, నాసి రకం విత్తనా లకు సంబంధించి 75 లైసెన్స్‌లు రద్దు చేశారు. గత ఐదేళ్లల్లో ఏడాదికి సగటున 10 వేల చొప్పున 50 వేల కేసులను నమోదు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా కలిగి ఉంది. ఇందులో భాగంగా 48 వేల కేసులు నమోదు చేశారు. వీటిలో నాణ్యత లేని విత్తనాలకు సంబంధించి 1,250 కేసులు పెట్టా రు. ఈ ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన దాడుల్లో 350 కోట్ల రూపాయల విలువైన విత్తనాలను పట్టుకున్నారు.

అయితే వీటిలో సీజ్ చేసిన విత్తనాల విలువ కేవలం 75 కోట్ల రూపాయలు మాత్రమే కావడం విశేషం. అలాగే వెయ్యి మందిని అరెస్ట్ చేయగా, వీరిలో 750 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు అన్యాయం

# టిడిపితోనే గిరిజన సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

### టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

**మంగళగిరి, ఆగష్టు 9, ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందని టిడిపితోనే గిరిజన సంక్షేమం అభివృద్ధి సాద్యం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఎస్టీసెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రతి గిరిజనుడికి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు, ఆ హక్కుల అమలుపట్ల వారిలో నమ్మకం కల్పించేందుకు వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇలాంటి దినోత్సవాలు జరుపుకోవాలన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 14సూత్రాలతో గిరిజనాభివృద్ధి ప్రణాళిక తయారుచేశారు. ఆ తర్వాతనే గిరిజన ప్రాంతాల్లో అనేక మౌలిక వసతులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. గిరిజనులకు న్యాయం చేయలేని జగన్‌రెడ్డి సీఎం పదవిలో కొనసాగే అర్హత లేదు. గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకోడానికి ప్రైవేటు కంపెనీలకు అనుమతులిచ్చిన ఘనత జగన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డిదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

--గిరిజనుల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్ళలో రూ.14,210కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.

--గోరంట్ల మాధవ్ వ్యవహారంపై :

వైసిపీ ప్రభుతా ్వన్ని ,జగన్‌రెడ్డిని వారి మంత్రులను ఎంపిలను చూస్తూ సిగ్గేస్తుంది. అత్మాభిమానంతో రాజకీయాలు చేయాలి కానీ,నేడు సిగ్గులేని వాళ్ళందరూ రాజకీయాల్లోకి వచ్చారు,చేసిన తప్పు తెలుసుకొని తప్పకోకుండా కుల,మతాల మద్య చిచ్చు పెటా ్టలని చూస్తున్నారు..జగన్‌రెడ్డి ఊరికో ఆంబోతును తయారుచేస్తున్నాడు,.ఆ ఆంబోతులంతా బట్టలిప్పి సమాజంలో తిరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోవాలా? ఒక ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా తమ వారు తప్పుచేస్తే పిలిచిన మందలించాలి,తప్పును సరిచేయాలిన పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి జగన్‌రెడ్డి అటువంటి పనిచేయకపోవడతో ఆ ఆంబోతులంతా ఆడబిడ్డలపై పడే పరిస్థితికి వచ్చారు.గిరిజనులు భయపడాల్సిన అవసరం లేదు,మీకు తెలుగుదేశం పారీ అండగా ఉంటుంది.రాష్ట్ర పునర్మిణం కోసం భావితరాల భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీ మళ్ళీ అధికారంలోనికి రావాల్సిన అవసరం ఉంది.అనంతపురంలో ఒక యువతిని ముగ్గురు అత్యాచారం చేశారు.బాధిత యువత వాళ్ళకు భయపడి పొరుగు రాష్ట్రమైన కర్నాటక నుంచి కేసు పెట్టారు.నంధ్యాలలో కానిస్టేబుల్ ని ఓ రౌడీషీటర్ చంపాడు.మహిళా హోంగార్డులపై ఎస్సై లైంగిక వేదింపులకు పాల్పడ్డాడు.అసలు రాష్ట్రంలో పరిస్థితి చూస్తూ ఆందోళన కలుగుతోంది.వీటిపై నేను మాట్లాడితే నాపై ఎదురుదాడిచేస్తారు.వాళ్ళ దాడికి నేను భయపడతానా? సాక్షిలో పనిచేసే గుమాస్తా నన్ను విమర్శిస్తున్నారు.ఒక్కసారి కూడా ఏ ఎన్నికల్లో గెలవని సాక్షి గుమాస్తా 7సార్లు గెలిచిన నన్ను విమర్శించే పరిస్థితి,ఆదివాసీలకు రాజకీయంగా గుర్తింపు తీసుకొస్తాం అందరం కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి.టిడిపి అధికారంలోనికి వస్తేనే ఆదివాసీల సంక్షేమం,రాష్ట్రాభివృద్ధి సాద్యమని చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు,పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు,ఎస్సీ,ఎస్టీ నాయకులు కత్తి పద్మా,నరహరిప్రసాద్,దారు నాయక్,25పార్లమెంట్ ఎస్టీసెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీనే

### కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలిచ్చి వారి ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ అన్నారు. మంగళవారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కోఠి బస్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, అబుల్ కలాం ఆజాద్ వంటి ఎంతో మంది నేతలు పోరాడి బ్రిటీష్ దొరలను పారద్రోలారని చెప్పారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి తరం నాయకులు కృషి చేస్తేనే దేశం అభివృద్ధి చెంది ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయన్నారు.

**కాంగ్రెస్‌లో యువజన విభాగం కీలకపాత్ర : శివసేనారెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం కీలక పాత్ర పోషిస్తుందని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి అన్నారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా కి బోల్ అనే కార్యక్రమం ద్వారా అధికార ప్రతినిధులుగా ఉన్న వారికి అవకాశం కల్పిస్తామన్నారు. తెలంగాణలో అత్యధికంగా అధికార ప్రతినిధులు ఉన్నారనీ, మన రాష్ట్ర ఇంచార్జిలుగా ముగ్గురు ఉన్నారని తెలిపారు.

# బోడుప్పల్‌లో ఎమ్మెల్యే స్టిక్కర్ వాడుతున్నా పట్టించుకోని అధికారులు!



బోడుప్పల్‌లో ఎమ్మెల్యే సిక్కర్ వేసిన వాహనం

**బోడుప్పల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల కార్లకు మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటంతో వివాదంగా మారిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో నేను పడేసినస్టిక్కర్ వారు వాడుకుంటే తనకు సంబంధంలేదని అన్నారు. పైవివాదం అలా ఉండగా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 1వ డివిజన్‌కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్ వాహనానికి కూడా (టిఎస్ 08 ఎఫ్‌వి 1116) మంత్రి మల్లారెడ్డికి సంబం ధించిన స్టిక్కర్ ఉండటంస్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ స్టిక్కర్ మంత్రి మల్లారెడ్డి ఇచ్చారా లేక జిరాక్స్ కాపీ అతికించారా అనేది తేలాల్సి ఉంది. ఎమ్మెల్యే స్టిక్కర్లు వారి వాహనాలకు మాత్రమే వాడాలని కఠిమైన నిబంధనలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. కొన్ని రోజుల క్రితం నగరంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ పెట్టి తనికీలు చేసినప్పటికీ అటు ఎమ్మెల్యేలలోను, ఇటు వాటిని ఉపయోగించే వారిలోను మార్పు రాకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా స్టిక్కర్లు వాడుతున్న వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. గడువు ఉన్న స్టిక్కర్లను కొందరు వాడుతుండగా గడువు తీరిన స్టిక్కర్లను మరి కొందరు వాడుతున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన ఒక కార్పోరేటర్ గడువు తీరిన స్టిక్కర్‌ను వాడు తున్నారు. ఇలాంటి స్టిక్కర్లను అధికారులు ఎందుకు గుర్తించడంలేదని చర్చ జరుగుతుంది.

**సైరన్ వాహనాల సంగతేమిటి?**

బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లలో అనేక మంది తమ వాహనాలకు సైరన్ వాడుతున్నారు. పైలట్ వాహనాలకు, అంబులెన్సులకు మాత్రమే వాడవలసిన సైరన్లను ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా ఉపయోగిస్తున్నారు. సైరన్లను సంబంధిత అధికారుల సమక్షంలోనే వాడుతున్నా పట్టించుకోవడంలేదు. పలు ఫార్చునర్, ఇన్నోవా వాహనాలతోపాటు కొన్ని బ్రెజా వంటి వాహనాలవారు సైతం సైరన్లను ఉపయోగిస్తున్నారు. సైరన్ వాడటం ఫ్యాషన్‌గా మారింది.

# ఆరూర్ గ్రామం నుండి 75 కిలోమీటర్ల పాదయాత్ర

### ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలంలోని ఆరూర్ గ్రామం నుండి 75 కిలోమీటర్ల పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కుమార్తె జయరెడ్డి, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను తరిమికొట్టి 75సంవత్సరాలు పూర్తయిందని, అహింస మార్గంలో మహాత్మాగాంధీ స్వాతంత్ర పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారన్నారు. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి పిలుపు మేరకు 75మందితో 75కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, అంబెద్కర్, సర్దార్ వల్లభాయ్‌పటేల్ మరెందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే మనకు వచ్చిన స్వాతంత్రం అన్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ ఆహింస మార్గంలో రక్తం చిందకుండా, ప్రాణాలు పోకుండా స్వాతంత్ర ఉధ్యమం చేసి బ్రిటిష్ వాళ్ళను దేశం నుండి తరిమికొట్టారు. దేశంలో ఒక స్వయం పరిపాలన సాగాలి, ఓటు హక్కు ద్వారా అది సాద్యమని తీసుకువచ్చిన మహా వ్యక్తి గాంధీ అని కొనియాడారు. స్వాతంత్ర ఉధ్యమంలో గాంధీ, నెహ్రులు 15సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారని, ఇందిరగాంధీ అనేక మంది మహానుభావులు సైతం అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక గాంధీ గ్రామ స్వరాజ్యం రావాలని కోరుకున్నారన్నారు. ఈ రోజు దేశంలో టెక్నాలజీ వచ్చింది అంటే అది రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ వల్లేనన్నారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలు

### అన్ని జిల్లాల్లో పాల్గొన్న ముఖ్య నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఎఐసిసి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలు ప్రారంభించారు. క్విట్ ఇండియా దినోత్సవం నుంచి స్వాతంత్ర్య దినోత్సవం వరకు కాంగ్రెస్ నేతలు ఈ పాదయాత్రలు కొనసాగించనున్నారు. ఈ పాదయాత్రలలో భాగంగా ఖమ్మం జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కరీంనగర్ జిల్లాలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఆలంపూర్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల్ జిల్లాలో మాజీ ఎంపి మల్లు రవి, నిర్మల్ జిల్లాలో ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డితో పాటు జిల్లాలలో ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిందని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్య తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ నవభారత నిర్మాణం చేసి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను జాతికి అంకితం చేస్తే ప్రస్తుత ప్రధాని మోదీ వాటిని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని దేశ ప్రజల్లో రగిలించడమే తమ ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర లక్ష్యమని పేర్కొన్నారు.

# నేటితో ముగియనున్న టెన్త్, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(బుధవారం)తో ఇంటర్మీడియట్, 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియనున్నాయి. ఎస్ఎస్‌సీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ప్రకటించారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారంతోనే ప్రధాన పరీక్షలు ముగియగా.. గత మూడు రెండు రోజులుగా ఓఎస్ఎస్ పరీక్షలు జరుగుతున్నాయి. నేటితో పరీక్షలు ముగియనున్నాయి. వారం రోజుల్లో మూల్యాంకనం ప్రారంభం కానుంది.

**ఇంటర్ పరీక్షలు పూర్తి**

రాష్ట్రంలో మే నెలలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం ఆగస్టు 1 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా.. నేటితో ముగియనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 3.55 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 855 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేటితో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియనున్నాయి. 13 నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుంది. 3 విడతల్లో మూల్యాంకనం కొనసాగనుంది.



# బిసి కులగణన చేపట్టకపోతే బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

### జంతర్‌మంతర్ వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మేమెంత ఉన్నామో మాలెక్కలు తేల్చాలని దేశంలోని డైబ్బై కోట్ల మంది బిసిలు అడుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వ పెద్దలు మాత్రం కేంద్ర క్యాబినేట్‌లో బిసిలకు 27మందికి అవకాశం కల్పించామని లెక్కలు చెబుతున్నారని కుల గణన చేపట్టకపోతే బిజెపి భారీ ముల్యం చెలినంచాల్సి వస్తుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ, ఏపీ,ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన వందలాదిమంది బిసిలు "మహాధర్నా" నిర్వహించారు. ఈధర్నాకు బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, తెలంగాణ యువజన అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ అధ్యక్షతన జరిగింది. దీనికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఏపి అధ్యక్షులు కేశనశంకర్‌రావు, మాజీ ఓబిసి పార్లమెంట్ ఫోరం అధ్యక్షులు వి.హనుమంతరావు హాజరయ్యారు. ఈసందర్భంగా విహెచ్ మాట్లాడుతూ బిసి ప్రధాని నరేంద్రమోదీకి బిసి డిమాండ్లు పరిష్కరించాలని ఉన్నపటికీ ఆర్ఎస్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిసిలు పార్టీలకు అతీతంగా ఉద్యమం ఉదృతం చేస్తేస్తే కేంద్రానికి సెగ తగులుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కేశన శంకర్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయింపు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.



ప్రజాప్రస్థానం పాదయాత్ర కొడంగల్ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

- ప్రజాసమస్యలపై పోరాడేందుకుకే పాదయాత్ర
- ప్రజాప్రస్థాన పాదయాత్రలో వైఎస్ షర్మిల

**కొడంగల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన అన్ని వర్గాలకు మోసం జరుగుతున్న దని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు.ప్రజాప్రస్థాన పాద యాత్రను ఆమె మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నుంచి ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతు కేసీఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 4లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. గోల్కొండ సిపాయి గోడ కడితే కోడిగుడ్డు తగిలి గోడ కూలిందన్న చందంగా కేసీఆర్ సిపాయి మెగా కృష్ణారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు కడితే మూడేళ్ళలో మునిగిపోయిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఎన్ని బహుబలి మోటర్లు పెడితే ఏం లాభమన్నారు.కనీసం ప్రొటెక్షన్ వాల్ కూడా సరిగ్గా కట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోతే కనీసం చర్యలు లేవన్నా ఆమె అన్ని ప్రాజెక్టులు మెగా కంపెనీకే ఇస్తున్నారని ఆరోపించారు.మెగా క్రిష్ణారెడ్డి కేసీఆర్ మనిషని కమీషన్‌ల కోసమే దోస్తీ మెగాకి కేసీఆర్ అన్ని ప్రాజెక్టులు ఇస్తున్నారని బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి అయ్యిందని ఎద్దేవా చేశారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుంటే ప్రతిపక్షాలు ప్రశ్నించడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి జంప్ అవుతూన్నరని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ వ్యభిచారం చేస్తుండగా బీజేపీ ఉద్యోగాలు ఇస్తా ్తమని మోసం చేసిందన్నారు.విభజన హామీలు ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు.వైఎస్ఆర్ కేవలం 5 ఏళ్ళు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నా ఏ ముఖ్యమంత్రీ చేయని అద్భుత పథకాలు అమలు చేసి చూపించారన్నారు. రుణమాఫీ అమలు,రైతుకు అండగా నిలిచారని గుర్తు చేశారు.అలాగే పేదింటి అడబిడ్డల ఉచిత చదవులకు ఫీజు రీయంబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలు చేసి చూపించారన్నారు.46లక్షల మంది పేద వాళ్ళకు పక్కా ఇళ్ళు కట్టించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు.కానీ ప్రస్తుత సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీ మోసమేనన్నారు.డబుల్‌బెడ్ రూం,రుణమాఫీ,3 ఎకరాల భూమి,పోడు పట్టాలు,ఉచిత ఎరువులు,57 ఏళ్ళకే పెన్షనులు అంటూ ప్రజలను కేసీఆర్ మోసం చేయడమే తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదన్నారు.పాలమూరు వలసల జిల్లా కావడంతో వైఎస్ ఈ జిల్లాను సస్యశ్యామలం చేయాలనుకొని జలయజ్ఞన ద్వారా నెట్టంపాడు,కల్వకుర్తి,భీమా,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు పునాదువేసి 90 శాతం పనులు చేస్తే మిగిలిన 10 శాతం పనులు 8ఏళ్లలో సీఎం కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. కేసీఆర్‌కు పాలమూరు జిల్లాపై ప్రేమలేదని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును వైఎస్ఆర్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టని జూరాల నుంచి నీళ్లు తెచ్చి ఎత్తిపోయాలని వైఎస్ఆర్ చూశారని,అలాంటి ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో వేల కోట్ల కమీషన్‌లు దిగమింగుతూ 2 టీఎంసీలున్న ప్రాజెక్టును ఒక టీఎంసీకి తగ్గించి 35వేల కోట్ల ప్రాజెక్టు వ్యయాన్ని 55వేల కోట్లకు పెంచారని ఆరోపించారు.కమీషన్‌లు తిన్నా ప్రాజెక్టు పనులు నేటికి ఒక్క అడుగు ముందుకు పడడం లేదని లేదన్నారు.కొడంగల్ ప్రజలు చాలా తెలివైన వారని ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌ను ఓడించారని,మొహం చెల్లని మొఖాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అధ్యక్షుడిని చేశారని ఎద్దేవా చేశారు.ఇంట గెలిచి రచ్చ గెలువాలని,కొడంగల్‌లో మొఖం చెల్లని రేవంత్‌రెడ్డి మొఖం రాష్ట్రం మొత్తం చెల్లుతుందా అని ప్రశ్నించారు.ఒక దొంగ పోయాడు అనుకుంటే..ఇంకో దొంగ చేతిలోకి వచ్చిందని,ఇప్పుడున్న కొడంగల్ దొంగ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అక్రమ సంపదన,,ల్యాండ్ సెటిల్‌మెంట్స్‌లకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకే వైఎస్ఆర్ బిడ్డగా పాదయాత్ర చేపట్టినట్లు చెప్పుకొచ్చారు.కాగా వైఎస్ షర్మిల పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మద్దతు తెలుపుతు సభలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.సమావేశంలో వైఎస్‌టీపీ జిల్లా అధ్యక్షులు తమ్మళి బాల్‌రాజ్‌తో పాటు ఆ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.




# టాప్‌టెన్‌లో భారత్ మహిళా క్రికెటర్లు

## ఐసిసి ర్యాంకుల్లో టీమిండియా జోరు

**న్యూఢిల్లీ:** కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అంచనాలకు మించి రాణించిన భారత మహిళల క్రికెట్‌జట్టు ఫైనల్‌లో బోల్తాకొట్టింది. అయినా కూడా ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు ముందంజలో ఉన్నారు. కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్ జట్టుకు సిల్వర్ మెడల్ లభించింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. ప్లేయర్ల ఐసిసి ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లుముందంజలో ఉన్నారు. స్మృతి మంధాన, షెఫారీవర్మ మాత్రమే డ్రాప్ అయ్యారు. టాప్‌టెన్ ర్యాంకుల్లోకి భారత ప్లేయర్లు దూసుకుపోయారు. బార్బడోస్‌తో జరిగిన గ్రూప్‌దవ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన ఫాస్ట్‌బౌలర్ రేణుకసింగ్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసింది. ఓవరాల్‌గా కామన్వెల్త్‌గేమ్స్‌లో ఆమె 11 వికెట్లు తీసింది. దాంతో ర్యాంకింగ్స్‌లోనూ ఓ పది స్థానాలు ఎగబాకి టాప్20లో తొలిసారి ఛాన్స్ సాధించింది. ఇక జెమీమా రోడ్రిగ్స్ కామన్వెల్త్‌గేమ్స్‌లో మొత్తం 146 పరుగులుచేసి టాప్‌టెన్‌లోకి వచ్చింది. 2021 అక్టోబరు తర్వాత జెమీమా టాప్‌టెన్‌లో నిలవడం ఇదే తొలిసారి.

కామన్‌వెల్త్‌లో అంచనాలు అందుకోలేకపోయిన ఓపెనర్ స్మృతి మంధాన రెండుస్థానాలు దిగజారి నాలుగోర్యాంక్‌లోనిలిచింది. షెఫాలివర్మకూడా ఆరోస్థానానికి పడిపోగా దీప్తిశర్మ మాత్రం రెండు స్థానాలు పైకి ఎగబాకి 36వ ర్యాంక్‌ని సాధించింది ఎడమచేతివాటం స్పిన్నర్ రాధాయాదవ్ 14 వస్థానానికి చేరింది.

# అంపైరింగ్ దిగ్గజం రూడీ కోర్జెన్ కన్నుమూత



**జోహాన్స్‌బర్గ్:** క్రికెట్‌లో దిగ్గజ అంపైర్ అస్తమించాడు. దక్షిణాఫ్రికాకు చెందిన మాజీఅంపైర్, ఐసిసి ఎలైట్ ప్యానల్ మాజీ అంపైర్ రూడీ కోర్జెన్(73) రోడ్డుప్రమాదంలో మరణించాడు. రివర్‌డేల్‌లోని గోల్ఫ్‌కోర్స్ నుంచి ఆతడు ఇంటికి బయలుదేరగా విధి వక్రీకరించింది. మార్గమధ్యంలోనే ఆయన కారు ఘోరప్రమాదానికి గురయి అక్కడికక్కడే రూడీ మరణించారు. ఆయన సన్నిహితులు మరో ఇద్దరు కూడా చనిపోయారు. 1981లో రూడీ కోర్జెన్ తన అంపైరింగ్ కెరీర్‌ను ప్రారంభించారు. ఐసిసి 1992 కోర్జెన్‌ను ఫుల్‌టైమ్ అంపైర్‌గా నియమించగా అప్పటినుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో అంపైరింగ్‌లో రాణించాడు. 1992లో తొలిసారి దక్షిణాఫ్రియా భారత్‌లమధ్య జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించాడు. ఆమ్యాచ్‌లోనే రనౌట్ విషయంలో తొలిసారి రీప్లే ప్రవేశపెట్టారు. సుమారు 108 టెస్టులు, 2న09 వన్డేలు, 14 టి20లకు ఆతడు అంపైరింగ్ బాద్యతలునిర్వహించాడు. 2003, 2007 ప్రపంచకప్ టోర్నీల్లో కోర్జెన్ థర్డ్ అంపైర్‌గా వ్యవహరించాడు. ఇక రూడీ కోర్జెన్‌మృతిపట్ల ఐసిసి అధికారులతోసహా క్రికెట్ దిగ్గజాలు నివాళులర్పించారు. దక్షిణాఫ్రికా బోర్డు అధికారులు క్రికెటర్లు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

# లార్డ్స్ స్టేడియంలో బిజినెస్ దిగ్గజాలతో రవిశాస్త్రి




**ముంబై:** రిలయన్స్ ఛైర్మన్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీఓనర్ ముకేష్ అంబాని, గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్‌తోకలిసి టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి లార్డ్స్ క్రికెట్‌గ్రౌండ్‌లో మ్యాచ్‌చూస్తూ కనిపించారు. దిమెన్స్ హండ్రెడ్2022లోభాగంగా ఆతిథ్య లండన్‌స్పిరిట్, మాంచెస్టర్ ఒరిజినల్స్‌మధ్య జరిగినమ్యాచ్‌ని చూడటానికి అంబాని, పిచాయ్ లార్డ్స్ క్రికెట్ స్టేడియంకు వచ్చారు. ఇక వీరితోపాటు రవిశాస్త్రి కూడా కలిసి మ్యాచ్ ఆస్వాదించారు. ఈమేరకు ఒక ఫోటోను రవిశాస్త్రి తన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఈఫోటోకు క్యాప్షన్‌గా హోంఆఫ్‌క్రికెట్‌గా పిలిచే లార్డ్స్ స్టేడియంలో ముఖేస్ అంబాని,సుందర్‌పిచాయ్‌తోకలిసి ది హండ్రెడ్ లీగ్‌మ్యాచ్‌ను స్కైక్రికెట్‌బ్రాడ్‌కస్టర్ తరపున ఆస్వాదిస్తున్నా అని ట్యాగ్‌చేసాడు. ప్రస్తుతం రవిశాస్త్రి కామెంట్రీకోసం యుకెలో ఉన్నారు. ఆతడు స్కైస్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టర్‌గా పనిచేస్తున్నారు. ముకేష్ అంబాని సుందర్‌పిచాయ్‌లు వ్యక్తిగత కారణాలో, వ్యాపారం కోసమే యుకె వచ్చినట్టున్నారు. అంబాని పొలార్డ్ 600వ మ్యాచ్‌కోసం వచ్చినట్లు టాక్. ముంబయి ఇండియన్స్ తరపున కీలక ప్లేయర్‌గా పొలార్డ్ ఉన్నాడు. ఇక గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్ క్రికెట్‌కు వీరాభిమాని. 2019లో జూన్30న ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్ వర్సెస్‌భారత్ మధ్య జరిగినప్రపంచకప్ లీగ్‌మ్యాచ్‌కు స్టాండ్స్‌లో మాస్టర్‌బ్లాస్టర్ సచిన్‌టెండూల్కర్‌తోకలిసి హాజరయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే లండన్‌స్పిరిట్ దిహండ్రెడ్ 2022లో రెండో విజయం నమోదుచేసింది. లండన్ జట్టు నిర్ణీత 100 బంతుల్లో ఆరువికెట్లునష్టానికి 160 పరుగులు స్కోరుచేసింది. ఓపెనర్ జాక్‌క్రాలే 34 బంతుల్లో 41పరుగులు పవర్ హిట్టర్ కీరన్ పొలార్డ్ 11 బంతుల్లో అజేయంగా 34 పరుగులు కెప్టెన్ ఇయాన్‌మోర్గాన్ 26 బంతుల్లో 37 పరుగులుచేసారు. ఇక ఛేదనకు దిగిన మాంచెస్టర్ 108 పరుగులుమాత్రమేచేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ 34 బంతుల్లో 36 పరుగులుచేసాడు. స్కిప్పర్‌జోస్‌బట్లర్‌కేవలం ఆరుపరుగులేచేసాడు. త్వారా లండన్‌స్పిరిట్‌జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం లండన్ నాలుగపాయింట్లతో పట్టికలో ఒకటోస్థానంలో నిలిచింది.

## టి20 ఎంపిక చేయకపోవడంపై

# గబ్బర్ అసహనం



**న్యూఢిల్లీ:** భారత సెలక్టర్ల తీరుపై శిఖర్‌ధావన్ పెదవి విరిచాడు. టి20 జట్టులో తనపై వేటు ఎందుకువేసారో తెలియదని చెప్పాడు. ఏడాద ఇకాలంగా టి20 స్క్వాడ్‌లో శిఖర్‌ధావన్ కనిపించడంలేదు. కానీ వన్డేల్లో మాత్రం ఆతనికి కెప్టెన్‌గా ఛాన్స్‌వస్తోంది. అలాగని టి20 జట్టులో స్థిరమైన ఓపెనర్లు ఉన్నారా అంటే లేనేలేరు. ఇటీవల వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లోరోహిత్‌శర్మకి జోడీగా సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్‌గా వచ్చాడు.

వాస్తవానికి సూర్యకుమార్‌ప్రొఫెషనల్ ఓపెనర్‌కాదు. మిడిలార్డర్ బ్యాటర్ కానీ వేరే ఛాన్స్‌లేకనే ఆతనితో ప్రయోగంచేసారు.

ఆసియాకప్‌కోసం ఈనెల 27నుంచి సెప్టెంబరు 11వరకూ జరిగే టోర్నీలో భారత జట్టుని ఎంపికచేసిన సెలక్టర్లు ఓపెనర్లుగా రోహిత్‌వర్మ, కెఎల్‌రాహుల్‌ని ఎంపికచేసారు. రాహుల్ ఐపిఎల్ 2022 తర్వాత మ్యాచ్‌లు ఆడిందిలేదు. శిఖర్‌ధావన్ మాత్రం టి20లకు దూరం అయినా వన్డేల్లో రెగ్యులర్గఆ ఉన్నాడు. విండీస్‌పై ఇటీవల కెప్టెన్‌గా గెలిపించేప్రదర్శన కూడా చూపించాడు. ఆసియాకప్‌టీమ్ ఎంపికసమయంలో ఆతనిపేరు పరిగణనలోనికి తీసుకోలేదు. ఎంపిక కాకపోవడానికి తనకు కారణం తెలియదని, భారత్ టి20 జట్టుకి ఆడి చాలారోజులౌఐంది. రీఎంట్రీకోసం ప్రతి ఛాన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పాడు. ఐపిఎల్, దేశవాళీ క్రికెట్‌తోపాటు వన్డేల్లోకూడా మంచి ప్రదర్శన ఇచ్చానని శిఖర్‌ధావన్ చెప్పాడు. గబ్బర్‌చివరిసారిగా 2021జులై 29న అంతర్జాతీయ టి20మ్యాచ్ ఆడాడు.

# హెడ్‌కోచ్‌పదవికి లీసా కీట్లీ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్‌మహిళల జట్టు ప్రధానకోచ్ లీసా కీట్లీ సంచలన నిర్ణయం ప్రకటించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఇంగ్లండ్ ఓటమికి నైతిక బాద్యత వహిస్తూ తన హెడ్‌కోచ్‌పదవికి కీట్లీ రాజీనామాచేయాలని నిర్ణయించుకుంది. లీగ్‌మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ అద్భుతంగా ఆడినా సెమిఫైనల్‌లో భారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయింది.అలాగే న్యూజిలాండ్‌తోజరిగిన కాంస్యపతకపోరులోనూ ఇంగ్లండ్ ఓటమిమూటగట్టుకుంది. దీనితో స్వదేశంలో కామన్వెల్త్‌గేమ్స్ జరిగినప్పటికీ క్రికెట్ విభాగంలో పతకం సాధించకుండానే ఇంగ్లండ్ తమ ప్రయాణాన్ని ముగించింది. కాగా కీట్లీ రెండున్నరేళ్లపాటు ఇంగ్లండ్‌జట్టుకు కోచ్‌గా పనిచేసింది. ఆమెనేతృత్వంలో ఇంగ్లండ్‌జట్టు ఎన్నో అద్భుతమైన విజయాలుసాధించింది. ముఖ్యంగా మహిళల ప్రపంచకప్ 2022లో ఇంగ్లండ్‌ఫైనల్‌కు చేరడంలో ఆమె కీలకపాత్రపోషించింది. ఇక కీట్లీకు కోచ్‌గా సెప్టెంబరులో జరగనున్న ఇంగ్లండ్‌భారత్ సిరీస్ చివరిది కానున్నది. ఈ సిరీస్‌తర్వాత ఆమె తన బాద్యతలనుంచి తప్పుకోవాలనినిర్ణయించుకుంది.

# కామన్వెల్త్ విజేతలకు కోహ్లీ ప్రశంసలు



న్యూఢిల్లీ: కామన్వెల్త్‌క్రీడల్లో పతకాలు సాధించిన భారత అథ్లెట్లపై టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ప్రశంసలు కురిపించాడు. మంచి ప్రదర్శనతో దేశానికి గొప్ప పురస్కారాలు అందించారని, యావత్‌దేశం గర్విస్తున్నదని ట్వీట్‌చేసాడు. జులై 29నుంచి ఆగస్టు 8వరకూ జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 22 స్వర్ణపతకాలు, 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు లభించాయి. మొత్తం 61 పతకాలతో పట్టికలో నాలుగోస్థానంలోనిలిచింది. ఈనేపథ్యంలోనే భారత క్రీడా బృందానికి సోషల్‌మీడియాలో అభినందనలు వెల్లువెత్తాయి. విరాట్‌కోహ్లీ ట్విట్టర్‌వేదికగా తన అభినందనలు తెలిపాడు. కామన్వెల్త్‌క్రీడల్లో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు. మిమ్మల్నిచూసి మేం గర్విస్తున్నాం జైహింద్ అంటూ కోహ్లీ పతకధారుల ఫోటోను షేర్‌చేసాడు. ఇదిలా ఉంటేఆసియా కప్ 2022 టోర్నీకి కోహ్లీ తిరిగి భారత జట్టులో ఎంట్రీ ఇస్తున్నాడు. ఇన్నాళ్లు విశ్రాంతిపేరిట జట్టుకు దూరంగా ఉన్న ఈ స్టార్‌బ్యాటర్ ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న మెగా ఈవెంట్‌కు ఎంపికైన జట్టులోసభ్యుడిగా ఉన్నాడు. చాలాకాలంగా సెంచరీచేయలేకపోయిన కోహ్లీ ఈటోర్నీలో విజృంభించాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# వాణిజ్యం

# ఖాళీ పాలప్యాకెట్ ఇస్తే, పెట్రోల్‌పై డిస్కౌంట్..

**జైపూర్, ఆగస్టు 9:** మీ ఇంట్లో ఖాళీ పాల ప్యాకెట్ కవర్ ఉందా? నిజం ఏమిటంటే ఇంత గొప్ప ప్రకటన ఒక్క రాష్ట్రంలోనే అందుబాటులో ఉంది. రాజస్థాన్‌లోని భిల్వారాలో అశోకుమార్ ముంద్రా అనే వ్యక్తి పెట్రోల్ బంకును నడుపుతున్నాడు. ప్లాస్టిక్ ఉత్పత్తులపై అవగాహనా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అందుకే ఇంత ఘాటైన ప్రకటన ఇచ్చినట్లు సమాచారం. దీని కోసం డెయిరీ కంపెనీ, భిల్వారా జిల్లా పరిపాలన, కాలుష్య నియంత్రణ మండలి సహాయంతో ఈ ఆఫర్‌ను ప్రకటించారు. దీని ప్రకారం ఖాళీ పాల ప్యాకెట్లు ఇస్తే పెట్రోల్, డీజిల్ ధరపై రాయితీ ఇస్తామని వాహనదారులకు అందిస్తున్నారు. ఖాళీ పాల ప్యాకెట్ అందిస్తే రూ.1, డీజిల్‌పై రూ.50 తగ్గింపు ప్రకటించారు. ఈ ప్రకటన జులై 15న విడుదలైంది. ముంద్రాకు ఇప్పటి వరకు 700 ఖాళీ ప్యాకెట్లు అందాయి. అందులో ఖాళీ వాటర్ బాటిళ్లు కూడా ఉన్నాయి. ఇలా లభించిన ఖాళీ సీసాలు, ఖాళీ పాల ప్యాకెట్లను సరస్ డెయిరీకి ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగావన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ మనుషులకే కాదు జంతువులకు కూడా హానికరం. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయ పడుతుంది. ఫ్లెక్సిబిలిటీ లేని నగరాన్ని సృష్టించాలన్నది నా కల. ప్రస్తుతం తిరిగి వచ్చిన ప్యాకెట్ల సంఖ్య తక్కువగా ఉంది. కాబట్టి నోటిఫికేషన్‌ను 6 నెలల వరకు పొడిగించాలని ప్లాన్ చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. నగరంలోని బూత్‌ల వద్ద ఖాళీ పాల ప్యాకెట్లను సేకరించడం ప్రారంభించాలని సరస్ డెయిరీని కోరతామని, దాని వల్ల ఈ ఆఫర్‌ను మరో ఆరు నెలలు పొడిగించనున్నారు. ఇంధన పంపుల వద్ద రిడీమ్ చేసుకోగల



కూపన్‌లను ప్రజలకు అందచేస్తామని ముంద్రా చెప్పారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అశోకుమార్ తెలిపారు.

# సాఫ్ట్ బ్యాంకుకు అనుకోని షాక్



**టోక్యో, ఆగస్టు 9:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లపై ఆందోళనల కారణంగా పెట్టుబడుల విలువ కరిగి పోవడంతో జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంకు గ్రూప్ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 23.4 బిలియన్ డాలర్ల భారీ నష్టం నమోదు చేసింది. గతేడాది ఇదే వ్యవధిలో 5.6 బిలియన్ డాలర్ల లాభాన్ని సాధించింది. సమీక్షా కాలంలో అమ్మకాలు 6శాతం పెరిగి 11.6 బిలియన్ డాలర్లకు చేరాయి. కంపెనీ ఏర్పాటైన తర్వాత నుంచి ఒక త్రైమాసికంలో ఇంత భారీ నష్టాలు ఎన్నడూ చూడలేదని సంస్థ సిఇఒ మసయోషి సోన్ తెలిపారు. గత ఆరు నెలలుగా నమోదైన నష్టాలు 37 బిలియన్ డాలర్లకు పెరిగాయని వివరించారు. చైనా ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబాలో వాటాల విలువ భారీగా పడిపోవడం, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నష్టాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. అలాగే యెన్ విలువ పడిపోవడం కూడా మరో కారణం. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొనడం, ద్రవ్యోల్బణం వంటి అంశాల కారణంగా ఈ సవాళ్ల నెలలు లేదా సంవత్సరాల తరబడి కూడా కొనసాగవచ్చని సోన్ పేర్కొన్నారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

# ఇకపై వారానికి నాలుగు రోజులే పని

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన 4 కార్మిక చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది, కానీ ఇంత వరకు అమలు జరగలేదు. ఒకవేళ అమలైతే ఉద్యోగుల వేతనం, పిఎఫ్ వాటా, పని సమయం, వీక్లీ ఆఫ్‌లు వంటి అంశాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలను పార్లమెంటు ద్వారా ఆమోదించినప్పటికీ, అనేక రాష్ట్రాలు ఇంకా కొత్త కోడ్‌లను ఆమోదించలేదు. రాజ్యాంగం పరిధిలో కార్మిక అంశం ఉన్నందున అమల్లో జాప్యం జరిగింది. రాష్ట్రాలు వాటిని ఆమోదించిన తర్వాతే ఈ కొత్త కార్మిక చట్టాలు అమల్లోకి రానున్నట్లు సమాచారం. కేంద్ర కార్మిక శాఖ సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వేతనాల కోడ్ 2019 కింద ముసాయిదా నిబంధనల్ని ప్రచురించాయి. త్వరలో అమల్లోకి రానున్న కొత్త లేబర్ కోడ్ ఉద్యోగుల పని గంటలు, టేక్ హోం శాలరీ, సెలవులపై ప్రభావం చూపనుంది. ఉద్యోగి చివరి వర్కింగ్ డేస్ వరకు చెల్లించాల్సిన వేతనాలు రెండు రోజుల లోపే పూర్తి చేయాలని వేతన కోడ్ నిర్దేశిస్తుంది. అదే విధంగా సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని పెంచుకోవచ్చు. అలాంటి సందర్భాలలో ఉద్యోగులకు అదనపు సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త కార్మిక చట్టంలో సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని 9 గంటల నుంచి 12 గంటలకు పెంచేందుకు అనుమతిస్తుంది. పనిగంటలు పెరిగితే కొత్త లేబర్ చట్టాల ప్రకారం, ఉద్యోగులు ప్రస్తుతం వారానికి 5 రోజులు మాత్రమే పనిచేస్తుండగా, కొత్త పనివేళలతో వారంలో నాలుగు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఉద్యోగులకు వారానికి మూడు రోజులు హాలీడేస్ కావాలి అనుకుంటే ప్రతి వారం 48 గంటల పాటు పనిచేయాల్సి ఉంటుంది. వారంలో 48 పని గంటలు దాటితే సదరు ఉద్యోగికి సంస్థలు అదనంగా ఓవర్ టైం చెల్లించాల్సి ఉంటుంది.



# ఇన్వెస్టర్లకు రాడికో ఖైతాన్ భారీ రిటర్నులు

**ముంబై, ఆగస్టు 9:** రాడికో ఖైతాన్ లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద, పురాతన ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ తయారీదారు. కంపెనీ 1943లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. స్పిరిట్స్ తయారీలో కంపెనీకి 75 యేళ్ల అనుభవం ఉంది. 8పిఎం విస్కీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, కాంటెస్సా ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ రమ్, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీతో సహా 15 బ్రాండ్లను కలిగి ఉంది. కంపెనీ 19 యేళ్ల క్రితం ఈ స్టాక్ ధర రూ.7.60 వద్ద ట్రేడవుతూ పెన్నీ స్టాక్‌గా ఉంది. కానీ ప్రస్తుతం ఈ స్టాక్ మార్కెట్లో రూ.916.30 వద్ద ట్రేడవుతోంది. ఈ కాలంలో ఇన్వెస్టర్ల డబ్బును 20 రెట్లు పెంచేసింది. గత యేడాదిలో ఈ స్టాక్ ధర రూ.855 నుంచి రూ.919కి పెరిగింది. ఈ కాలంలో దాదాపు 8శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో 560 శాతం పెరిగింది. అదేవిధంగా గత 19 యేళ్లలో స్టాక్ దాదాపు రూ.7.60 నుంచి రూ.919కిపెరిగింది. దీర్ఘకాలంలోపెట్టుబడిదారులకు దాదాపు 11,990 శాతం రాబడిని అందించి మల్టీబ్యాగర్ రిటర్న్ అందించింది. ఒక ఇన్వెస్టర్ ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో యేడాది క్రితం రూ.లక్ష పెట్టుబడిగా పెట్టినట్లయితే దాని విలువ ప్రస్తుతం దాదాపు 1.08 లక్షలకు చేరుకునేది. అదే ఐదు సంవత్సరా క్రితం లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ప్రస్తుతం రూ.6.60 లక్షల రాబడి వచ్చేది. అదే స్టాక్ విలువ రూ.7.60 వద్ద పెట్టుబడి పెట్టి వేచి ఉన్న దీర్ఘకాల పెట్టుబడిదారులు నేడు రూ.1.20 లక్షల రిటర్న్ అందుకునేవారు. ఈ స్టాక్ యేడాది గరిష్ఠ ధర రూ.1,294వద్ద ఉండగా, కనిష్ఠ ధర రూ.537.10 వద్ద ఉంది. రానున్నకాలంలో మరింతగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

# ప్రయాణ దూరానికే టోల్ చెల్లింపు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** టోల్ టిక్కెట్ కొనుక్కోవడం, ఫాస్టాగ్ వినియోగించి టోల్ చెల్లింపులకు కాలం చెల్లుతోంది. ఇకపై కేవలం ప్రయాణించిన దూరానికి మాత్రమే టోల్ చెల్లించాలి. జిపిఎస్ ఆధారిత టోల్ వసూలు త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తోంది. ఈ విధానం ప్రకారం మీ కారు హైవేపై ఎన్ని కిలోమీటర్లు ప్రయాణిస్తే అంతకు మాత్రమే టోల్ చెల్లించవలసి ఉంటుంది. దీని వల్ల అనవసర చెల్లింపుల నుంచి వామణదారులకు ఊరట లభించనుంది. ఫాస్ట్‌ట్యాగ్ త్వరలో గతానికి సంబంధించిన అంశంగా మారనుంది. ప్రభుత్వం టోల్ కలెక్షన్ కోసం దేశవ్యాప్తంగా కొత్త సాంకేతికతను పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా జిపిఎస్ శాటిలైట్ టెక్నాలజీని వినియోగించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన దీనిని దేశంలో అమలు చేస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా 1.37 లక్షల ఆటోమొబైల్స్‌పై కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. రష్యా, దక్షిణ కొరియా నిపుణులు దీనిపై నివేదికను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సాంకేతికతను కొన్ని అభివృద్ధి చెందిన యూరోపియన్ దేశాల్లో అమల్లో ఉంది. అక్కడ ఇది విజయవంతం కావడంతో భారత్‌లోనూ దీనిని అనుసరించేందుకు చర్యలు ప్రారంభించారు. ఇదే వ్యవస్థ జర్మనీలోని 99 శాతం కార్లలో ఇదే సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. ఈ నూతన విధానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరుగుతుందని తెలుస్తోంది. టోల్ చెల్లింపుల నుంచి తప్పించుకోకుండా ఇది నివారిస్తుందని,



ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# గృహ రుణాలపై హెచ్‌డిఎఫ్‌సి వడ్డీరేట్లు పెంపు

**ముంబై, ఆగస్టు 9:** తనఖా రుణ సంస్థ హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్‌ఫైనాన్స్ కార్పొరేషన్ (హెచ్‌డిఎఫ్‌సి) గృహ రుణాలపై ప్రాథమిక రుణ రేటు ఆర్‌పిఎల్ఆర్‌పై మంగళవారం నుంచి 25 బేసిస్ పాయింట్లు పెంపును ప్రకటించింది. హెచ్‌డిఎఫ్‌సి ఈ యేడాది మే నుంచి గృహ రుణాల కోసం కీలకమైన రుణ రేట్లను 6 సార్లు పెంచింది. చివరిసారిగా ఆగస్టు 1 పెంపును ప్రకటించింది. అంటే 10 రోజుల వ్యవధి లోనే మరోసారి రేట్లను సవరించింది. ఆర్‌పిఎల్ఆర్ పెరుగుదల ఫలితంగా గృహ రుణ గ్రహీతలు అధిక ఇఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి అంతకు ముందు రోజు అన్ని రుణాలకు వివిధ కాలవ్యవధులలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 5-10 బిపిఎస్‌ల వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది ఆగస్టు 8 నుంచి అమల్లోకివచ్చింది. ద్రవ్యోల్బణం అధికస్థాయిలో ఉండడంతో ఆగస్టు 5న ఆర్‌బిఐ కీలక పాలసీ రేటులో 50 బిపిఎస్ పెంపును ప్రకటించింది. గత 3 నెలల్లో ఆర్‌బిఐ నిర్ణయం వల్ల రెపోరేటు 5.4శాతానికి పెరిగింది. ఆగస్టు 2019 తర్వాత ఇదే అత్యధికం. రిజర్వ్ బ్యాంకు మే నుంచి రెపో రేటును పెంచుతున్నందున అన్ని ఆర్థిక సంస్థలు తమ రుణ రేట్లను పెంచుతున్నాయి. మరికొన్ని పెంచేందుకు సమాయత్తమవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14